ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 82 పేజీలు: 10+4 వెల: 6.50

ఉగ్రదాడితో కాశ్మీర్‌ను వీడుతున్న పర్యాటకులు! 2

ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధమే: పుతిన్ 5




## ఉగ్రవాదం కోసం యేటా పాక్ ఖర్చు రూ.10 వేలకోట్లు!



### పాక్‌తో పాటు పిఒకెలో పదుల సంఖ్యలో ఉగ్రవాద శిబిరాలు

### 1980 దశకంలో పంజాబ్‌లో అమలు పరిచిన వ్యూహాన్ని ఎంచుకున్న దాయాది దేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం బైసరీన్‌లో పర్యాటకులపై పాక్ ఉగ్రమూకలు దాడిచేసి 26 మందిని కాల్చి చంపిన ఉదంతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపగా ప్రపంచ దేశాలు భారత్‌కు సంఘీభావం ప్రకటించాయి. జమ్మూ కాశ్మీర్‌లో దాడులకు పాకిస్తాన్ పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె) నేపాల్ సరిహద్దుల నుంచి వందల సంఖ్యలో చొర బాటుదారులను పంపుతుండగా ఇందుకోసం పిఒకెతో పాటు పాక్‌లోని పలు ప్రాంతాలతో పదుల సంఖ్యలో >>2



## బదులిస్తాం..

### కుట్రలు పన్నేవారిని ఊరికే వదలబోం..

### ఉగ్రదాడిపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టి >>2



బుధవారం శంషాబాద్ విమానాశ్రయంలో సిఎం రేవంత్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు

### జపాన్ పర్యటనతో పెట్టుబడులు

## రూ.12వేల కోట్లు

### హైదరాబాద్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగించుకుని బుధవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో సీఎంకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ నెల 16న జపాన్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందంఏడు రోజుల జపాన్ పర్యటనలో రూ.12062 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం ఏడు రోజుల పర్యటన మంగళవారం హిరోషిమా సందర్శనతో పూర్తయింది. జపాన్ నుంచి ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు >>2

### పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి లష్కరే తోయిబా టెర్రరిస్టు

## ఖలీద్

### దాడికి నాయకత్వం వహించింది ఆసిఫ్ ఫౌజీ

### ముగ్గురు ఉగ్రముష్కరుల స్కెచ్ విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో బైరసీన్ వద్ద పర్యాటకులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడికి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తోయిబాకు చెందిన గజ >>2



భద్రతా దళాలు విడుదల చేసిన ఉగ్రమూకల స్కెచ్ ఫొటోలు

## పాక్ ప్రజలకు భారత్‌లో ప్రవేశం లేదు



భద్రతాకమిటీ భేటీలో ప్రధాని మోడీ

### పాకిస్థాన్ పౌరులు 48 గంటల్లోపు దేశం వీడి వెళ్లాల్సిందే..

### సార్క్ వీసా ఉన్న పాక్‌పౌరులు కూడా వెళ్లిపోవాలి

### ఇండస్ నదీజలాల ఒప్పందం రద్దు

### రాయబార కార్యాలయాల్లో సిబ్బంది కుదింపు

### భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడులో మృతులకు సంతాపం తెలిపింది. ఉగ్రదాడికి ప్రతిగా కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960లో కుదిరిన ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రకటించడంతో పాటు పాకిస్థాన్ పర్యాటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలను భారత విదేశంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు తెలిపారు. 1960లో కుదిరిన ఇండస్ జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తోంది. ఇది తక్షణమే అమల్లోకి వస్తోంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ నిలిపివేసేంత వరకూ ఈ నిర్ణయం అమలు చేయనుంది. అటారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ తక్షణమే మూసివేత. ఇప్పటికే ఆ మార్గం ద్వారా వచ్చిన వారు 2025 మే 1లోగా తిరిగి వెళ్లవచ్చు. పాకిస్తాన్ పౌరులకువీసాలపై భారతదేశ ప్రవేశం నిషిద్ధం. ఇంతకుముందు జారీచేసిన వీసాలురద్దు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలి. సార్క్‌వీసాలకు ఇచ్చిన మినహాయింపును కూడా నిలిపివేసింది. ఈవీసాతో ఉన్నవారంతా >>2

### మృతులకు హోంమంత్రి అమిత్‌షా నివాళి

బాధిత కుటుంబాలకు కాశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షలు చొప్పున పరిహారం 5

### ఆరుగురు ఇంటర్

## విద్యార్థుల ఆత్మహత్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్23:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వచ్చి 24 గంటలు కూడా గడవక ముందే ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పరీక్షల్లో తాము ఫెయిలయ్యామన్న మనస్తాపంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హయత్‌నగర్, తట్టి అన్నారం, వైయస్సార్ కాలనీకి చెందిన అరుంధతి (17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ చదువుతుంది. విడుదలైన పరీక్ష ఫలితాల్లో బొటనీ సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన విద్యార్థిని మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని దారుణానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే నాగోల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతురాలి సోదరుడు గౌతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో >>2

### ప్రశాంతంగా హైదరాబాద్

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్

### ఓటేసిన బిజెపి, కాంగ్రెస్, ఎంఐఎం ప్రజాప్రతినిధులు

### ఓటింగ్‌కు దూరంగా ఉన్న బిఆర్ఎస్.. 25న ఫలితాలు



ఓటు వేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 81 మంది కార్పొరేటర్లలో 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సాయంత్రం 4 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ప్రారంభం కాగానే బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, డా. కే. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి లు తొలుత పోలింగ్ బూత్ నెంబర్ 1 లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఎంఐఎం హైదరాబాద్ ఎంపీ అసదుద్దిన్ ఓవైసీ

ఎమ్మెల్యేలు అక్బరుద్దిన్ ఓవైసీలతోపాటు ఎంఐఎం ఎమ్మెల్యేలు ఓటేశారు. ఆతర్వాత కాంగ్రెస్ ఎంపిలు, ఎంఎల్ఏ, ఎంఎల్‌సి, కార్పొరేటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ నెల 25న ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించనున్నారు.

## రేపటి నుంచి జిల్లాస్థాయి భేటీలు

### అభివృద్ధి ఫలాలు పేదలకు దక్కేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### గుజరాత్ తరహాలో తెలంగాణలో సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతం

### దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు..

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్



గాంధీభవన్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్. చిత్రంలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు

**హైదారబాద్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** గాంధేయ సిద్దాంత పునాదులపై కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణం గ్రామస్థాయినుంచి జరగాలని ఎఐసిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షినటరాజన్ పిలుపునిచ్చారు. గాంధీభవన్ ప్రాంగణంలోని ఇందిరా భవన్లో రాష్ట్ర పరిశీలకుల సమావేశంటి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఎఐసిసి కార్యదర్శులు విశ్వనాథన్, విష్ణునాథ్, సిడబ్ల్యూసి సభ్యులు వంశీచంద్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభమైన అనంతరం జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల మృతికి రెండు నిమిషాలు మోనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఎఐసిసి ఇంచార్జ్‌మీనాక్షి నటరాజర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉంది. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాళ్ళతో కూడా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది. కాంగ్రెస్ పార్టీకి గాంధేయ భావాజాలంతో పాటు సామ్యవాదరీతి సమసమాజ నిర్మాణం జరుపాలనే విస్తృతభావజాలం ఉందని గుర్తుచేశారు. నెహ్రూహయాం నుంచే పేదరిక నిర్మూలన, దేశ సుస్థిర అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికలతో దేశంను ప్రగతిపథం వైపు నడప డమే కాకుండా అభివృద్ధి ఫలాలు పేదలకు దక్కేలా విధానాలు కాంగ్రెస్ చేసేదని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ మాత్రమే కాదు సమాఖ్య స్పూర్తితో వైరుధ్య రాజకీయ సిద్దాంతాలకు అవకాశం దేశంలో ప్రజాస్వామిక విలువలు పోషిస్తూ అధికారంలో ఉన్నా లేకపోయినా అదే బాటలో సాగేదని గుర్తుచేశారు. అంతర్జాతీయ సమాజాల్లో దేశ ఔన్యత్యాని పెంపొందించే రీతిలో ఆత్మగౌరవంతో నాయకత్వ పరిణితిచెందిన ఆలోచనలతో పార్టీ పని చేస్తుందని ఆమె వివరించారు. కాంగ్రెస్ పార్టీ గాంధీ సిద్ధాంతాలతో నడుస్తుందని, లౌకికత్వం, మానవీయ విలువలు పార్టీ సిద్ధాంత అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్ళి ప్రచారం, సంస్థాగత పటిష్టత కోసం నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని ఆమె కోరారు. ప్రస్తుతం గుజరాత్ మోడల్‌గా పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని ఆమె కాంగ్రెస్ శ్రేణులకు దశదిశను నిర్ధేశించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలి. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలి. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మ కమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు .దేశంలో మోడీ ప్రభుత్వం, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టిందని ఆమె అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనంప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీనాక్షి నటరాజన్ కోరారు గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి >>2

### ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్

## 245 గిగావాట్లు

### ఉత్పత్తి సామర్థ్యం 900 గిగావాట్లకు పెంపు

### డిమాండ్ అధిగమించేందుకు ప్రణాళికలు



**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** యేటా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు గాను దేశంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త యూనిట్లను ఏర్పాటు చేసే దిశగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రణాళిను రూపొందించింది. ఈ వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా 245 గిగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. ఈ వినియోగం క్రమేపీ పెరుగుతూ వచ్చే నాలుగేళ్లకు 366 గిగావాట్ల మేరకు గరిష్ట విద్యుత్ డిమాండ్ చేరుకోనుంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 427 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన కేంద్రాలు ఉండగా, దాన్ని 2030 నాటికి 900 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తోంది. వీటితో పాటు, 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించే దిశగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే గత నెలాఖరు నాటికి 187.5 గిగావాట్ల మేర నాన్ ఫాసిల్ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పతి సాధించింది. ఇదే సమయంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీ వంటి ఇటెన్సివ్ పరిశ్రమలకు ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో కొత్త నిబంధనలు అమల్లోకి తెస్తోంది. అలాగే విద్యుత్ మెరుగుదలను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీంతో 2014లో 27 శాతం ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు 2023 నాటికి 15.41 శాతానికి గణనీయంగా తగ్గుదల నమోదైంది. ఇక కేంద్రం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం అంతరాష్ట్ర పంపిణీ విధానంలో 25 మెగావాట్ల కంటే తక్కువ లోడ్‌లేని వినియోగదారులు, ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లు (ఇఎస్ఎస్), ఇంట్రా స్టేట్ ట్రాన్స్ మిషన్ సిస్టమ్ లో ఇప్పుడు 10 మెగావాట్లను స్థాపించే అవకాశం కల్పించింది. లైసెన్స్ అవసరం లేకుండా ట్రాన్మిషన్ లైన్లకు అనుసంధానం చేసే వీలును కల్పించింది. అలాగే ఓపెన్ యాక్సెస్ చార్జీల హేతుబద్ధీకరణ ఈ కొత్త నిబంధనల్లో ఒకటిగా >>2

### ఐపిఎల్‌కు మ్యాచ్ ఫిక్సింగ్

## ఫీవర్

IPL 2025

### తాజాగా రాజస్థాన్ మ్యాచ్‌లో ఫిక్సింగ్?

### ఇప్పటికే వివాదంలో ముంబయి ఇండియన్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఐపిఎల్ 2025 సీజన్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపుతోంది. హైదరాబాద్‌కు చెందిన బిజినెస్ మ్యాన్ ఫిక్సింగ్‌కు పాల్పపడుతున్నదంటూ మొన్ననే బీసీసీఐ ఐపీఎల్ ఫ్రాంచైజీలను హెచ్చరించింది. సాఫీగా సాగుతున్న ఈ టోర్నమెంట్‌లో మాకు ఈ గొడవేంట్రా బాబు అని ఐపీఎల్ జట్లు అనుకుంటూ ఉండగానే, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఈ నెల 19న జరిగిన జరిగిన మ్యాచ్ లో ఆర్ఆర్ 2 పరుగుల తేడాతో ఓడిపోయింది. కాగా ఈ మ్యాచ్ ఫిక్సైంది అంటూ ఆరోపణలు వస్తున్నాయి. రాజస్థాన్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ) తాత్కాలిక కన్వీనర్ జైదీప్ బిహాని ఆరోపించారు. విజయం ఖాయమనుకున్న మ్యాచ్‌లో ఆర్ఆర్ ఎలా ఓడిపోయిందంటూ ప్రశ్నించారు. వెంటనే విచారణ చేపట్టాలని >>2



శ్రీనగర్‌లో పహల్గాం ఉగ్రవాద దాడి జరిగిన ప్రదేశాన్ని బుధవారం పరిశీలిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఆర్మీ ఉన్నతాధికారులు

## పాక్ ప్రజలకు భారత్‌లో ప్రవేశం లేదు

>> కూడా రెండురోజుల్లో దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. పాకిస్తాన్, భారత్ సరిహద్దులో ఉన్న అట్టారి సమీకృత చెక్‌పోస్టును కూడా వెంటనే మూసివేయాలని నిర్ణయించినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు. ఆ దారిలో భారత్‌కు వచ్చిన పాకిస్తానీయులు వచ్చేనెల ఒకటవ తేదీలోపు వెళ్లిపోవాలని ఆదేశించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకాదళ, వాయుసేన సలహాదారులను 'పర్సోనా నాన్ గ్రాటా'గా ప్రకటించి, వారిని వారంలోగా దేశం విడిచి వెళ్లమని ఆదేశించింది. భారత హైకమిషన్, ఇస్లామాబాద్ నుంచి భారత్ తన సలహాదారులను వెనక్కి పిలిపించాలని ఆదేశించింది. ఈ పదవులను రద్దు చేసింది. అలాగే 5 మంది సపోర్ట్ స్టాఫ్ కూడా వెనక్కి పిలిపించనుంది. భారత్, పాకిస్తాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుండి 30కి తగ్గించనుంది. ఈ మార్పులు 2025 మే 1లోగా అమల్లోకి వస్తాయి. దేశ భద్రతా పరిస్థితిని సమీక్షించింది. అన్ని భద్రతా బలగాలు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్న ఆదేశాలు ఇచ్చింది. ఈ ఉగ్రదాడికి పాల్పడిన వారిని చట్టానికి లోబడి శిక్షించడమే కాక, వారికి మద్దతు ఇచ్చిన వారిని చర్యలను బహిరంగంగా బహిర్గతం చేసి చర్యలు తీసుకుంటామని సంకల్పించింది. తహవ్వూర్ రాణాను భారతదేశానికి అప్పగించిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదం పట్ల కఠినమైన ధోరణిని భారత్ కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.

## రేపటి నుంచి జిల్లాస్థాయి భేటీలు

>> వరకు అన్ని కార్యక్రమాలను కూర్పుచేసుకొని టిపిసిసికి పూర్తిగా ప్రణాళిక చేయాలని మీనాక్షి నటరాజన్ దశదిశ నిర్దేశించారు. టిపిసిసి ఏప్రిల్ 25నుంచి 30వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు నటరాజన్ జారీచేశారు. జిల్లా సమావేశాలకు బ్లాక్,మండల అధ్యక్షులను ఆహ్వానించాలని సూచించారు. మూడు దశలో టాస్క్‌లు నిర్దేశించారు. ఎంపిలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అంతేకాదు పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీచేసి ఓటమిపాలైన ఏఐసిసి పిసిసి ఆఫీస్‌బేరర్లు జిల్లా స్థాయి నాయకులను ఆహ్వానించాలని సూచించారు. రెండవ టాస్కుల్ లో అసెంబ్లీ బ్లాక్‌లెవల్ సమావేశాలు, టాస్క్ 3లో మండల మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**మూడు దశల టాస్క్‌లతో పార్టీ పటిష్టత : పిసిసి చీఫ్**

జైభీమ్,జైబాపు,జైసంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. కోఆర్డినేటర్లు ఇచ్చిన బాధ్యతలను మంచిగా నిర్వహిస్తున్నారని అదే విధంగా మూడు దశల టాస్క్‌తో పార్టీని సంస్థాగతంగా బూత్‌లెవెల్‌గా సంస్థాగతంగా బలోపేతం చేస్తామని అన్నారు. జిల్లా,అసెంబ్లీ, మండల స్థాయిలో సమావేశాల ఏర్పాటు కీలకమైనదని బాధ్యతగా జాగ్రత్తగా నిర్వహించాలని నాయకులకు,కార్యకర్తలకు తెలిపారు. కోఆర్డినేటర్లు, ఏఐసిసి అగ్రనేతలు ఏ బాధ్యత ఇచ్చినా తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్రంలో విజయవంతం చేస్తున్నారని తెలిపారు. పార్టీ కింది స్థాయిలో బలంగా ఉండాలి. మనం ప్రభుత్వ పరంగా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బొమ్మ కోరారు.

**దేశంలోనే ఒక రోల్‌మోడల్‌గా తెలంగాణ ప్రభుత్వం: వేం నరేందర్‌రెడ్డి**

దేశంలో ఒక రోల్ మాడల్ గా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ప్రభుత్వ సలహాదారు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డి అన్నారు..కులగణన చేయడంతోపాటు బిసి రిజర్వేషన్లు కూడా పెంచామని ఎస్సీ వర్గీకరణ చేసామని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలు చేపట్టాము అంతే కాదు ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని దశల వారీగా పూర్తి చేస్తున్నామని వివరించారు.రాబోయే రోజుల్లో త్వరలోనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించబోతున్నామని వార్డు సభ్యుల నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు, కౌన్సిలర్ నుంచి మేయర్ వరకు దాదాపు లక్షన్నర పదవులను మనం నింపుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి మనం కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో శ్రమించారనివారి కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేసుకున్నారు.పార్టీ సంస్థాగత నిర్మాణానికి కూడా తెలంగాణ రోల్ మాడల్ గా నిలవాలి.మీకు అప్పగించిన బాధ్యత చాలా కీలకమైనది. చిత్తశుద్ధి తో చేపట్టాలని అన్నారు.

## ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య

>> ఓ సబ్జెక్ట్ ఫెయిల్ అయినందుకు తీవ్ర మనస్థాపానికి గురైన బంజారాహిల్స్ రోడ్ నంబర్2లోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న సుమతి, రామకృష్ణల కూతురు నిష్ఠ (16).. కెమిస్ట్రీలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.అప్పటి వరకూ కళ్లముందే ఉన్న తమ కూతురు విగతజీవిగా మారడంతో రామకృష్ణ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవంతినగర్ తోటలో నివాసముంటున్న ప్రైవేట్ ఉద్యోగి సత్యనారాయణ కుమారుడు ప్రశాంత్ (17) బల్కంపేటలోని 9 ఎడ్యుకేషన్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇంటర్ ఫలితాల్లో ఓ సబ్జెక్టులో ఫెయిలైనట్టు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘనశ్యాందాస్‌నగర్ (జీడీనగర్) గ్రామానికి చెందిన సాపల్ల ఎల్లయ్య, గంగమ్మ దంపతుల కుమార్తె శశిరేఖ (17) అనే విద్యార్థిని, యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల మల్లేశ్, సునీత దంపతుల చిన్నకుమారుడు అఖిలేష్ యాదవ్ (17) అనే మరో విద్యార్థి కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థినికి తక్కువ మార్కులు వచ్చాయని మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆ విద్యార్థిని అశ్వితగా గుర్తించారు. హైదరాబాద్ మోతీనగర్ సమీపంలోని అవంతినగర్‌కు చెందిన విద్యార్థి బల్కంపేటలోని ఓ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. పరీక్షలో ఫెయిల్ కావడంతో ఆవేదనకు గురై.. సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లికి చెందిన విద్యార్థిని ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ చదివింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తాను అనుకున్న స్థాయిలో మార్కులు రాలేదని ఆత్మహత్యకు పాల్పడింది.ఒక్క పరీక్ష మాత్రమే జీవితం అనుకుని అర్ధాంతరంగా ప్రాణాలొదడం బాధాకరం. ఫెయిల్ అయితే మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు రాయొచ్చు. చదువే ఇష్టం లేకపోతే నచ్చినపని చేస్తూ బతకొచ్చు. అంతేగానీ లేనిపోని భయాలతో ఇలా ప్రాణాలొదిలి మీపైనే ప్రాణాలు పెట్టుకున్న కన్నోళ్లకు కడుపుకోత మిగల్చడం న్యాయం కాదు.

## ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ 245 గిగావాట్లు

>> ఉంది. కొన్ని రాష్ట్రాలు విధించిన అధిక ఛార్జీలు గతంలో వినియోగదారులచే ఓపెన్ యాక్సెస్‌ను సమర్థవంతంగా ఉపయోగించడాన్ని అడ్డుకున్నాయి. అయితే ప్రస్తుత సవరించిన నియమాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఈ ఛార్జీలను మరింత సహేతుకైనఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు, పంపిణీ సంస్థలకు నష్టాలను మరింత తగ్గించి, వాటి సాధ్యతను పెంచుతాయని విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

## బదులిస్తాం..

>> బదులిస్తుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఆ ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వాళ్లను, కుట్ర పన్నిన వాళ్లను బయటకు లాగి తగిన బుద్ధి చెబుతామన్నారు. పహల్గాం ఘటనపై, శ్రీనగర్‌లో భద్రతా చర్యలపై ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

బుధవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ రాజ్‌నాథ్ పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడ్డారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోయారు.

### వారం - వర్జ్యం

తేది : 24-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.ఏకాదశి మ.2.27
శతభిషం ఉ.10.45
వర్జ్యం మ.3.48-సా.5.03
దు.ఉ.10.00-10.51, 2) మ.3.03-3.54
శుభసమయం : ఉ.6.20-6.50
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**వృషభం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ధన, వస్తు లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** ఋణ వత్తిడులు ఎదురైన చికాకులు పెడతాయి. కుటుంబసభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటాలు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలు అను కూలంగా వుంటుంది. బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**మకరం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం

**మీనం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

# ఉగ్రదాడితో కాశ్మీర్‌ను వీడుతున్న పర్యాటకులు!

## ఆరుగంటల్లోనే 3337 మంది వెనక్కి..



శ్రీనగర్‌లో బుధవారం సొంత ఊళ్లకు వెళ్లడానికి వేచి ఉన్న టూరిస్టులు

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ముష్కరుల దాడితో పర్యాటకులు వణికిపోతున్నారు. వీలైనంత సత్వరమే ఆ ప్రాంతాన్ని వీడుతునానరు. ఇప్పటికే వేల సంఖ్యలోప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణం అయ్యారు. కేవలం ఆరు గంటల వ్యవధిలోనే 3300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. శ్రీనగర్‌నుంచి పర్యాటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లుచేసాం. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం ఆరుగంటలనుంచి మధ్యాహ్నం 12 గంటలవరకూ శ్రీనగర్‌ఎయిర్‌పోర్టునుంచి 20 విమానాలు వెళ్లాయి. 3337 మంది పర్యాటకులు ఈప్రాంతాన్ని వీడివెళ్లారు. ప్రయాణీకుల సౌకర్యంకోసం అదనపు సర్వీసులను అందుబాటులోకి తెచామని చెప్పారు. టికెట్‌ధరలు పెంచవద్దనకూడా సంస్థలను ఆదేశించామన్నారు. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్ రీషెడ్యూలు ఛార్జీలను రద్దుచేసాయి. ఈ విపత్కర స్థితిలో మనమంతా పర్యాటకులకు అండగా నిలవాలని కేంద్ర మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా పరిణామాలపై జమ్ముకాశ్మీర్ సీఎం స్పందించారు. కాశ్మీర్‌లోయనుంచి అతిథులు వెళ్లిపోతోంటే నా గుండె పగులుతున్నదని అన్నారు. పర్యాటకులు తిరుగుప్రయాణంకోసం అన్నీ ఏర్పాట్లుచేస్తున్నాం. కేంద్రం ఏర్పాటుచేసిన అదనపు విమానాలతోపాటు రోడ్డుమార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించామని సీఎం వెల్లడించారు.

## ఉగ్రదాడి సూత్రధారి లష్కరే తోయిబా టెర్రరిస్టు ఖలీద్

>> టెర్రరిస్టు ఖలీద్‌గా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తేల్చింది. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోగా మరో 20 మందిగా యపడిన విషయం తెలిసిందే. ఈ ఘటన తరువాత విచారణ నిమిత్తం రంగంలో దిగిన ఎన్ఐఎ అనేక విషయాలను వెలుగులోకి తెచ్చింది. ఇందులో ముఖ్యమైనది ఈ దాడికి సూత్రధారి ఖలీద్‌గా తేల్చింది. లష్కర్ ఏ తోయిబాలో ఖలీద్ కీలక వ్యక్తి. పాక్‌కు చెందిన 30 ఏళ్ల వయస్సున్న ఖలీద్ అసలు పేరు సైఫుల్లా కసూరి. లష్కర్ ఏ తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడు. ఖలీద్ ప్రస్తుతం లష్కర్ ఏ తోయిబా పెషావర్ ప్రధాన కార్యాలయానికి అధిపతిగా వున్నాడు. ఇదే సమయం లో మిల్లీ ముస్లిం లీగ్ సంస్థకు అధ్యక్షుడు కూడా. ఈ సంస్థ హాఫీజ్ సయీద్‌కు చెందిన జమాత్ ఉద్ దవాకు రాజకీయ విభాగంగా పనిచేస్తోంది. జమాత్ ఉద్ దవా ంజాబ్ ప్రావిన్స్ సమన్వయ విభాగం కూడా ఖలీద్ చూస్తున్నాడని ఎన్ఐఎ విచారణలో తేలింది. కాగా ముగ్గురు ఉగ్ర ముష్కరుల ఫొటో స్కెచ్‌లను భద్రతా సంస్థలు విడుదల చేశాయి. జమాత్ ఉద్ దవా లష్కర్ ఏ తోయిబాతో సంబంధాలు వున్నట్లు తే లడంతో దీనిపై అమెరికా ఉగ్రవాద సంస్థ ముద్రవేసి నిషేధం విధించింది. కాగా పహల్గాం దాడికి సూత్రధారి ఖలీద్ కాగా దాడికి పాల్పడ్డ ఉగ్రమూకల బృందానికి నాయకత్వం వహిం చింది మాత్రం ఆసిఫ్ ఫౌజీగా ఎన్ఐఎ విచారణలో తేలింది. ఇతను కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న ది రెసెస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ ఎఫ్)లో కీలక నేతగా ఎన్ఐఎ తేల్చింది. పాక్ కేంద్రంగా పనిచేసే బడా ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తోయిబాకు టిఆర్‌ఎఫ్ మరో అనుబంధ సంస్థ. కాగా ఫౌజీ జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వాడు. ఇతను పాకిస్తాన్ ఆర్మీతో కలిసి పనిచేయడం వల్ల ఫౌజీ అని పేరు చేరింది. కాగా పహల్గాం దాడి తరువాత ఉగ్రవాదులు ముజఫరాబాద్‌లోని సేఫ్ హౌజ్ దిశగా వెళ్లారని ఎన్ఐఎకు ఆధారాలు లభించాయి. పహల్గాం దాడికి పాల్పడ్డ నలుగురు ఉగ్రవాదుల ఫొటోలను ఎన్ఐఎ విడుదల చేసింది.

కాగా పహల్గాం దాడికి కారణమైన టిఆర్‌ఎఫ్ 2017లో కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తరువాత ఏ ర్పాటవగా అప్పటి నుంచి కాశ్మీరేతరులు, వలస కూలీలను టార్గెట్ చేస్తోంది. 2021లో శ్రీనగర్‌లో వాయుసేన స్థావరంపై డ్రోన్ల దాడులకు కూడా ఈ సంస్థ కారణంగా తేలింది. 2020 నుంచి ఈ సంస్థ జమ్మూ కాశ్మీర్‌లో 50 మంది వరకు వలస కూలీలు, కాశ్మీరేతరులు, భద్రతా బలగాలను అంతమొందించింది. ఈ సంస్థ కమాండర్‌గా వున్న సజ్జాద్ గుల్‌ను కేంద్రం ఇప్పటికే ఉగ్రవాదిగా ప్రకటించ గా ఇతను పాక్‌లో తలదాచుకున్నాడు. టిఆర్‌ఎఫ్‌లో వున్న ఉగ్రవాదుల్లో ఎక్కువగా స్థానికులే వున్నట్లు పోలీసు చెబుతున్నారు.



పహల్గామ్ ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా బుధవారం జమ్మూలో జాతీయ జెండాలతో నినాదాలు చేస్తున్న ప్రజలు

## యేటా పాక్ ఖర్చు రూ.10 వేలకోట్లు!

>> ఉగ్రవాద శిబి రాలు నెలకొల్పింది. 1980 దశకంలో పంజాబ్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోసినట్లుగా ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఉగ్రవాదుల దాడుల కోసం పాకిస్తాన్ ఏటా పది వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నట్లు రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. పాక్ చొరబాటుదారులను గుర్తించడం అ ంత సులభం కాక పోవడం దాయాది దేశానికి కలిసి వస్తున్న అంశంగా నిపుణులు అభవర్ణిస్తున్నారు. ప్రపంచంలో అనేక దేశాల మధ్య సత్సంబంధాలు లేవనేది బహిరంగ రహస్యమే. ఇదే సమయంలో అనేక దాయాది దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా జరు గుతున్నాయనేది విదితమే. ఈ క్రమంలో చాలా దేశాలు పరస్పరం దౌత్య సంబంధాలను సైతం తెంచుకున్నాయి. ఇందులో గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, ఇరాన్‌ల గురించి తెలిసిందే. ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు లేవు. ఇదే సమయంలో అనేక ఆసియా దేశాల మధ్య దౌత్య సంబంధాలు లేవు. కానీ భారత్, పాక్ దేశాలు వీటికన్నా ప్రత్యేకంగా వున్నాయని చెప్పాలి. బ్రిటీష్ ఏలుబడిలో వున్న భారత్, పాక్‌లు ఏకకాలంలో స్వాతంత్రం పొందినా అనేక విషయాల మధ్య వైరుధ్యాలు వున్నాయి. భారత్ విషయంలో పాక్ మొదటి నుంచి ద్వేషపూరితంగానే వుండగా ఇందుకు పాక్‌లో భాగంగా వున్న బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించేందుకు భారత్ సహాయం చేయడం, 1947 సమయంలో భారత్‌లోని పలు ముస్లిం పాలిత ప్రాంతాలను భారత్‌లో విలీనమవడం. వీటన్నింటి నేపథ్యంలో భారత్‌పై ద్వేషం, పగ పెంచుకున్న పాక్ చివరగా జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమించుకునేందుకు రెండుసార్లు యుద్ధం చేసి చిత్తుగా ఓడిపోయింది. భారత్‌తో యుద్ధంలో గెలవలేమని తెలుసుకున్న పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తుంది. ఇదివరకటిలా కాకుండా ఇప్పుడు కేవలం జమ్మూ కాశ్మీర్‌పైనే పాక్ ప్రత్యేక దృష్టి సారించడం గమనార్హం. కాశ్మీర్‌లో ఉగ్రవాదాని ్న పెం చి పోషించేందుకు పాక్ ఏటా అక్షరాల పది వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుండడం విశేషం. కాశ్మీర్‌లో హిందువులు ఎక్కువగా వున్న ప్రాంతాలను మినహాయించి ముస్లింలు ఎక్కువగా వున్న లోయ ప్రాంతాలలోని జిల్లాలపై పాక్ ఎక్కువగా దృష్టి సారించినట్లు నిపుణులు చెబుతున్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు ఈ జిల్లాలు అతి దగ్గరగా వుండడం వల్ల పాక్ ఆటలు సాగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ఆజాదీ నినానాలు చాలా కాలంగా వున్నా ఇటీవల కాలంలో ఇవి మరింత పెరగడానికి పాక్ పన్నాగాలే కారణమని నిపుణులు అంటున్నారు. ఈ ప్రాంతంలోని యువతను రెచ్చగొట్టి వారిని భారత్‌కు వ్యతిరేకంగా తయారు చేయడంలో పాక్ చాలా వరకు సఫలమవుతుండడం ఆందోళన కలిగించే అంశంగా నిపుణులు అంటున్నారు.జమ్మూ కాశ్మీర్‌నుభారత్ నుంచివేరు చేసేందుకు ఉగ్రవాదాన్ని ఎగదో యడం ఒక్కటే మార్గమని భావిస్తున్న పాక్ ఇందుకోసం అటు పాక్‌లోని లాహోర్, కరాచితో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పదుల సంఖ్యలో ఉగ్రవాద శిబిరాలు ఏర్పాటు చేసింది. ఈ శిబిరాలలో పాక్‌కు చెందిన యువతతో పాటు జమ్మూ కాశ్మీర్‌కు చెందిన యువకులు, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన వారు వున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వేల సంఖ్యలో యువత ఈ శిబిరాలలో నిత్యం భారత్ వ్యతిరేక బావజాలంతో శిక్షణ పొందుతున్నారని నిపుణులు చెబుతున్నారు. ఉగ్రవాద శిబిరాలలో శిక్షణ పొందు తున్న వారికి చెప్పేది, నేర్పేది ఒక్కటే భారత్‌ను నాశనం చేయాలి, జమ్మూ కాశ్మీర్‌ను భారత్ నుంచి వేరు చేయాలి, అందుకోసం జిహాదీ చేయాలి. ఈ విషయాలను ఒంట బట్టించుకుంటున్న యువకులు అనంతరం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో అనేక మార్గాల ద్వారా ప్రవేశిస్తూ నిత్యం మారణ హోమం సృష్టిస్తున్నారు. ఈ క్రమంలనే ప లుమార్లు భద్రతా బలగాలతో పాటు సామాన్యులపై వరుస దాడులు చేశారు. పుల్వామాలో 2019 ఫిబ్రవరిలో జరిగిన ఫిదాయి దాడిలో 44 మంది సిఆర్‌పిఎఫ్ సిబ్బంది అమరులయ్యారు. దీని తరువాత జరిగిన అతిపెద్ద దాడి మంగళవారం నాటిదే. ఈ దాడిలో 28మంది పర్యాటకలు ప్రాణాలు కోల్పోగా మరో 20 మంది తీ వ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదంలో చేరిన యువత కుటుంబాలకు పాక్ భారీగా ఆర్థిక సహాయం చేస్తోందని నిపుణులు చెబుతున్నారు. జమ్మూ కాశ్మీర్ యువత ఉగ్రవా దులుగా చేరితే వారి కుటుంబాలకు పాక్‌లో ఆశ్రయం ఇవ్వడంతో పాటు ఆర్థికంగా ఆదుకున్న ఉదంతాలు చాలా వున్నాయని వారంటున్నారు. 1980 దశకంలో పంజాబ్ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన పాక్ ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో కూడా ఇటువంటి పరిస్థితులను సృష్టించాలని భావిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించకుంటే భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వుంటుందని వారు హెచ్చరిస్తున్నారు.

## పిఒకెలో 42 ఉగ్రవాద శిక్షణ కేంద్రాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ ఉగ్రవాద కార్ఖానాలు నడుపుతోంది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పీఓకేలో 42 ఉగ్రవాద శిక్షణ కేంద్రాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి నియంత్రణ రేఖకు సమీపంలోనే ఉన్నట్లు నిఘా వర్గాలు తాజాగా గణాంకాలు విడుదల చేశాయి. అందులో వందల సంఖ్యలో ముష్కరులు శిక్షణ పొందుతున్నట్లు సమాచారం. పహల్గాంకు సమీపంలోని పర్యాటక కేంద్రం బైసరన్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రతండాల వివరాలను నిఘావర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖకు సమీపంలోని పీవోకేలో ఉన్న 42 ఉగ్రవాద శిక్షణా కేంద్రాల్లో 115 నుంచి 130 మంది ఉగ్రవాదులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అందులో 115 మంది పాకిస్థాన్ జాతీయులని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక జమ్ముకశ్మీర్ విషయానికొస్తే 130 నుంచి 140 మంది వరకు ఉగ్రవాదులు ఉండొచ్చని భద్రతా దళాలు అంచనా వేశాయి. కశ్మీర్ లోయలో 70నుంచి 75 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నట్లు సమాచారం. 60 నుంచి 65 మంది జమ్ము, రాజౌరీ, పూంచ్ రీజియన్లలో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్‌లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు ఉన్నారని భద్రతాసంస్థలు వెల్లడించాయి.వారిలో అత్యధికంగా లష్కరే తొయిబా ముఠా సభ్యులే ఉన్నట్లు పేర్కొన్నాయి. అందులో 18మంది జైషే మహమ్మద్, 35 మంది లష్కరే తొయిబా, ముగ్గురు హిజ్బుల్ ముజాహిద్దీన్‌కు చెందినవారు ఉన్నారు. మరో 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. మంగళవారం జరిగిన ఉగ్ర దాడిలో ఇద్దరు విదేశీయులుసహా 26 మంది పర్యాటకులు చనిపోయారు. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు.

## మ్యాచ్ ఫిక్సింగ్ ఫీవర్

>> డిమాండ్ చేశారు. ఇక ఇప్పటికే ముంబై ఇండియన్స్ కారణంగా మళ్ళీ ఫిక్సింగ్ దుమారం రాజుకుంది. సన్‌రైజర్స్‌తో తమ కంచుకోట అయిన వాంఖెడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నీతా అంబానీ అంపైర్‌ని కొనేశారంటూ ఆరంజ్ ఆర్మీ గోల పెడుతోంది. ముంబై జట్టుపై ఈ ఆరోపణ రావడం ఇదేమి కొత్త కాదు. ప్రతి ఏడాది ఐపీఎల్‌లో అంపైర్లు ఇచ్చే కొన్ని నిర్ణయాలు కాంట్రవర్సీకి దారితీయడం ఆనవాయితీ. అయితే, ఈ కాంట్రోవర్సియల్ డెసిషన్స్ కేవలం ముంబైఇండియన్స్‌కి అనుకూలంగా ఉండటం, అంపైర్‌లు ముంబైబ్యాటర్లకు సాఫ్ట్‌కార్నర్ చూపించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నిజానికి ముంబైకే కాకుండా అంపైరింగ్ ఎర్రర్స్ ఇతర జట్లకు కూడా జరుగుతాయి. కానీ ముంబై ఐదుసార్లు ట్రోఫీ గెలవడంతో వారిపై సాధారణంగానే ఇతర జట్ల ఫ్యాన్స్‌కు మింగుడు పడదు. ఇలా ఎవరి వాదన వారిదే అయినా సన్‌రైజర్స్‌పై మ్యాచ్‌లోనూ అంపైరింగ్ ఫాల్ట్ కనిపించడం బిగ్ డిబెట్‌కు కారణమైంది. నిజానికి ఈ మ్యాచ్‌లో ముంబై ఫీల్డింగ్‌లో తడబడింది. అయినా కూడా సన్ రైజర్స్ జట్టును తక్కువ స్కోర్‌కి కట్టడి చేయగలిగిన ఇండియన్స్, బ్యాటింగ్‌లో కొంతతడబడినా, మ్యాచ్ మాత్రం గెలిచేశారు. కానీ ముంబై జట్టు అంటే కొంతైనా డ్రామా ఉండాల్సిందేగా మరి. అందుకే, అంపైర్ నేను సృష్టిస్తా డ్రామా ఉండండి అంటూ కమ్మిన్స్‌కి క్యాచ్ ఇచ్చి అవుట్ అయినరికెల్టెన్‌ని వెనక్కి పిలిచాడు. నువ్ బ్యాటింగ్ ఆడు బాబు, అసలు అవుటే కాలేదు నువ్వు అన్నట్టు డిక్లేర్ చేసాడు. విషయంలోకి వెళ్తే సన్ రైజర్స్ బౌలర్ జీషాన్ అన్సారీ వేసిన బంతిని కవర్స్ మీదుగా బౌండరీకి తరలిద్దాం అనుకున్న రికెల్టెన్ కమ్మిన్స్‌కి దొరికిపోయాడు. డైవ్ చేసి మరి క్యాచ్ పట్టిన కమ్మిన్స్ హమ్మయ్య ఇక్కడ్నుంచి మ్యాచ్ మనవైపుకి తిరుగుతుంది అనుకున్నాడు. తర్వాత బాట్స్‌మాన్ సూర్యకుమార్ యాదవ్ క్రీజ్‌లోకి వచ్చి, నెక్స్ట్‌బాల్ ఎదురుకోవడానికి సిద్ధమవుతుండగానే, అంపైర్ రికెల్టెన్‌ను వెనక్కి పిలవాలని ఆర్డర్ వేశాడు. కారణం జీషాన్ బౌలింగ్ వేస్తున్నప్పుడే వికెట్ కీపర్ హెన్రిక్ క్లాస్సేన్ స్టంప్స్ పైన గ్లౌసెస్‌తో రెడీగా ఉండటం. రూల్ ప్రకారం, వికెట్ కేపేర్ తన స్టాన్స్‌ని స్టంప్స్ వెనకాలే ఉండేలా చూసుకోవాలి. కానీ అప్పుడప్పుడు ఎంతో మంది కీపర్‌లు తమకి తెలియకుండానే, బాల్‌ని క్యాచ్ చేయాలి అన్న ఉద్దేశంతో స్టంప్స్ దాటి పెట్టేస్తుంటారు. ఇది కెమెరాలో రికార్డు అయినా, అంపైర్‌లు టైం కి చూసి, వార్నింగ్ ఇచ్చింది ఎప్పుడు జరగలేదు. సన్ రైజర్స్ దురదృష్టానికి మొన్న, అందులోను ఇంపార్టెంట్ వికెట్ పడిన బాల్ ని క్లాస్సేన్ చీట్ చేశాడంటూ అంపైర్ నో బాల్ బాల్‌గా డిక్లేర్ చేసి, ర్యాన్ రికెల్టన్ ని వెనక్కి పిలిపించి, ఫ్రీ హిట్ డిక్లేర్ చేసాడు. అంతే, సన్ రైజర్స్ అభిమానుల కోపానికి అంతు లేకుండా పోయింది. దీంతో అంపైర్ ని కూడా ఎడా పెడా తిట్టడం మొదలుపెట్టారు. క్లాస్సేన్ చేసింది తప్పే అయినా, డెడ్ బాల్‌గా డిక్లేర్ చేయాలి గాని, నో బాల్ ఇవ్వడం ఏంటి అంపైర్ మహాశయా అంటూ సోషల్ మీడియా లో ఎక్స్‌పర్ట్స్ కూడా వాపోతున్నారు. నిజానికి లీదిది రూల్స్ ప్రకారం అది నో బాలే! అయితే అంపైర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్లనే సన్ రైజర్స్ ఓడిపోయారా అంటే కాదు. కానీ, పలు మార్లు ముంబై ఇండియన్స్ ఆటగాళ్ల చేసిన తప్పుల్ని పట్టించుకోని అంపైర్లు, వేరే జట్లు ఏతప్పులు చేస్తే మాత్రం ఇట్టే పసిగట్టడం ఎంత వరకు న్యాయమని ఫాన్స్ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

## జపాన్ పర్యటనతో పెట్టుబడులు రూ.12వేల కోట్లు

>> బయల్దేరారు. ముందుగా దుబాయ్ చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ బయల్దేరిరాత్రి 8.10 గంటలకు హైదరాబాద్ చేరుకున్నారు. జపాన్ పర్యటనలోనూ పెట్టుబడులతో పాటు తెలంగాణ ప్రభుత్వం సరి కొత్త లక్ష్యాలను చేరుకుంది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. అంతర్జాతీయ సంబంధాలు, పరస్పర సహకార సంప్రదింపులు జరపడంలో కొత్త అధ్యాయానికి తెర లేపింది. జపాన్‌లో పేరొందిన కంపెనీలతో రూ.12,062 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో దాదాపు 30,500 కొత్త ఉద్యోగాలులభిస్తాయి. దావోస్‌లో జరిగినవరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌సదస్సులో రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు..50 వేల ఉద్యోగాలు లక్ష్యంగా పర్యటన జరిగింది.ఈ ఏడాది జనవరిలో అమెరికా, సౌత్ కొరియా,సింగపూర్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యటించింది. రూ.14,900 కోట్ల పెట్టుబడులు సాధించింది.గత ఏడాది 2024 దావోస్ పర్యటనలో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి (2023 డిసెంబర్) నుంచి ఇప్పటివరకు సాధించిన మొత్తం పెట్టుబడులు:రూ.2,44,962 కోట్లు, ఉద్యోగ అవకాశాలు: 80,500 మందికి లభించాయి.



బుధవారం నార్సింగి ఏసీపీ కార్యాలయం నుంచి అఘోరిని రిమాండ్‌కు తరలిస్తున్న మోకిల పోలీసులు

# అఘోరికి 14రోజుల రిమాండ్

## కంది జైలుకు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ (నార్సింగి), ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అఘోరి అలియాస్ శ్రీని వాస్‌ను మోకిల పోలీసులు బుధవారం కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. మోసం, బెదిరింపులకు సంబంధించిన సెక్షన్ల కింద మోకిల పోలీ సులు కేసులు నమోదు చేసి, ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అఘోరిని నార్సింగి పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు అఘోరి వద్దకు చేరుకోగానే నన్ను తాకితే ఆత్మార్పణం చేసుకుంటానని హంగామా చేసినట్లు తెలిసింది. పోలీసులు చాలా సున్నితంగా నచ్చ జెప్పి విచారణ పేరుతో బుధవారం నార్సింగికి తరలించారు. అక్కడ ఏసిపి రమణాగౌడ్ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అఘోరిని విచారించి, వివరాలను రాబట్టారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, చేవెళ్ల కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో అఘోరిపై పోలీ సులు పెట్టినకేసుల ప్రకారం 14రోజుల రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయ మూర్తి తెలిపారు. తన కేసును వాదించే లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్థితి తనకు లేదని, నా వాదనను వినిపించుకునేందుకు కోర్టే లాయర్‌ను ఏర్పాటు చేయాలని కోర డంతో కుమార్ అనే లాయర్‌ను న్యాయ సహాయం కోసం నియమించారు. కోర్టు ఆదేశాలమేరకు మోకిల పోలీ సులు అఘోరిని కంది జైలుకు తరలించారు. ఈ సందర్భంగా అఘోరి అలియాస్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ చట్టం తన పని తను చేసుకుపోతుందన్నారు. నా భార్య వర్షిణి నాతోనే ఉందని, సేఫ్‌గానే ఉందని, ఆమె నాతోనే ఉంటుందని అఘోరి తెలిపింది.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD

O.A. No. 138 OF 2025

ICICI BANK LIMITED ...Applicant
AND
AK DENTAL CARE CLINIC & ANOTHER ...Defendant(s)

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1. AK Dental Care Clinic Rep. by Mohammed Ateeq Hussain R/o: 12-2-881, Asif Nagar, Zeba Bagh Road, Circle 15, Beside Vijayameri School, Hyderabad- 500028 ...Borrower
ALSO AT:
Mohammed Ateeq Hussain S/o. Mohammed Tqbal Hussain Aged about: 46 Year, Occ. Business R/o: 12-2-881, Asif Nagar, Zeba Bagh Road, Circle 15, Beside Vijayameri School, Hyderabad- 500028 ...Co-Applicant/Borrower
...Defendants

Please take the summons in the above O.A. No. 138 OF 2025 filed by the Applicant for Recovery of money Rs. 29,34,584.32 Ps/- _against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" a Telugu Daily newspaper, and posted the matter on 22.05.2025
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants, are directed as under;
i). To show cause within thirty days of the service of summons as to why the relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 22.05.2025 at 10.30 am at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the Application will be heard and determined in your absence 16th Day of April,2025.

(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal-II
Hyderabad.

# దళితుల గ్రామ బహిష్కరణ ఎపి ప్రభుత్వానికి సిగ్గుచేటు

## వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజవర్గంలోని మల్లం గ్రామం లో దళితుల గ్రామ బహిష్కరణ జరగడం ప్రభుత్వానికి సిగ్గుచేటని నేషనల్ అంబేద్కర్ సేన, మాలమహానాడు, ఎంఆర్‌పిఎస్ విమరి ్శంచాయి. బుధవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు తాలుకా రాజేష్, జై భీమ్ సేన అధ్యక్షుడు పి.బల్వంత్‌రావు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన మల్లంలోని అగ్రవర్ణాలు ఒక విషయంలో గ్రామంలోని దళితులందరిని బహిష్క రించారని ఆరోపించారు. దళిత మహిళ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉన్నప్ప టికి ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మన్నె శ్రీధర్‌రావు

తక్షణమే నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎపి, తెలంగాణలో దళితులంతా కలిసి 'చలో పిఠాపురం-చలో మల్లం గ్రామం' ఆందోళనా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు, ఎంఆర్‌పిఎస్, సేన నాయకులు కళ్యాణరావు, శాస్త్రీ ప్రవీణ్, ముప్పడి బలరామ్, కమలకరావు, రమేష్, సుధీర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# నా వీడియో వక్రీకరించారు: కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్23,ప్రభాతవార్త:** నా ఆడియోను వక్రీకరించి వైరల్ చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన చెందారు. గాంధీ భవన్‌లో బుధవారం మాట్లాడతూ పేరున్న మీడియా సంస్థలు కూడా ఆ ఆడియోను ప్లే చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాగునీటి సమస్య గురించి నాకు మామిడి మహేష్ అనే వ్యక్తి ఒకరు ఫోన్ చేసారు. జాబ్ గురించి మాట్లాడిన అంశాన్ని మరొక అంశంకు జోడించి ఆడియో వైరల్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలు మనం ముందే ఎలా చెప్తామని నేను అన్నానని దానిని మరోకరకంగా తీసుకెల్తున్నారని వివరణ ఇచ్చుకొనే ప్రయత్నంచేశారు. ఈ విష ప్రచారం వెనక బిఆర్ఎస్ ఉందని ఆరోపించారు. నేను ఎవ్వరికీ బయపడను ఆడియో వైరల్ చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తా అని హెచ్చరించారు.

ఈశాన్య రైల్వే

సవరణ

వెబ్‌సైట్: www.ner.indianrailways.gov.in టెండర్ ప్రకటన నం.27 తేది: 15.04.2025 (ఐటమ్ నం.8)కు సంబంధించి గుర్తింపబడిన సవరణ క్రింద ఇందుమూలముగా చేయబడినది. **ఐటమ్ నం.:** 8, **ఐటమ్ వివరణ:** T & C నం.01 (డెలివరీ పీరియడ్) **ఉన్న ఎంట్రీ:** ఉన్నది. **ఈ విధంగా సవరింపబడినదీ:** రేట్ సప్లై కాలమ్‌లో, క్ర.సం.12.1 పేర్కొనబడినది తొలగించబడినది. అన్ని ఇతర నియమ మరియు నిబంధనలు మార్పు లేకుండా ఉంటాయి.
**గమనిక:** పై సమాచారం NE రైల్వే వెబ్‌సైట్ www.ner.indianrailways.gov.in & భారత ప్రభుత్వం యొక్క వెబ్‌సైట్ www.tenders.gov.in పై చూడవచ్చును.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్
CPRO/S-05

పైకప్పు మరియు ఫుట్‌బోర్డ్‌లపై ఎన్నడూ ప్రయాణం చేయవద్దు

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids at: Hyderabad.

O.A.No.123 OF 2025

Between:
State Bank of India, SMECC Branch, Cyberabad, No.12-6-39/A/2F, Y Junction, Kukatpally, Hyderabad-500072 Medchal/Malkajgiri District, rep.by it's Chief Manager ...Applicant
AND
M/s.Subhan Polymers, rep.by its Proprietor, rep.by its Proprietor and another ...Defendants

To
SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1. **M/s.Subhan Polymers,** rep.by its Proprietor 5-9-262/1/3, Rajiv Gandhi Nagar, Prashanthi Nagar, Kukatpally, Hyderabid-500072.
2. **Mohd.Praveen Begum, Proprietor of M/s.Subhan Polymers,** Female, Major, 5-9-262/1/3, Rajiv Gandhi Nagar,Prashanthi Nagar, Kukatpally, Hyderabad-500072.

Please take summons in the above **O.A.No.123 OF 2025** filed by the applicant for recovery of money of **Rs.23,02,077/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by the way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **16/05/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are directed to appear before this **Tribunal at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001** in person or through an Advocate and file Written Statement on **16/05/2025 at 10.30 a.m.** and show cause as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**GIVEN UNDER MY HAND AND THE SEAL OF THE TRIBUNAL ON THIS THE 21st DAY APRIL 2025.**
**(By order of the DRT-II, Hyderabad)**
**Signature of the Officer Authorized to issue summons**

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో బడులన్నింటికీ వేసవి సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్23:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో బడులన్నింటికీ వేసవి సెలవులు గురువారం ప్రారంభంకానున్నాయి. బుధవారంతో పాఠశాలల పనిదినాలు ముగిసాయి. ఇప్పటికే వార్షిక పరీక్షలు పూర్తి చేసిన పాఠశాలలు, ప్రోగ్రెస్ కార్డులు జారీ కూడా పూర్తి చేశారు. దీంతో రెండు రాష్ట్రాల్లో ఈ విద్యా సంవత్సరం ముగిసింది. తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు అకడమిక్ ఇయర్ ఏప్రిల్ 23వ తేదీతో ముగిసింది. రెండు రాష్ట్రాల్లో పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులు జూన్ 11 వరకు కొనసాగుతాయి. తిరిగి పాఠశాలలు జూన్ 12న పునఃప్రారంభమవుతాయి. దాంతో అన్ని పాఠశాలలకు ఏప్రిల్ 23వ తేదీయే ఈ ఏడాదికి చివరి పని దినంగా ఉంది. ప్రభుత్వ,ఎయిడెడ్, ప్రైవేట్ బడులన్నింటికీ ఏప్రిల్ 24వ తేదీతో తరగతులు ముగుస్తాయి. మరోవైపు విద్యా సంవత్సరం ముగియడంతో డిప్యు టేషన్లపై పని చేస్తున్న ఉపాధ్యాయులు మంగళవారం విధుల నుంచి రిలీవ్ అయి చివరి పనిదినమైన ఏప్రిల్ 23న పాత పాఠశాలల్లో చేరి విధులు నిర్వహించారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా వేసవి ప్రారంభం కావడంతో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 18 నుంచి ఒంటి పూట బడులు ప్రారంభం అయ్యాయి. దీంతో ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఒంటిపూట ఒడులు నిర్వహించారు. గత ఏడాది తరహాలోనే ఈసారి వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయనే హెచ్చరికల నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ముందే ఒంటిపూట బడులు ప్రారంభించింది. తెలంగాణలో కూడా ఒంటిపూడ బడులు నిర్వహించారు. ఏప్రిల్ 24 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్,ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలలకు వేసవి సెలవులు మొదలవనున్నాయి. ఈసారి విద్యార్థులకు మొత్తం 50 రోజులు పాటు స్కూళ్లకు వేసవి సెలవులుగా ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించేందుకు కొత్త పాఠ్యపుస్తకాల ముద్రణ కూడా ఇప్పటికే ప్రారంభమైంది. జూన్ 12వ తేదీన విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD

O.S. No. 2754 Of 2023

BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
Maddireddy Gari Jagadeswar Reddy ...Defendant

To
Maddireddygari Jagadeswar Reddy S/o. Sri M. Suryanarayana, R/o. H.No. 1-32, Pulakunta Village, Near ZPSH School, Anantapur, A.P.-545721

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on 10-06-2025. Therefore you are hereby directed to appear before the said court on 10-06-2025 either in person or through an advocate at 10:30 A.M. or else the matter will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
R. RAJENDRA PRASAD)
Advocate

# 35 జిల్లాలకు 70 మంది టిపిసిసి పరిశీలకుల నియామకం

## పరిశీలకుల సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే శ్రీహరి తొలగింపు

## మరో ఐదుగురు నేతలపై మీనాక్షి నటరాజన్ వేటు

**హైదరాబాద్, ఏప్రిల్23,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సమావేశానికి గైర్హజరైన ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి మరో ఐదుగురు నేతలను పరిశీలకులగా తొలగిస్తూ ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీచేసింది. మొత్తం 70 మంది పరిశీలకులకు ఆహ్వానాలు అందగా ఆలస్యంగా హాజరైనా, గైర్హాజరైన వారిని తొలగిస్తూ నిర్ణయం తీసుకొన్నారు. పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని 2017 నుంచి పార్టీలో ఉన్నావారికి మాత్రమే కమిటీల్లో ఇతర పదవుల పందేరాల్లో అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రతిజిల్లాకు ఇద్దరు పరిశీలకులను ఆమె ఉండాలని స్పష్టం చేయడమే కాకుండా 35 జిల్లాలకు ఇద్దరేసి పరిశీలకులను నియమించారు. పార్టీ మండల అధ్యక్షుడి ఎంపికకు ఐదు పేర్లు సూచించాలని బ్లాక్ కాంగ్రెస్‌కు ముగ్గురిని సూచించాలని పరిశీలకులను ఆమె ఆదేశించింది. పరిశీలకులు వారికి కేటాయించిన వారు ఆయన జిల్లాలో నియోజకవర్గాలలో మండలాలలో ప్రభుత్వ పనితీరు, పార్టీ పనితీరు జాగ్రత్తగా గమనించి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇసూనత పార్టీని పటిష్ట పరుచాలని సూచించారు.

**మీటింగ్ తేదీలు:** జిల్లాస్థాయి సమావేశాలు ఏప్రిల్25 నుంచి 30 వరకు మే 4నుంచి 10వరకు అసెంబ్లీ, బ్లాక్ లెవల్ సమావేశాలు మే 13నుంచి 20 వరకు మండల్‌స్థాయి సమావేశాలు

# నీటిపారుదలశాఖలో ముగ్గురు కొత్త ఇఎన్‌సిలు

**హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** నీటిపా రుదల శాఖను ప్రక్షాళన చేసే దిశలో నీటిపా రుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చర్యలు చేపట్టారు. ఇఎన్‌సి జనరల్‌గా మొన్నటి వరకు పూర్తి అదనపుబాధ్యతలతో పనిచేస్తున్న గుమ్మ డి అనీల్‌కుమార్‌ను పూర్తిస్థాయిలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇఎన్‌సి అడ్మిన్‌గా అం జద్ హుస్సే న్, ఇఎన్‌సి (ఒఅండ్ఎం) టి.శ్రీని వాస్‌లను నియమిస్తూ జివోను వెలువరించారు. మహ్మద్ అంజద్ హుసేసన్ ప్రస్తుతం కమిషనర్ ఎంక్వైరీలో చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నారు. ఆదిలాబాద్‌లో టి.శ్రీనివాస్ పని చేస్తున్నారు.

# ఉగ్రదాడిని ఖండించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త** :జమ్ము కాశ్మీర్‌లో ఆమాయక టూరిస్టులపై జరిగిన దాడిన పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో ఖండించారు. ఎలాంటి సిద్ధాంతంలేని ముష్కర మూక సాధారణ పౌరులను చంపడం దుర్మార్గమని, ప్రజల ప్రాణాలను బలిగొనాలని ఏ మతము చెప్పదుఉగ్రదాడికి దిగిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడిలో తమ ఆత్మీయుల ప్రాణాలు కోల్పోయిన కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అన్న మంత్రిమరణించిన వారి ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids at: Hyderabad.

O.A.No.152 OF 2025

Between:
State Bank of India, SMECC Branch, Cyberabad, No.12-6-39/A/2F, Y Junction, Kukatpally, Hyderabad-500072 Medchal/Malkajgiri District, rep.by it's Chief Manager ...Applicant
AND
Sony Paper Plates and Cupes, rep.by its Proprietor and another ...Defendants

To
SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1. **Sony Paper Plates and Cupes,** rep.by its Proprietor, Smt.Korra Sony, Major, Female, Plot No.336, Phase-II, Road No.6, Vinayaka Hills, BN Reddy Colony, Saroornagar, Hyderabad-500070.
2. **Smt.Korra Sony, W/o.Sri.K.Ram Dass,** Major, Female, R/o.Plot No.104, Taraka Rama, Banjara Colony, Hayatnagar, Hyderabad-501505.

Please take summons in the above **O.A.No.152 OF 2025** filed by the applicant for recovery of money of **Rs.23,94,184/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by the way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **26/05/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are directed to appear before this **Tribunal at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001** in person or through an Advocate and file Written Statement on **26/05/2025 at 10.30 a.m.** and show cause as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**GIVEN UNDER MY HAND AND THE SEAL OF THE TRIBUNAL ON THIS THE 21st DAY APRIL 2025.**
**(By order of the DRT-II, Hyderabad)**
**Signature of the Officer Authorized to issue summons**

ADVT

ARMY PUBLIC SCHOOL
R K PURAM, SECUNDERABAD, "कोंपल – VIDYA PRAVESH (2025)



Army Public School RK Puram successfully commemorates the Orientation programme – Vidya Pravesh (NEP 2020) "कोंपल–TRUST THE NEW BEGINNINGS"for the students and parents of the first standard. In the halls of knowledge 'KOMPAL' we ignite, Where dreams take flight, minds ready to unite. With APSRKP's vision, we pave the way, Nurturing young hearts for a brighter day. 'Buds may be small but they hold the promise of a better future.' With this thought our young minds- PROGRESSED TOGETHER TOWARDS THEIR SPARKLING FUTURE The school welcomed its tiny prodigies to nurture them for their bright future. The event emphasized on the motto of the "APSRKP Team" which is that each child is unique and beautiful.

The Chief Guest, Mrs Simi Singh, Chairperson FWO AOC Centre, addressed the parents and emphasized on sharpening the talents and potential of the children to carve a niche for the nation. The Principal, Mrs Archana Rai and the Headmistress, Mrs Pooja Singh were the catalyst and the driving force behind the impeccable show, they encouraged and praised the children and parents for their relentless support and enthusiasm.

Class I Coordinator, Ms Ruchi Chandola, and teachers of classes I, II and III worked in unison for the seamless conduct of the event. The main highlight of the program was a short cultural program which included "Ganesh Vandana", "Attire Spectra" and "Twin Trivia". A myriad of celebrations replete with music, dazzling dances and hues of colours amidst great zest, vibrancy and elation. It was a mesmerizing sight to see how the parents motivated the children and put in their best foot forward.

Army Public School, RK Puram, firmly believes in imparting education beyond books, learning from experiences and providing entirely new environment to all the students to develop as exemplary human beings.

The Function was a grand success and was appreciated by one and all.

Belief in uniqueness we fervently impart, Empowering voices each a work of art. Shining stars of tomorrow, we proudly acclaim, For in their brilliance lies a world aflame.



వార్త

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనపడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.

-కె. స్టాన్ స్లావిస్కి

# మంచుకొండల్లో నెత్తుటి ధార

కశ్మీరులో పదమూడేళ్ల తర్వాత 26 మంది పర్యాటకులను బలితీసుకుంటూ ముష్కరులు వికటాట్టహాసం చేశారు. ఇదేదో దొంగ దెబ్బ కానేకాదు. పకడ్బందీ ప్లాన్‌తో చేసిన దాడే. ముందే హెచ్చరికలున్నా పర్యాటకుల్ని కాపాడుకోలేకపోయాం. ప్రభుత్వాధికారులను లక్ష్యంగా చేసుకున్న చర్యగా భావించేందుకు ఆధారాలున్నా ఇతర పర్యాటకుల్ని కూడా చంపేశారు. వారిలో ఐబి. నేవీ, ఎయిర్‌ఫోర్స్ అధికారులు తమ కుటుంబాలతో సందర్శనకు వచ్చారు. తమను వదలిపెట్టమని చంపొద్దని ప్రాధేయపడినా ఎవర్నీవారు కనికరించలేదు. నిర్దాక్షిణ్యంగా కాల్చేశారు. చనిపోయిన వారిలో 25 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో దక్షిణ కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్‌గాంలో దాదాపు వందలాది మంది పర్యాటకులున్న బైసరన్ ప్రాంతంపై ఒక్కసారిగా ఉగ్రవాదులు చుట్టుముట్టారు. మృతిచెందిన వారిలో ప్రభుత్వాధికారులే ఎక్కువ మంది ఉండడంతో టెర్రరిస్టులు వారినే లక్ష్యంగా చేసుకున్నారని తొలుత భావించినా వారి పాశవిక చర్య వెనుక పాకిస్థాన్ ఆర్మీ హస్తం ఉండి ఉండవచ్చుననే అనుమానాలు బలపడ్డాయి. ఇదొక హృదయ విదారక అమానుష హత్యాకాండగా ఈ సంఘటనకు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. ఈ దురాగతానికితామే బాధ్యులమని లష్కరే ఎతోయిబా అనుబంధ సంస్థది రెసిస్టెన్స్ ఫ్రంట్ బహిరంగంగానే ప్రకటించుకోవడం విశేషం. ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న దానిని బట్టి తమను చంపొద్దని వేడుకున్నా తూటాల వర్షం కురిపించారని, మోడీతోచెప్పుకోండన్నారని వివరించారు. విశాఖపట్నంకు చెందిన చంద్రమౌళి పారిపోతుండగా వెంటాడి స్నైపర్ ఫైర్‌తో కాల్చిచంపారు. వేసవిలో కశ్మీర్ వెళ్లడానికి ఎంతో మంది ఇష్టపడతారు. ఇటీవలే వివాహంచేసుకున్న నవజంటలు కూడాఉన్నాయి. మృతుల్లో ఇద్దరు విదేశీయులుకాగా ఒకరు నేపాలీ, మరొకరిది యూ.ఎ.ఇ. పలువురు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, యుపి,బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాలకు చెందినవారున్నారు. పహల్గామ్‌కు 5,6కిలోమీటర్ల దూరవంలో ఉండే బైసరన్ ప్రత్యేకమైన రిసార్టులుండే టూరిజం ప్రదేశం. యేటా ఈ ప్రాంతానికి అధిక సంఖ్యలో దేశ విదేశాల నుంచి టూరిస్టులు వస్తుంటారు. 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ కాన్వాయ్‌పై జరిపిన ఉగ్రవాదులదాడిలో 47మందిబలయ్యారు. తాజా దాడిలో ముష్కరులు చాలా విచిత్రంగా వికృతంగా ప్రవర్తించారని సమాచారం. పర్యాటకులు హిందువులని నిర్ధారించుకున్న తర్వాతనే వారిని పాయింట్ బ్లాక్‌లో కాల్చేశారు. తన భర్త శివ మొగ్గకు చెందిన మంజునాథ్ రావును చంపగానే తననూ చంపమని కోరినా చంపకుండా దుర్భాషలు మాట్లాడారని కర్ణాటకకు చెందిన పల్లవి చెప్పింది. హిందువులో ముస్లింలో తేల్చుకోడానికి ముస్లిం ప్రార్థనాగీతాల గురించి ప్రశ్నించి తీవ్రఉన్మాదాన్ని ప్రదర్శించారట. గుడారాలోంచి లాగి పేరడిగి కాల్చిపారేశారు. హోటళ్లలో తింటున్నవారినీ విచక్షణారహితంగా ఒక్కొక్కరిగా కాల్చేస్తుండగా పర్యాటకులు ఆర్తనాదాలు చేశారు. కశ్మీర్‌కు వేసవిలో దాదాపు 30లక్షలమంది దాకా పర్యాటకులు వస్తుంటారు. అయినా ప్రభుత్వపరంగా పహల్గామ్ ప్రాం తంలో ప్రత్యక్ష భద్రతా ఏర్పాట్లేవీ ఉన్నట్లు లేదు. కేవలం ఐదుగురుసాయుధులు, కెమెరా కలిగిన హెల్మెట్లు ధరించి పర్యాటకప్రాంతం మీదటెర్రర్ అటాక్‌జరిగినప్పుడే నిలువరించగల భద్రతా సిబ్బంది లేకపోవడంవిచారకరం. కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేసి, మూడు ప్రాంతాలుగా విభజించి, ఎన్నికలు జరిపించడంతో పాకిస్థాన్ బాగా ఆగ్రహంతో ఉంది. దేశంలో వక్ఫ్‌బిల్లు సవరించాక దేశీయ ముస్లింలలోనూ ఆగ్రహావేశాలు వ్యక్తమైనా ఎవరూ పాక్ దేశీయులతోచేయి కలుపలేదు. ఇదిలాఉండగా ఇక కేంద్ర ప్రభుత్వం ముందున్నది ఉమ్మడి పౌరస్మృతి మాత్రమే. కనుక ఆదిశగా అడు గులువేసే తరుణంలో పాక్‌ఆగ్రహం గురించి అంచనా వేయలేని పరిస్థితి ఏమీలేదు.అయినా జరుగరానిది జరిగిపోయింది. ఇంతమంది ప్రముఖులు ఒకేసారి కశ్మీర్ రావడాన్ని ముష్కరులు అలుసుగా తీసుకున్నారనిపిస్తుంది. ఏమయితేనేం అమాయకులు బలయ్యారు. సైఫుల్లాఖాన్ అనే ఉగ్రవాది ముందుగానే ఈ దాడుల గురించి హెచ్చరించాడు. రాబోయే రోజుల్లో ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో ముజాహిదీన్‌లు దాడిచేస్తారని, ఆ తర్వాత కశ్మీర్ తమ చేతుల్లోకి రాబోతోందని కేంద్రప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించినా భద్రతాబలగాలుఏమాత్రం అప్రమత్తంగాలేరని అర్థమవుతోంది. ఇప్పుడు జరిగినదాడి కశ్మీరు టూరిజానికి పెద్ద దెబ్బ. కశ్మీరుకు రావడానికి దేశ విదేశీ టూరిస్టులు తీవ్ర భయభ్రాంతులౌతారు. పర్యాటకులు తగ్గిపోయే అవకాశముంది. పర్యాటకాదాయం భారీగా పొందే కశ్మీర్‌కు భద్రత కోసం కేంద్రం మరిన్ని పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి. 2000 మార్చిలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో అనంత్‌నాగ్‌జిల్లా చట్టీసింగ్ పురాలోఉగ్రవాద దాడిలో 36మంది సిక్కులను కాల్చిచంపారు. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఇండియాలోపర్యటిస్తున్నవేళ అలాంటి దుండగుల దుశ్చర్యకు 26 మంది చనిపోవడం విచారకరం.ఇలాజరిగిన ప్రతిఉగ్రవాది దాడిలోనూ ఎక్కువ మంది చనిపోతున్నారు. ఈ ఘటనను ఖండిస్తూ కశ్మీరు వాసులు ప్రజాసంఘాలు సైతంనిరసన వ్యక్తంచేస్తున్నాయి ముష్కర చర్యలను ఖండిస్తున్నాయి. సభ్య సమాజం గొంతెత్తి మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేస్తోంది. పహల్గామ్ ఊచకోతను ఖండిస్తూ సుప్రీంకోర్టుఏకగ్రీవ తీర్మానం చేసింది. ముష్కరులకు పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐసహాయం అందించిందని తెలుసు.ఇక పాక్ కవ్వింపు చర్యలపై భారత్‌యుద్ధం ప్రకటించడమే తరువాయి.



లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.

రామకృష్ణ పరమహంస



అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమే కాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.

వి.జాన్సన్

# ప్రజావాక్కు



## నీటి ఎద్దడిని అరికట్టాలి

వేసవి మొదలవడంతోనే చాలా ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి ఎదురవుతుంది. నీటి కొరత ప్రజల జీవితాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో నీటి కోసం పోటీపడే పరిస్థితి ఏర్పడుతోంది. ఈపరిస్థితికి ప్రధానంగా భూగర్భ జలాల క్షీణత, వర్షపు నీటి వృథా, పట్టణీకరణ వల్ల అడవులు దెబ్బతినడంవంటి అంశాలే ప్రధాన కారణం. పూర్వపు రోజుల్లోగ్రామాల్లో కొలనులు,చెరువులు, వాగులు, వంకలు వంటి ప్రకృతిసిద్ధ నీటి వనరులు అధికంగా ఉండేవి. వానాకాలంలో ఎక్కువగా వర్షపు నీరు వీటిలో నిల్వ ఉండి,భూగర్భ జలాలు పెరిగేలా సహాయపడేవి. అయితే ఇప్పుడు కాలక్రమేణా చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి,వాగులు,వంకలు కనుమరుగవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య మరింత తీవ్రమోతోంది. ఇదే అదనుగా భావించి ట్యాంకర్ల ద్వారా నీటి వ్యాపారం విపరీతంగా పెరుగుతుంది.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా

## గురుకులాలలో ఇంటర్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీగురుకులాలలో తప్పనిసరిగా ఇంటర్మీడియట్ స్థాయిలో అన్నికోర్సులుఎంపిసి, బైపిసి, హెచ్‌ఈసి, సిఇసి, ఎంఇసి అన్నికోర్సులను ప్రవేశపెట్టాలి. ఇప్పటివరకు మ్యాథమెటిక్స్ సైన్స్‌కోర్సులున్నాయి. వాటితోపాటుగా సామాజిక శాస్త్రాలు అయిన ఎకనామిక్స్. హిస్టరీ, సివిక్స్,కామర్స్ వంటి కోర్సులను కూడా తప్పనిసరిగా వచ్చే విద్యా సంవత్సరం నుండి తప్పనిసరిగా ప్రారంభించాలి. పేద విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుంది.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## పెరుగుతున్న మధుమేహం

దేశంలో పెరిగిపోతున్న మధుమేహం ,గ్యాస్ట్రిక్ వ్యాధుల తగ్గుదలకువాడుతున్న స్టెరాయిడ్,అసిడిటీ వగైరా మందులు నాణ్యత పరీక్షలో నిర్ణీత ప్రమాణాలు లేవని సంబంధిత సంస్థ తేల్చి చెప్పింది.దీనితో. 84రకాల ఇతర మందులు కూడా ఉన్నవి. జీవితకాలం వాడాల్సిన మందు కారణం ఏదైనా నాణ్యత లేనిది వాడకం జరిగితే ,ఉన్న రోగం తీవ్రత తగ్గక కొత్తరోగం రావొచ్చు.

-బి. మేఘనాథం, విశాఖపట్నం

## ఉగ్ర దాడి అమానుషం

పర్యాటకుల స్వర్గదామం మినీస్విర్జర్లాండ్‌గా పిలిచే జమ్ము కాశ్మీర్‌లోఉగ్రవాదుల కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి చెందిన ఘటన అమానుషం. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈదుశ్చర్యను తీవ్రంగాఖండించాలి. ఉగ్రవాదులు దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా మరణించడం బాధాకరం. ఉగ్రవాద మూకల విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలి. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి. ఉగ్రవాదాన్ని కేంద్రం ఉక్కుపాదంతో అణచి వెయాలి. మరో మారు ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలి. అందరూ ఈ ఉగ్ర చర్యను ఖండించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

## సామాన్యులకు పసిడి ఎంతో దూరం

అమెరికాలో రెండోసారి అధికారం దక్కించుకున్నడొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాలు, సుంకాల ప్రకటన, అమెరికాతో చైనాకు జరుగుతున్న వాణిజ్య యుద్ధం, డాలర్ విలువ బలహీనంగా ఉండటం వంటి కారణాలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా బంగారంపై ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుండటంతో ప్రస్తుతం బంగారం ధర హిస్టరీ క్రియేట్ చేస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. లక్ష నమోదైంది. దీనిమీద 3 శాతం గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ కలిపితే మొత్తంధర రూ. 1,02,160కి చేరుకుంది. మన దేశంలోనే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లోనూ పసిడిధరలు భగ్గుమంటున్నాయి. ధరలు ఇంతలా పెరగడం చరిత్రలో ఇదే తొలిసారి అని నిపుణులు చెబుతున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## చౌక డిపోలలో రాగులను పంపిణీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా కిలో రాగులను రెండురూపాయలకే పంపిణీ చేయటం హర్షణీయం. చిరుధాన్యాలలో రాగులు ఎంతో ముఖ్యమైనవి. మన ఆరోగ్యానికి ఉపయోగకరం. రాగులతో రాగి ముద్దలు, రాగి జావ తదితరాలుగా వాడుకోవచ్చు.రాగులలో అనేక పోషకాలు ఉన్నాయి. రాగులలో బి1, బి2, బి3, బి6 విటమిన్లతోపాటు సి విటమిన్ కూడా కొంతఉంటుంది. రక్తహీనతను తగ్గించటంలో ఉపయోగపడుతుంది. వైద్యులు సైతం రాగులను సిఫార్సు చేస్తున్నారు.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డీలిమిటేషన్ ప్రజాస్వామ్య మనుగడకు అడ్డం కారాదు!

*రాజకీయాలు శాశ్వతం కావు కానీ దేశాలూ ప్రజలూ శాశ్వతం! ప్రజల కోసం వుండే వ్యవస్థల్లోని లోటుపాట్లని కాలానుగుణంగా సవరించుకోవటం అధికారంలో వున్న పార్టీ చేయాల్సిన బాధ్యత వుంది. అవసరమైతే రాజనీతిజ్ఞతను ప్రదర్శిస్తూ అధికార దర్పాన్ని, అహంనూ ప్రక్కనపెట్టి విపక్షాలనూ, న్యాయ నిపుణులనూ, మేధావులనూ, ప్రజా సంఘాలనూ విశ్వాసంలోకి తీసుకొని అవసరమైతే ఒకటి కాదు రెండు కాదు అవసరమైనన్ని సమావేశాలు జరిపి చర్చల ద్వారా సమయోచిత నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకుంటే అందరూ సంతోషించటమే కాదు ఆమోదయోగ్యమైన నిర్ణయాలకు కట్టుబడి వుంటారు! అదే ప్రజాస్వామ్యం పునాది మనుగడ!*



రావులపాటి సీతారాంరావు

ఓటర్లు సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొని తమ ప్రతినిధులను చట్టసభల్లో ప్రవేశింపచేయటానికి లోక్‌సభకైనా, శాసనసభకైనా నియోజకవర్గాలు వుండక తప్పదు. రాజ్యాంగంలోనిఆర్టికల్ 82,170 ప్రకారం సభలలోనిసభ్యుల సంఖ్య జనాభాను అనుసరించి జరపబడాలి! జనాభా ముఖ్య ప్రాతిపదికగా గుర్తించబడినప్పుడు దేశంలోని రాష్ట్రాలలోని సభలోని సీట్ల ఓటర్ల విషయంలో హెచ్చుతగ్గులు వుండక తప్పదు.ఇదే ఇప్పుడు డీలిమిటేషన్ విషయంలో పెద్ద సమస్యగా మారింది. ఉత్తరాదిన కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్లో జనాభా ఆధారంగా తీసుకోవాల్సిన ఓటర్లసంఖ్య ప్రతి జనాభా లెక్కింపులోనూ దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే విపరీతంగా పెరిగిపోతున్నది. దానివల్ల విధాన సభలో శాసన సభలలో వుండాల్సిన సీట్ల సంఖ్య ప్రతిసారీ ఎక్కువవుతున్నది. అందుచేత ప్రజాస్వామ్య మూలసూత్రాలు బీటలు వారుతున్నాయని దక్షణాది వారు ఆరోపిస్తున్నారు. దక్షణాదిలో ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం పాపులేషన్ కంట్రోల్ (జనాభా నియంత్రణ) ముఖ్యంగా ఎమర్జెన్సీలో ఎక్కువగా జరగటంతో అటు విధాన సభకూ ఇటు శాసన సభకూ సీట్ల సంఖ్య తగ్గుతూ వచ్చింది. కుటుంబ నియంత్రణ దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వాల నిర్ణయానుసారం అమలు చేయటంవల్ల లోక్ సభలోనూ శాసనసభల్లోనూ సీట్లు తగ్గుతూ వచ్చాయి! మంచి చేసినందుకుగాను మాకు నష్టం వాటిల్లే రీతిలో డీలిమిటేషన్ నిర్ణయాలు జరిగాయని,జరగబోతున్నాయని దక్షిణాది ప్రజలు వాపోతున్నారు. కోపరేటివ్ ఫెడరలిజమ్ సూత్రానికి భిన్నంగా ఈ డీలిమిటేషన్ వ్యవహారం నడుస్తున్నదని అందువల్ల ప్రజా ప్రతినిధుల సభలలో తమ తప్పేమీ లేకుండానే తమ ప్రాతినిధ్యం తగ్గటంవల్ల దేశ నిర్ణయాలలో తమపాత్ర, జోక్యం క్రమేపీ తగ్గిపోతున్నాయని, ఈ ప్రాతిపదిక మూలాలను ప్రశ్నిస్తున్నారు! ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన డాటా ప్రకారం మొదట జరిగిన సార్వత్రిక ఎన్నికలలో (1951-52) 489 (లోక్‌సభ) సీట్లు ఉన్నాయి. 1957లో 494, 520-1967 ( డీలిమిటేషన్ కమిషన్ మార్చి 21, 1963 నాడు 1961 జనాభా లెక్కల ఆధారంగా ఏర్పరిచినవి) 31 సీట్లు పెంచటం, 5 సీట్లు తగ్గించటం (అంతకు పూర్వం జరిగిన ఎన్నికలతో పోలుస్తే) జరిగింది! విభజన పూర్వం వున్న ఎపిలో 43 నుంచి 41, చెన్నై 41 నుంచి 39, యుపి 86 నుంచి 85, అస్సాం, మహారాష్ట్ర, గుజరాత్, కేరళ, కర్ణాటక, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశాల్లో కొన్ని సీట్లు పెరిగాయి. కొత్త రాష్ట్రాలైన హర్యానా, జమ్మూకాశ్మీర్, నాగాలాండ్, అండమాన్ నికోబార్, చండీఘడ్, దాద్రానగర్ హవేలీ, గోవా, డమన్ అండ్ డైయూ, లక్షద్వీప్, పాండిచ్చేరిల్లో గూడా కొత్తగా సీట్లు చేర్చబడ్డాయి! లోక్‌సభ సీట్లు ప్రస్తుతం 543 (1971 సెన్సస్ ప్రకారం). 1951 నుంచి 2004లో జరిగిన పెంపుకు (డీలిమిటేషన్ కమీషన్ నిర్ణయానుసారం) ప్రత్యేక ఫార్ములాగా ఐడియల్ జనాభా సంఖ్య అంటూ అనుసరించినట్లు లేదు. జనాభా ప్రాతిపదికన నిర్ణయాలు చేసినప్పుడు రాజకీయ సరిహద్దులు, భౌగోళిక పరిస్థితులు పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు లేనట్లు ఒక అభిప్రాయం వుంది. కానిస్టిట్యూయన్సీకి ఏవిధమైన రిప్రజెంటేషన్ ముఖ్యాంశంగా వుండాలి అన్నది గూడా లెక్కల్లో వుండక తప్పదు. ప్రాంతీయతకు అన్యాయం జరగకూడదు.మతపరంగా, విద్యాపరంగా నియోజక వర్గాల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవటం అవసరమా? ఇవ్వన్నీ గూడా ముఖ్యమైన అంశాలే కానీ, దక్షిణాదివారి విన్నపం గూడా



త్రోసివేయగూడదు. కుటుంబ నియంత్రణ తు.చ. తప్పకుండా దేశ శ్రేయస్సుకోరి పాటించటం వల్ల ఇప్పుడు ఈ ప్రాంతాలకు నియోజక వర్గాలు తగ్గుతున్నాయి. ఈ డీలిమిటేషన్ వల్ల అన్న అభిప్రాయం ఫెడరల్ వ్యవస్థలో మంచిది కాదు. ఇదే విధంగా డీలిమిటేషన్‌ను సంస్థీకరించటం జరుగుతే శాశ్వతంగా దక్షిణాది ప్రాంతాలవారికి గణనీయమైన నాయకత్వం, రాజకీయ పలుకుబడి ప్రాముఖ్యత కేంద్రంలో వుండకపోవచ్చనే వాదనను గూడా సహేతుకంగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాధాకృష్ణన్, నీలం సంజీవ రెడ్డి, వి.వి.గిరి. నారాయణన్ లాంటి వారు రాష్ట్రపతులుగా, పివి నర్సింహారావు, దేవెగౌడ లాంటి వారు ప్రధానమంత్రులయ్యారు. ఇప్పుడు అలాంటి ఎంపిక డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదిక మీదనే కొనసాగుతే సాధ్యం కాకపోవచ్చు! రాజ్యాధికారం దక్కటానికి జనాభా ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకుంటున్న ఈ ప్రజాస్వామ్య యుగంలో ఆ జనాభా లెక్కలు అనుసరించి ఎందుకు కొన్ని ప్రాంతాలలో జనాభా తగ్గుముఖం, కొన్ని సంవత్సరాలలో పట్టింది అన్నది లెక్కలోకి తీసుకోకుండా సంఖ్యా బలాన్ని బట్టి కేంద్రం నిర్ణయాలు అమలుచేస్తే మౌలిక సిద్ధాంతాలను దెబ్బతీసి కృత్రిమ పరిస్థితులు ఆసరాతో రాజకీయాధికారం కొన్ని ప్రాంతాల వారే అనుభవించే అవకాశాలు పొందటం ఎంతమాత్రం తగదు. పార్టీలు వేరయినంత మాత్రాన కొన్ని రాష్ట్రాలల్లో న్యాయం జరిగేందుకు చేస్తున్న డిమాండ్లలో ఎంతవరకు నిజం వుందన్న ఆలోచన గూడా జాతీయ స్థాయిలో చేయక తప్పదు. నిజంగానే డీలిమిటేషన్ ఒక ప్రణాళికననుసరించి, రాజ్యాంగం ఒప్పుకొనే విధంగా చేస్తున్నాం అని కేంద్రం అనుకుంటే రాష్ట్రాలలోని అధికార పార్టీలు తమ పార్టీకిగానీ, కూటమికిగానీ వేరైనా, సహేతుకమైన ఆలోచనలు సమిష్టిగా చేసి ఒప్పించగలగాలి! అదే ప్రజాస్వామ్యంలోని ముఖ్య సూత్రం!ప్రస్తుతం ఎక్కువ జనాభా, డీలిమిటేషన్ ప్రకారం కొన్ని రాష్ట్రాలలో వుంటే దానిని ఇతర తక్కువ జనాభా కలిగిన రాష్ట్రాలతో సమంగా ఎవరికీ నష్టం కలగని విధంగా, సమాన లాభం కలిగే రీతిలో నిర్ణయాలు సమిష్టిగానో, కమీషన్ల ద్వారానో, చర్చల ద్వారానో, ఆమోదయోగ్యంగా జరుపగలిగితే కేంద్రం అన్ని ప్రాంతాల వారికి ఈ విషయంలో న్యాయంచేసినట్లు అవుతుంది! అది కేంద్రం గురుతర బాధ్యత కూడా! నిజమైన గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జి.డి.పి) ఏవిధంగానైతే ద్రవ్యోల్బణం ఆధారంగా (ఇన్ఫ్లేషన్) నిర్ణయించి, అన్ని రాష్ట్రాలకు బెనిఫిట్ కలిగిస్తారో, అదేవిధమైన రీతిలో ఎక్కువ జనాభా వున్నప్పటికినీ, అన్ని రాష్ట్రాలకు సంఖ్యాపరంగా లోక్‌సభ, విధాన సభలలో న్యాయం చేసే అవకాశాన్ని గూడా లోతుగా సమీక్షించి తీసుకోవాలి! 1977లో లోక్‌సభ సీట్లు 10.10 లక్షల సరాసరి జనాభాను పరిగణనలోకి తీసుకొని 543సీట్లు ఏవిధంగా నిర్ణయించారో 2024 ఆ సూత్రాన్నే అనుసరిస్తే 680 సీట్ల వరకు పెరిగే అవకాశం వుందని నిపుణుల అంచనా! టోటల్ ఫర్టిలిటీరేట్ రాష్ట్రాల పరంగా కూడా అందుబాటులో వుంటుంది కాబట్టి ఇతర హెచ్చుసంఖ్యలో జనాభా ఆధారంగా వచ్చే సంఖ్యను ఈ సూత్రాన్ని అనుసరించి కొంతవరకు తగురీతిలో అన్ని రాష్ట్రాలకూ న్యాయం చేయొచ్చు! ఇంకా ఇంతకంటే మంచి ఫార్ములాలు వుంటే నిర్ణయాలు అందరికీ సంతృప్తి కలిగించే విధంగా తీసుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎవర్నీ చిన్నచూపు చూడటం లేదన్న విశ్వాసం ప్రజల్లో కలుగుతుంది! పార్లమెంటులో రాజ్యాంగ సవరణల నిమిత్తం అనేక చర్చలు జరిపి ఎలక్షన్లు ఏవిధంగా నిర్వహిస్తే ప్రజలందరికీ సంతృప్తి కలుగజేయాలని భావిస్తారో అదేవిధంగా రాజ్యాంగ సవరణ ద్వారా కూడా రాజకీయ సమతుల్యతను ఈ ముఖ్యమైన విషయంలో సాధించవచ్చు! రాజకీయాలు శాశ్వతం కావు కానీ దేశాలూ ప్రజలూ శాశ్వతం! ప్రజల కోసం వుండే వ్యవస్థల్లోని లోటుపాట్లని కాలానుగుణంగా సవరించుకోవటం అధికారంలో వున్న పార్టీ చేయాల్సిన బాధ్యత వుంది. అవసరమైతే రాజనీతిజ్ఞతను ప్రదర్శిస్తూ అధికార దర్పాన్ని, అహంనూ ప్రక్కనపెట్టి విపక్షాలనూ, న్యాయ నిపుణులనూ, మేధావులనూ, ప్రజా సంఘాలనూ విశ్వాసంలోకి తీసుకొని అవసరమైతే ఒకటి కాదు రెండు కాదు అవసరమైనన్ని సమావేశాలు జరిపి చర్చల ద్వారా సమయోచిత నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకుంటే అందరూ సంతోషించటమే కాదు ఆమోదయోగ్యమైన నిర్ణయాలకు కట్టుబడి వుంటారు! అదేప్రజాస్వామ్యం పునాదీమనుగడ! •

# స్థానిక స్వపరిపాలనే పంచాయితీరాజ్ లక్ష్యం

రామ కిష్టయ్య సంగన భట్ల

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ అధ్వర్యంతో ఈదినోత్సవం నిర్వహించ బడుతుంది. భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లోఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీనకాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనావ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలు రూపుదిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్‌వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లాపరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్‌గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా, సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈకమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశపెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీక్షించి, గ్రామపరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యేసంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ, తన నివేదికను 1957, నవంబరు 24న జాతీయాభివృద్ధి మండలికి సమర్పించింది. కమిటీనివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలోఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధరాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచనంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్‌జిల్లాలోని, సికార్‌అనే ప్రాంతంలో ఈ విధానాన్ని ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం."నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడ తాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామపంచాయతీవ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలుజరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి.స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల,ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరుచేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగాపరిష్కరించడం,ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్‌వ్యవస్థ లక్ష్యం. •

# నయా వలస పాలనతో రంగాలన్నీ కుదేలు

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచ బ్యాంకు చేపట్టిన నివేదిక ప్రకారం గత 20 సంవత్సరాల కాలంలో ఉన్నత ఆదాయ వర్గాల ఒక శాతం జనాభా ఆదాయాలు 60 శాతం పెరగగా అల్పాదాయ వర్గాల క్రింది భాగాన ఉన్న ఐదుశాతం జనాభా ఆదాయాలు ఒక పైసా కూడా పెరగలేదు.ఈ 20 సంవత్సరాల కాలంలో వివిధ దేశాలలోని పెట్టుబడిదారులు ఆఫ్సోర్సింగ్ చేపట్టి అంటే పరిశ్రమలను, సేవలను ఇతర దేశాలకు తరలించి అక్కడ తక్కువ వేతనాలకు దొరికే కార్మికులను చౌక ధరలకు లభించే ముడిసరుకులను ఉపయోగించి వారు గణనీయంగా తమ ఆదాయాలను పెంపొందించుకోగలిగినారు. ఇది కొన్ని దేశాలకు మాత్రమే పరిమితమైనవి. నేడు ప్రపంచంలో మూడు దేశాల దగ్గర మాత్రమే ఉన్న సంపద మొత్తం బిలియనీర్ల సంపదలో 50 శాతంగా ఉంది. ప్రపంచంలో మొత్తం బిలియనీర్లు 3000 మంది. వీరి సంపద విలువ 16.1 ట్రిలియన్ డాలర్లు. ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్న దేశంలో మొదటిది అమెరికా కాగా రెండవది చైనా, మూడవది మన దేశం. ఇలా బిలియనీర్లు కొన్నిదేశాలకే పరిమితంకావడం వలన ప్రపంచ ప్రజల ఆదాయాలు అవకాశాలలో అసమా నతలు పెరిగాయి. పరస్పర ఆధారిత ప్రపంచంలో బిలియ నీర్ల మనస్తత్వంతో లాభాల కోసంపాలకుల దుర్నీతితో ప్రపంచ ఆధిపత్యంకోసం జరుగుతున్న సుంకాల యుద్ధంలో ప్రపంచ ప్రజలు అల్లాడిపోతున్నారు. భారత్ లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాల వలన ప్రపంచమంతా వసుధైక కుటుంబంగా పెట్టుబడులతో ఉద్యోగ కల్పనతో వస్తుఉత్పత్తులతో గణనీయంగా పెరిగి మానవ శ్రేయస్సుతో ప్రపంచ దేశాలన్నీ అభివృద్ధి చెందిపోతాయని ముఖ్యంగావెనుకబడిన దేశాలు అభివృద్ధిలో పెట్టుబడిదారుల దేశాల సరసన సమానంగా అభివృద్ధి చెందుతాయని భావించారు. అయితే ఈవిధానాల వలన వెనుకబడిన దేశాలు అభివృద్ధి చెందిన దేశాల కనుసన్నల్లో తమ ఆర్థికవిధానాలను పెట్టుబడి విధానాలను రూపొందించుకోవాల్సి వస్తుందని ఇది నయా సామ్రాజ్యం వైపు దారితీస్తుందని గమనించ లేకపోయారు. మన పాలకులు అయితే ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు పనిచేయడం లేదనినష్టాలలో ఉన్నాయని ఎల్పిజి విధానాలకు పోయారు. ఇప్పుడు ఏమైంది? ఉత్పత్తి రంగం కుదేలైంది. అనేక వస్తువులు అమెరికా నుంచి చైనానుంచి దిగుమతి చేసుకుంటున్నాం.దేశంలో నిరుద్యోగిత, మానవ వనరులవిధ్వంసం, సహజ వనరులు పెట్టుబడిదారుల వశం, వృద్ధిప్రక్రియ



అంతా పెట్టుబడిదారుల కనుసన్నల్లోకిపోయింది. మన దేశం 191దేశాలలో 132వదిగా విద్యావైద్య జీవనప్రమాణాల రీత్యాఉన్నది. 193దేశాలలోఆయుష్ ప్రమాణం రీత్యా మన దేశంస్థానం 134గా ఉన్నది. ఆకలి ఎక్కువగా ఉన్న జనాభా గల దేశాలలో 125దేశాలలో 111వ దేశం మనది. ఎల్పిజి ఫలితాలవలన ఏర్పడిన దుష్పరిమాణం ఇది. తొందరలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మన దేశంఅభివృద్ధి చెందుతున్నదని పాలకులు ఎలాచెబుతున్నారో అర్థంకావడం లేదు? ఎల్పిజి ప్రారంభించిన తొలి రోజుల్లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు ఉన్న దేశంలో నేడు 332బిలియనీర్లు పెరిగినందున దేశం మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థఅవుతున్నదా? ప్రజల ఆదాయాలు గాని ఉద్యోగితను గాని పరిగణనలోకి తీసుకొనే అవసరం లేదా?అంతేకాకుండా నేడుప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద 81.35 కోట్ల మందికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా ఇవ్వవలసిన పరిస్థితిఏర్పడింది.పేదలకు ఉద్యోగితను కల్పించకుండా ఆదాయ కల్పన చేయకుండా పాలకులు ఉచిత పథకాలు ప్రవేశపెట్టి పాలనసాగిస్తున్నారు. పేదలజీవనం సాగాలంటే ఉచితాలే గతి అయ్యాయి. ఈవిధంగా దేశ ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్న కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి ఏడాది దేశంలో పెరుగుతున్నది. వీరి సంపదలోని పెరుగుదల ఏవిధమైన ఉత్పత్తి క్రమం నుంచివచ్చింది కాదు. దేశ సహజ వనరులను దేశ సంపద ప్రభుత్వమే కార్పొరేట ర్లకు తాయిలాలుగా ఇస్తున్నది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశంలోని పోర్టులు 25శాతం సిమెంట్ ఉత్పత్తులో 45శాతం స్టీల్ పరిశ్రమల, 33శాతం టెలికాము ల 60శాతం బొగ్గు ఎగుమతులు 65శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్తాధిపత్య సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని ప్రభుత్వం అలా కాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచినారు. వారిసంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగం ఉల్లంఘనకాదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతోప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరోపక్క బడాబాబులు బ్యాంకులకు బకాయిపడ్డ లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేస్తున్నారు.గత తొమ్మిదేళ్లలో పెద్దలబ్యాంకులలో బకాయిపడిన 14.5 లక్షలకోట్లు రుణాలను మాఫీచేసి కేవలం 15శాతం మాత్రమే వసూలు చేయగలిగినారు. మూడేళ్లలో ప్రభుత్వరంగబ్యాంకు లను 12కి కుదించారు. ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థల న్నిటిని చిన్నాభిన్నం చేశారు. ప్రజాస్వామ్య ముసుగులో లాభాలేముఖ్యమై ఆర్థిక సంపాదన కోసం అగ్రరాజ్యాల పాలకులు ప్రజానాయ కులమని చెప్పుకుంటూనే ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం వైపు పరుగులు తీస్తున్నారు. గ్లోబలైజేషన్‌వలన ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగిత ఆదాయ అసమానతలు పెరగడం బిలీయనీర్ల సంఖ్య పెరగడం జరిగిందిగాని ప్రజాశ్రేయస్సు శూన్యం. •

# విదేశీ అతిథుల పర్యటనల్లోనే ఉగ్రదాడులు



**పహల్గాంవ్, ఏప్రిల్ 23:** భారత్‌లో విదేశీ అతిథులు, అగ్రనేతలు పర్యటిస్తున్న సమయంలోనే ఉగ్రదాడులు జరుగుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇది పాకిస్థాన్ కుట్రబుద్ధికి ఓ తార్కాణంలా కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పటి పహల్గాం ఉగ్రదాడికి, 2000 సంవత్సరంలో జరిగిన అనంత్‌నాగ్ ఛత్తీసింగ్‌పోరా నరమేధానికి చాలా పోలికలు కనిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి పాక్ ఈ విధమైన నక్కజిత్తులు వేషాలు వేస్తోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండడం, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటనలో ఉండడాన్ని అవకాశంగా తీసుకుని పాకిస్థాన్ పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు బలపడుతున్నాయి. 2000 సంవత్సరంలో అప్పటి అవెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత్ పర్యటనకు వచ్చారు. సరిగ్గా అదే సమయంలో, అంటే 2000 మార్చి 20న అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పోరాలో ఉగ్రవాదులు ఆకస్మిక దాడులు చేసి 36 మందిని బలి తీసుకున్నారు. నాడు సిక్కులే ముష్కర మూకలకు లక్ష్యంగా మారారు. జమ్ముకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే ఉద్దేశంతోనే పాక్ కుట్ర చేసింది. ఆనాడు ఉగ్రవాదులు రెండు సైనిక వాహనాల్లో, భారీ స్థాయిలో తుపాకులు తీసుకుని ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడ్డారు. భారత సైనికుల వేషంలో ఇంటింటికీ వెళ్లి, తనిఖీల నిమిత్తం పురుషులు బయటకు రావాలని బెదిరించారు. అలా వచ్చిన పురుషులను గురుద్వారా వద్దకు తీసుకెళ్లి చంపేశారు. భారత సైన్యమే అలా చేసిందని, అక్కడి వారిని నమ్మించేలా ఉగ్రవాదులు నినాదాలు చేశారు. చివరికి దర్యాప్తులో పాక్ ఉగ్రవాదులే ఈ దారుణానికి పాల్పడినట్లు గుర్తించారు. ఇప్పటి పహల్గాం ఉగ్రదాడికి, 2000లో జరిగిన ఛత్తీసింగ్‌పోరా నరమేధానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్, తన కుటుంబంతో సహా భారత పర్యటనకు వచ్చారు. మరోవైపు భారత ప్రధాని నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనలో ఉన్నారు. దీనితో జమ్మూకశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రపంచానికి తెలియజేయాలని పాక్ కుట్రపన్నినట్లు తెలుస్తోంది. అందుకే భారత సైనికుల్లా వేషాలువేసుకున్న ఉగ్రవాదులు, కశ్మీర్‌లోని పర్యటకులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడ్డారు. మరీ ముఖ్యంగా పురుషులనే లక్ష్యంగా చేసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆసీమ్ మునీర్ ఇటీవలే ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ, భారత్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. మన లక్ష్యం స్పష్టంగా ఉంది. గతంలో కశ్మీర్ మన గొంతులోని రక్తనాళంలా ఉండేది. ఇక భవిష్యత్తులోనూ అలానే ఉంటుంది. కశ్మీర్‌ను మనం ఎప్పటికీ మరిచిపోలేం. మన కశ్మీరీ సోదరులు పోరాటం చేస్తున్నారు. వారిని మనం ఒంటరిగా వదిలేయం. మీరు మీ పిల్లలకు పాకిస్థాన్ కథను కచ్చితంగా చెప్పండి. మన జీవితంలోని ప్రతి అంశం హిందువుల కంటే చాలా భిన్నమని మన పూర్వీకులు భావించారు. ఆ విషయాన్నే పిల్లలకు చెప్పండి. అప్పుడే మన పూర్వీకుల ఆలోచనలను పిల్లలు గుర్తుంచుకుంటారు. ఈ రెండు మతాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు పూర్తిగా భిన్నమైనవి. అదే ఈ రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. ఆసీమ్ మునీర్, పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఈ రెచ్చగొట్టే ప్రసంగం చేసిన తర్వాతే పహల్గాం దాడి జరిగింది. మరోవైపు ఇదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణా, నిఘా విమానాలను కరాచీనుంచి లాహోర్, రావల్పిండి బేస్‌లకు తరలించారు. ఇదంతా భారత్‌ను ఢీకొట్టాలని పాక్ చేస్తున్న ప్రయత్నమేనన్న అనుమానాలను బలపరుస్తోంది.




# కాశ్మీరీలు సిగ్గుపడుతున్నారు
## -మెహబూబా ముఫ్తీ

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 27 మంది పర్యాటకులు మరణించడంపై పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ స్పందించారు. ఈ సంఘటనతో తమతోపాటు కశ్మీరీలు సిగ్గుపడుతున్నారని తెలిపారు. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటని అన్నారు. బుధవారం శ్రీనగర్‌లో పిడిపి కార్యకర్తలతో కలిసి మెహబూబా ముఫ్తీ నిరసన ర్యాలీ నిర్వహించారు. 'ఇది మనందరిపై దాడి, అమాయకులను చంపడం భయానక చర్య, అమాయకుల హత్యలను ఆపండి' అని రాసి ఉన్న ప్లకార్డులను కార్యకర్తలు ప్రదర్శించారు. కాగా, నిరసన ర్యాలీతర్వాత మెహబూబా ముఫ్తీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రదాడి అమాయక పర్యాటకులపైనే కాదని, కశ్మీరియత్‌పై కూడా జరిగిందని తెలిపారు. 'ఇది మాపై జరిగిన దాడి. మేం దీనిని ఖండిస్తున్నాం. దీనిని సహించబోం. హోంమంత్రి ఇక్కడఉన్నారు. దాడిలో ప్రమేయం ఉన్న ఉగ్రవాదులను గుర్తించాలి. అప్పుడు వీలైనంత త్వరగా శిక్షించవచ్చు' అని అన్నారు. మరోవైపు సరదాగా గడిపేందుకు కశ్మీర్‌కు వచ్చే అమాయక పర్యాటకులపై ఉగ్రదాడి చేయడం అత్యంత పిరికి పని అని మెహబూబా ముఫ్తీ విమర్శించారు.

'మేం సిగ్గుపడుతున్నాం. కశ్మీరీలు సిగ్గుపడుతున్నారని దేశ ప్రజలకు నేను చెప్పాలనుకుంటున్నా. ఈ బాధాకరమైన సమయంలో మేం మీకు అండగా ఉంటాం. నేరస్తులను ప్రభుత్వం పట్టుకుని శిక్ష విధించాలని మేం కోరుతున్నాం' అని అన్నారు.

కాగా, ఉగ్రదాడి భద్రతా లోపమా అన్న ప్రశ్నకు, రాజకీయాలు ఆడటానికి ఇది సమయం కాదని మెహబూబా ముఫ్తీ తెలిపారు. 'మా హృదయాలు బాధలో ఉన్నాయి. ప్రజల హృదయాలు పగిలిపోయాయి. జమ్ముకశ్మీర్, దేశం మొత్తం శోకసంద్రంలో ఉన్నది. ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధను మేం పంచుకుంటున్నాం. దేశ ప్రజలకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నా' అని అన్నారు.



# సిఎం, డిప్యూటీలను చంపేస్తామంటూ బెదరింపులు!

**బెంగళూరు, ఏప్రిల్ 23:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, ఉప ముఖ్యమంత్రిడీకే శివ కుమార్‌ను హతమారుస్తామని బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. సీఎం, డిప్యూటీ సీఎంలను దారుణంగా హత్య చేస్తామని ఓ దుండగుడు ఈ మెయిల్‌లో బెదిరింపు సందేశం పంపాడు. కర్ణాటక విధానసౌధ పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించనందున అతడిని కూడా హత్య చేస్తానని మెయిల్‌లో ఆగంతకుడు పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సింధార్ రాజపుత్ అనే వ్యక్తి పేరిట మెయిల్ వచ్చినట్లు గుర్తించామని, తదుపరి విచారణ కొనసాగుతోందని అన్నారు.

త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బెదిరింపు మెయిల్ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నివాసాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశామని చెప్పారు.

# మృతులకు హోంమంత్రి అమిత్‌షా నివాళి
## మృతులకు జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షలు చొప్పున పరిహారం
## శ్రీనగర్‌నుంచి ఢిల్లీ, ముంబయిలకు ప్రత్యేక విమానసర్వీసులు



**శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రమంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అధికారులను భద్రతను కట్టుదిట్టం చేశారు. ఓవైపు ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు సాగుతున్నాయి. మరోవైపు కేంద్రమంత్రులు తదుపరి చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా కీలక ప్రకటన చేశారు. పర్యాటకుల భద్రత మేరకు వారి కోసం శ్రీనగర్ నుంచి ప్రత్యేక విమాన సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగు ప్రత్యేకవిమానాలు శ్రీనగర్ నుంచి ముంబయి, ఢిల్లీకి చేరుకుంటాయని చెప్పారు. ఆ విషయంపై మంగళవారం హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడానని తెలిపారు. అవసరమైతే మరిన్ని విమానాలు నడపడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులోభాగంగా మంత్రి అన్ని విమానయాన ఆపరేటర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇలాంటి సమయంలో ప్రయాణికులపై భారం పడకుండా సాధారణ స్థాయి ఛార్జీలను వసూలు చేయాలని విమానయాన సంస్థలను ఆదేశించారు. మరణించిన వ్యక్తుల మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకొని పనిచేస్తూ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. శ్రీనగర్‌కు వెళ్లే విమానాలను పెంచాలని పలు విమానయాన సంస్థలను కేంద్రం కోరింది. అదే సమయంలో శ్రీనగర్ పర్యాటకులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది ఇండిగో సంస్థ. విమాన టికెట్లు రీషెడ్యూల్, కాన్సలేషన్ ఛార్జీలను రద్దు చేసింది. శ్రీనగర్‌కు ప్రత్యేక సర్వీసులు కూడా నడుపుతున్నామని బుధవారం వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జమ్ముకశ్మీర్ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు వెల్లడించింది. మరోవైపు పహల్గాంలో కాల్పులు జరిగిన ప్రదేశాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పరిశీలించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నివాళులు అర్పించారు. అందుకోసం బుధవారం ఉదయం శ్రీనగర్‌కు చేరుకున్నారు. అనంతరం పుష్ప గుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఉగ్రవాద దాడిలో కర్ణాటకకుచెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. అక్కడి నుంచి పర్యటకులను తీసుకురావడానికి హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది.

రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్ల ద్వారా పర్యటకుల వివరాలను రాబట్టేలా చర్యలు తీసుకుంది. మరణించిన వారి మృతదేహాలను కుటుంబ సభ్యులతో పాటు బుధవారం మధ్యాహ్నం తిరిగి తీసుకురావాలని నిర్ణయించింది. పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో గోవాకు చెందిన 50 మందికి పైగా పర్యాటకులు జమ్ముకశ్మీర్‌లో చిక్కుకున్నారు. వారంతా శ్రీనగర్‌లోని హోటళ్లలో చిక్కుకుపోయారని, వారిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

# సైనికులను చూసి కూడా వణికిన పర్యాటకులు!

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి దాడులకు తెగబడ్డారు. మొత్తం ఐదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా కాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రదాడి నుంచి బయటపడిన పలువురు బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో రావడంతో.. దాడి అనంతరం బాధితులను రక్షించేందుకు వచ్చిన సైనికులను చూసి కూడా జనం గడగడ వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ వచ్చారనుకుని భీతిల్లారు. సైనికులను చూసిన ఓ మహిళ తన కొడుకును ఏమీ చేయవద్దని బోరున విలపించింది. చేతులు జోడించి వేడుకుంది. ఇతర పర్యటకులు భయంతో తమ పిల్లలను తమ వెనుక దాచుకున్నారు. దాంతో ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్పారు. తాము భారత ఆర్మీ నుంచి మిమ్మల్ని రక్షించడానికే వచ్చామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అదేవిధంగా ఉగ్రవాదుల దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఓ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని, బాధతో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు తెలిపాయి.

కాగా జమ్ముకశ్మీర్‌లో పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది కూడా ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తోయిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తామే పాల్పడినట్లు ప్రకటించింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ ఉగ్రదాడి జరిగింది. దుండగులు అతి సమీపంనుంచి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడికి దిగారు. 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు



# శాంతిచర్చలకు సిద్ధమే: పుతిన్

**మాస్కో, ఏప్రిల్ 23:** ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా ద్వైపాక్షిక చర్చలపై ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా దేశ అధికారిక వార్తాచానెల్‌లో మాట్లాడిన పుతిన్ ఈ మేరకు చెప్పారు. శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని, ఉక్రెయిన్ నుంచి కూడా ఇదే ఆశిస్తున్నా టమని తెలిపారు.

అయితే, పుతిన్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పరోక్షంగా స్పందించారు. కాల్పుల విరమణ ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఈ వివాదం ముగింపు లక్ష్యంగా అమెరికా, యూరప్ దేశాల ప్రతినిధులతో చర్చించడానికి ఉక్రెయిన్ ఉన్నత స్థాయి బృందం లండన్‌కు వెళ్తుందని తెలిపారు. ఒక వైపు శాంతి చర్చలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ మరోవైపు రష్యా ఉక్రెయిన్‌లు మాత్రం దాడులను చేసుకుంటూనే ఉన్నాయి. ఆదివారం కీవ్‌పై పదులకొద్దీ డ్రోన్, బాంబు దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వెల్లడించారు. బదులుగా కీవ్ బలగాలూ దాడులు కొనసాగించాయని రష్యా అధికారులు ఆరోపించారు. మరోవైపు ఉక్రెయిన్, రష్యాలు యుద్ధం విరమణపై తొందరగా ఒక ఒప్పందానికి రాకపోతే శాంతి ఒప్పందం కుదిర్చే ప్రయత్నాల నుంచి విరమించుకుంటామని అమెరికా ఇప్పటికే ప్రకటించింది. ఇప్పుడు ఈవారంలోనే యుద్ధం ఆగే అవకాశాలున్నాయని చెబుతోంది. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్‌లమధ్య శాంతిఒప్పందం ఈ వారంలోనే కుదిరే అవకాశం ఉందంటూ తన సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో పోస్టు చేశారు. ఈ రెండు దేశాలు తమతో కలిసి భారీగా వ్యాపారం చేయబోతున్నాయని కూడా వెల్లడించారు.

# పర్యాటకులను రక్షించిన వ్యాపారి

**పహల్గాంవ్, ఏప్రిల్ 23:** మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం పర్యటనకు వచ్చిన వారిపై ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. అయితే, స్థానిక వ్యాపారులు చొరవ తీసుకుని పలువురు పర్యటకులను రక్షించారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడినట్లు పర్యాటకులు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహేంద్రగఢ్ చిర్‌మిరీ భరత్‌పుర్ ప్రాంతానికి చెందిన నాలుగు కుటుంబాలు పహల్గాం పర్యటనకు వెళ్లాయి. ఉగ్రగదాడి జరిగిన సమయంలో శివాన్‌షైన్, కుల్దీప్ స్తాపక్, అర్వీందర్ అగర్వాల్, హ్యాపీ బద్వాన్ కుటుంబాలకు చెందిన 11మంది అక్కడే ఉన్నాయి. వేసవి సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 18న వీరందరూ చిన్నారులతో సహా విహార యాత్రకు వెళ్లారు. ఏప్రిల్ 21న పహల్గాం చేరుకున్నట్లు కుల్దీప్ బంధువు రాకేశ్ తెలిపారు. అయితే, కొండచరియలు విరిగిపడడం వల్ల రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయిందని, ఎక్కడి వారు అక్కడే ఆగిపోయారని వివరించారు. ఈ సమయంలోనే కాల్పులు జరిగాయని, దీంతో భయపడిన పర్యాటకులు పరుగులు తీసినట్లు వెల్లడించారు.



వీరిని గమనించిన స్థానిక కశ్మీరీ వ్యాపారి నజకత్ అలీ సమయస్ఫూర్తిని ప్రదర్శించి, పర్యాటకుల 11 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడినట్లు తెలిపారు. నజకత్ అలీ ప్రతి ఏడాది శీతల కాలంలో ఉన్ని దుస్తులు విక్రయించేందుకు చిర్‌మిరికి వస్తుంటాడని వారు పేర్కొన్నారు. పహల్గామ్ వెళ్లిన పర్యాటకులు కుల్దీప్ స్తాపక్, అతడి భార్యతో పాటు అనేక మంది పహల్గాం పర్యటనకు వెళ్లారు. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఉగ్ర దాడి జరిగిన సమయంలో వీరంతా అక్కడే ఉన్నారు. దీంతో భయపడి లాడ్జ్ వైపు వచ్చినట్లు చెప్పారు. ఆ తర్వాత అక్కడి నుంచి సురక్షితంగా జమ్మూకు వచ్చారని చెప్పారు. కశ్మీర్ నుంచి చిర్‌మిరికి వచ్చి వ్యాపారాలు చేసుకునేవారు వీరిందరిని సురక్షితంగా పంపించడంలో సాయం చేశారు. రాకేశ్ పరాశర్, కుల్దీప్ బంధువు నా కొడుకు, కోడలు, మనవడు కలిసి పహల్గాం పర్యటనకు వెళ్లారు. వారితో పాటు ముగ్గురు స్నేహితుల కుటుంబాలు అక్కడికి వెళ్లాయి. ఉగ్రదాడి జరగడంతో భయపడ్డాం. వారికి ఫోన్ చేయగా తామంతా సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. శివాన్ష్ జైన్ తల్లి పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడింది. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి, అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఘటన నేపథ్యంలో ఎన్ఐఏ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టింది.

# పల్వామా 2 దాడిగా భావించాలి
## ముష్కరులను మట్టుపెట్టాల్సిందే..
## జమ్ముకాశ్మీర్ మాజీ డిజిపి శేష్‌పాల్ వైద్



**పహల్గాంవ్, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడి చేసిన విధానం, అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి తరహాలో ఉందని జమ్ముకశ్మీర్ మాజీ డిజిపి శేష్ పాల్ వైద్ అన్నారు. భారత్‌పై జరిగిన ఈ దాడిని పుల్వామా 2గా భావించాలని తేల్చిచెప్పారు. రెండు రోజుల క్రితం పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ భారత్‌పై చాలా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అవేవో యాదృచ్ఛికంగా అన్నమాటలు కావు. ఎందుకంటే ఉగ్రవాదులు పర్యాటకుల మతాన్ని అడిగి, ఎవరైతే ముస్లింలు కారో వారిని మాత్రమే చంపారు. హమాస్ దాడిని ఇజ్రాయెల్ ఎలా తిప్పికొట్టిందో, భారత్ కూడా అలానే చేయాలి. వాస్తవానికి ఈ ఉగ్రదాడిని పాకిస్థాన్ సైన్యం ప్రారంభించింది. ఎందుకంటే దాడి చేసింది ఉగ్రవాదులు కాదు. ఉగ్రవాదుల ముసుగులో పాకిస్థాన్ సైన్యంలోని ఎస్ఎస్‌జీ (స్పెషల్ సర్వీస్ గ్రూప్) కమాండోలు ఈ దాడులకు పాల్పడ్డారు. ఇది ఒక పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన దాడి. ఇక మనం చాలా అప్రమత్తంగా ఉండాల్సిందే. అని మాజీ డిజిపి అన్నారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా, సింధ్, పీఓకే ప్రజలందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పాకిస్థాన్ సైన్యం చేసిన ఈ ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్యం ప్రకటించుకోండి. అంతేకాదు, పాకిస్థాన్ సైన్యం వెన్నువిరిచి, భారత్ దాన్ని నాలుగు ముక్కలుగా నరకాలి అని శేష్ పాల్ వైద్ అన్నారు. వాస్తవానికి ఉగ్రదాడి అంతా పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆదేశాలతోనే జరుగుతోంది. పైగా ఈ తరహా దాడులను మరింత తీవ్రతరం చేయాలని ఆయన అనుకుంటున్నారు. అతను తనేంటో నిరూపించుకోవాలని ఆరాటపడుతున్నాడు అని మాజీ డిజిపి పేర్కొన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో వెల్లువెత్తిన నిరసన



**శ్రీనగర్, ఏప్రిల్ 23:** ఉగ్ర దాడితో జమ్ముకాశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాంవ్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. శ్రీనగర్‌సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్‌పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. పీపుల్స్ డెమొక్రటిక్‌పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ దేశప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈఘటనతో కాశ్మీరీలు సిగ్గుతో తలదించుకుంటున్నారని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది. రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాలప్రజలు ఉగ్రచర్యలను ఖండిస్తూ నిరసన ప్రదర్శనలుచేసారు. కాశ్మీర్ ఆర్థికమూలాలను దెబ్బతీసారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇటీవలికాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. 370వ అధికరణం రద్దు తర్వాత గత ఆరేళ్లలో కాశ్మీర్‌లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇలాంటివి మళ్లీ జరక్కూడదు. కాశ్మీర్‌పేరుతో ఏదైనా వర్గంపేరుతో ఇలాంటివి మళ్లీ కొనసాగనీయకూడదని, అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి అన్నారు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలు నిర్మూలించాలనికోరారు. కాశ్మీరీ సమాజాన్ని కించపరచడం స్థానిక ఆర్థికవ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలుజరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్యతీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు. ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో భారీ నిరసనలు జరిగాయి. దక్షిణకాశ్మీర్‌లో కూడా నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్‌బుల్ ముహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇలాగే స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కాశ్మీరీలు ఉగ్రవాదంతో లేరని ప్రపంచానికి తెలిజెప్పేందుకే ఈ నిరసనలుచేస్తున్నామని పర్యాటకులపై దాడిని ఖండిస్తున్నామని ఆందోళనకారులు చెప్పారు. దాడికి పాల్పడిన వారు జమ్ముకాశ్మీర్‌ప్రజలు మేలు కోరేవారుకాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత శ్రీనగర్ ఎంపి ఆగా సయ్యద్ రుహుల్లా మెహ్‌దీ అన్నారు. రాంబన్ జిల్లాలోకూడా నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిల్లాడుతున్నా ఉగ్రదాడికి నిరసనగా బంద్‌పాటించి శాంతియుత నిరసనలుచేసారు. ఈ పట్టణం చరిత్రలో తొలిసారిగా హిందూ ముస్లిం వర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంచేపట్టడం గమనార్హం.

# రాష్ట్రంలో తగ్గిన విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా తగ్గింది. ఈ క్రమంలో మార్చి 20 నుంచి 17,162 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ తగ్గుతూ వచ్చింది. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీన రాష్ట్రం మొత్తం మీద 12190 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా, 16న 11838 మెగావాట్లు, 17న 12101 మెగావాట్లు, 18న 11467 మెగావాట్లు, 19న 11354 మెగావాట్లు, 20న 10539 మెగావాట్లు, 21న 11572 మెగావాట్లు, 22వ తేదీన 11789 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. ఇక రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే హైదరాబాద్లోనే ఒకింత విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటోంది. మార్చి 20న జీహెచ్ఎంసీ పరిధిలో 3,300 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదుకాగా, తాజాగా3,900గా నమోదు అయ్యింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా వాతావరణం చల్లబడడంతో విద్యుత్ వినియోగంలో తగ్గుదల చోటు చేసుకుంది. మళ్లీ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని అధికవర్గాలు చెబుతున్నాయి.

## రెండు కేసుల్లో 5.260 కేజీల గంజాయి పట్టివేత

### ముగ్గురు వ్యక్తుల అరెస్టు, కారు, సెల్ ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ డిటిఎఫ్(డిస్టిక్ టాస్క్‌ఫోర్స్), ఎస్‌టిఎఫ్( స్పెషల్ టాస్క్‌ఫోర్స్) సిబ్బంది రెండు కేసుల్లో 5.260 కేజీల గంజాయిని పట్టుకొని, ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి కారు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిర్మల్ ప్రాంతానికి చెందిన మలావత్ రాజేందర్, ఇం డాల్ రాథోడ్‌లు కలిసి 4.140 కేజీల గం జాయి ని కారులో తీసుకొని వచ్చి హైదారాబాద్‌లో అమ్మకాలు సాగిస్తున్నారు. ఇలా చాలసార్లు గం జాయిని నిర్మల్ నుంచి హైదరాబాద్‌కు తీసుకవచ్చి అమ్మకాలు జరిపినట్లు నిందితులు విచారణలో వెల్లడించినట్లు సికింద్రాబాద్ డిటిఎఫ్ సీఐ సౌజన్యతెలిపారు. గంజాయితోపాటు ఇద్దరు నిందితులను,వారి వద్ద మూడు సెల్ ఫోన్లను, కారు స్వాధీనం చేసుకొని సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న కేసులో సీఐతోపాటు ఎస్సై శివకృష్ణ, కానిస్టేబుళ్లు రాజు రవి, సునీతలు ఉన్నారు. గం జాయిని పట్టుకున్న టీమ్‌ను ఈఎస్ శ్రీనివా సరావు అభినందించారు.మరో కేసులో కొండా పూర్ బటానికల్ పార్కు సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్‌డీ టీమ్ ఎస్సై జ్యోతి టీం దాడి నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు.ఈ కేసులో వెస్టు బెంగాల్‌కు చెందిన నారాయణ చౌదరి, అనే వ్యక్తిని అరెస్టు చేశారు.నిందితుడి వద్ద ఒక సెల్‌ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయితో పాటు నిందితుడిని షేర్ లింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

# కొత్త పింఛన్ల జాబితా సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** నూతన ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అర్హుల జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన పింఛన్లు మంజూరుకు దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.20 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.పింఛను లబ్ధిదారైన వ్యక్తి చనిపోతే, ఆయన భార్యకు వితంతు పింఛనుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నా, మంజూరు చేయడం లేదు. ఇటీవల పింఛన్లపై పేదరిక నిర్మూలన సంస్థసమీక్ష నిర్వహించింది.పెండింగ్ దరఖాస్తులు భారీగా ఉన్నందున కొత్త పింఛన్ల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆసరా పింఛన్ పథకం కింద42.96 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతోంది.



బుధవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న జి.కిషన్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్, విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులు

# ఉగ్రదాడికి వ్యతిరేకంగా బిజెపి నిరసన

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** కశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ ఆనేక మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేబూని ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితోపాటు ఆనేక మంది కార్యకర్తలు నల్లటి వస్త్రాలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ఎంపిలు డా.కె.లక్ష్మణ్,కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు పాకిస్తాన్ డౌన్, డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉన్న కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవా దులు పర్యాట కలపై దాడి చేసి కాల్చి చంపాడాన్ని తీవ్రంగా ఖండించారు.

# ఎసిబి వలలో విద్యుత్ ఎఇ



**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం ఎలక్ట్రికల్ ఏఈ కొండన్న రూ.10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు. వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం మల్కాపూర్ గ్రామం ఆగ్రో ఇండస్ట్రియల్ 160కెవి పనులను పూర్తి చేయడంతో వీటికి సంబంధించిన బిల్లును అప్రూవల్ చేయాలని కాంట్రాక్టర్ సలీం అడగడంతో లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఆరు నెలల క్రితం రూ.30 వేలు ఇవ్వడం జరిగిందని మిగిలిన పని పూర్తి చేయాలంటే ఇంకా రూ. 20 వేలు కావాలని డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ సలీం ఏసీబీ అధికారులను సంప్రదించడంతో పదివేల రూపాయలకు ఇస్తానని బాధితుడు ఒప్పుకున్నాడు. ఒప్పందం ప్రకారం బుధవారం ఏఈకి డబ్బులు ఇస్తుండగా వెంటనే ఏసీబీ అధికారులు ఏఈ కొండయ్యను డి ఈ కార్యాల యంలో రెడ్ హ్యాండ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని మహబూబ్‌నగర్ ఏసిబి డిఎస్పి సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

## 60 రోజులుగా అన్వేషణ..

## ఇంకా జాడ తెలియని ఆరుగురి మృతదేహాలు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్‌బిసీ తన్నెల్ ప్రమాదం జరిగి రెండు నెలలు పూర్తవుతున్న ఇంకా ఆరుగురి మృతదేహాలకు సంబంధించి ఎలాంటి ఆచూకీ లభించలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ పరిధి ఎస్ఎల్‌బిఇ సొరంగంలో ప్రమాద ఘటనకు 60 రోజులుపూర్తయ్యాయి. ఇప్పటివరకు ఇద్దరి మృతదే హాలు లభించాయి. మిగతా ఆరుగురి కోసం అన్వేషణ కొనసాగుతోంది. డీ1నుంచి డీ2 ప్రదేశంవరకు దాదాపు శిథిలాలు తొలగించారు. డేంజర్ జోన్ అయిన మిగిలిన 43 మీటర్ల పరిధిలో ఆ ఆరుగురి మృతదేహాలు ఉండొచ్చని సిబ్బంది అభిప్రాయానికి వచ్చారు. 12 రకాల విభాగాల అధికారులు నిత్యం రెస్క్యూ చేస్తున్నారు.

# కేసు కొట్టేయాలని హైకోర్టులో సిఎం రేవంత్‌రెడ్డి పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు.


బీజేపీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల టైంలో చెప్పారని కాసం కాసం వెంకటేశ్వర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం వీడియో , ఆడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పిం చారు.

దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో పంటల బీమాకు కసరత్తు

## రైతులందరికీ ప్రయోజనం చేకూరేలా చర్యలు: మంత్రి నాగేశ్వరావు



**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. తద్వారా రైతులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా చేస్తామని చెప్పారు. హైదరాబాద్ సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అకాల, అధిక వర్షాలు, వడగండ్ల వానలు, వర్షాభావ పరిస్థితులతో పాటు, వాతావారణ మార్పుల వలన కలిగే పంట నష్టానికి భీమా వల్ల రైతులకు కలిగే నష్టాన్ని కొంతవరకు భర్తీచేసే అవకాశం ఉంటుందన్నారు. దిగుబడి ఆధారిత భీమా పథకం కింద వరి, మొక్కజొన్న, కంది, మినుము, సోయాబీన్, వేరుశనగ, శనగ, నువ్వులు, మొదలైన పంటలు మరియు వాతావరణ ఆధారిత భీమా పథకం కింద పత్తి, మిరప, మామిడి, ఆయిల్ పామ్, టమాట, బత్తాయి మరియు మొదలైన పంటలకు భీమా వర్తింపచేసే విషయంలో పూర్తిస్థాయిలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోని పథకాన్ని రూపకల్పన చేయాలని సూచించారు. ఎండాకాలంలో వడగళ్ల వర్షం వలన నష్టపోయే వరి మరియు మామిడి వంటి ప్రధాన పంటలకు పూర్తి స్థాయి నష్ట పరిహారాన్ని రైతులకు అందించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఏ విధంగా అమలు చేస్తున్నాయో అధ్యయనం చేసి, రైతులందరికి ప్రయోజనం చేకూరే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. అదేవిధంగా టెక్నాలజీ ఆధారంగా పంటల దిగుబడి అంచనాలను రూపొందించడం మరియు నష్టపోయిన పంటల విషయంలో భీమా కంపెనీలు సత్వరమే భీమా క్లెయిమ్ అందించుటకు గల విధివిధానాలను రూపొందించాలని పేర్కొన్నారు. వానాకాలం, యాసంగిలో అన్ని రకాల ప్రధాన పంటలకు భీమా ప్రీమియం అంచనా వేయుటకు వెంటనే తగిన ప్రతిపాదనలు సిద్ధంచేయాలని అధికా రులను ఆదేశించడంజరిగింది. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం మార్గదర్శకాల ప్రకారంగా వానాకాలంలో మొత్తం ప్రీమియంలో రైతు వాటా 2శాతం, యాసంగిలో 1.5 శాతం, వాణిజ్య, ఉద్యానపంటలకు 5శాతం ప్రీమియం ఉంటుందని వివరించారు. మిగిలిన ప్రీమియంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు 50:50 భరించడం జరుగుతుందని తెలిపారు. స్థూల పంట విస్తీ ర్ణంలోని 98 శాతం విస్తీర్ణానికి భీమా వర్తిస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖలో అసిస్టెంట్, డిప్యూటీ డైరక్టర్లకు పదోన్నతులు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** వ్యవసా య శాఖలో పదోన్నతుల పండగ హడావిడీ నెలకొంది. ప్రధానంగా అసిస్టెంట్ డైరక్టర్లు (ఏడి), డిప్యూటీ డైరక్టర్లకు (డీడీ) పదోన్నతులు కల్పించేందుకు జాబితాలు చకచకా సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే 18మంది డీడీలకు జేడీలుగా పదోన్నతి కల్పిస్తూ తొలి జాబితా సిద్ధం చేసినట్టు సమాచారం. వీటిలో తొమ్మిది జేడీ పోస్టులు రెగ్యులర్ ఉండగా, మరో తొమ్మిది ఆత్మ పీడీ పోస్టులను క్రియేట్ చేసినట్టుగా వెల్లడవుతోంది. అయితే అసిస్టెంట్ డైరక్టర్ల స్థాయి నుంచి డిప్యూటీ డైరక్టర్లుగా పదోన్నతులు కల్పించే విషయంలో ఒకింత గందరగోళం నెలకొన్నట్టుగా వెల్లడవుతోంది. ప్రధానంగా పదోన్నతులకు అర్హత కలిగిన రాష్ట్రంలో డిప్యూటీ డైరక్టర్లు అధికంగా ఉండడంతో పాటు, అందుకు తగినట్లుగా డిప్యూటీ డైరక్టర్ల పోస్టులు లేకపోవడంతో ఏం చేయాలనేదానిపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తర్జనభర్జనలు పడుతున్నారు. మరోపక్క అర్హులైన అసిస్టెంట్ డైరక్టర్లలో పలువురు పైరవీలు, రికమెండేషన్లతో వత్తిళ్లు తీసుకురావడంతో పదోన్నతుల వ్యవహారం ఒక ప్రహసనంగా తయారయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 21 డిప్యూటీ డైరక్టర్ల పోస్టులు ఖాళీగా ఉండగా, ఆత్మలో మరో 20 డీపీడీ పోస్టులు క్రియేట్ చేసి పదోన్నతులు కల్పించాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

# ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి ఫలితాలలో శ్రీచైతన్య విజయభేరి

**హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు 599 సాధించి విజయకేతనం ఎగురవేశామని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా598 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4గురు,597 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 28 మంది,596 ఆ పైన మార్కులు మార్కులు సాధించిన విద్యార్థులు 81 మంది.595 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 156 మంది,590 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 1091 మంది, 580 ఆ పైన మార్కులు 3836 మంది విద్యార్థులు సాధించారన్నారు.అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కు గాను సుమారు 513, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99 మరియు అత్యధిక బ్రాంచ్‌లునూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయి అని ఆమె తెలిపారు.అంతే కాకుండా ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు మరియు 100 లోపు ర్యాంకులు 19 మంది శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారన్నారని ఆమె తెలిపారు.

అదే విధంగా శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కులు 600కు గాను 513, ఓవరాల్ పర్సంటేజ్ 99 శాతం కాగా అత్యధిక బ్రాంచ్‌లు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. శ్రీ చైతన్య సాధించిన ఇంతటి ఘనవిజయాలకు దరిదాపుల్లో దేశంలో గాని, రాష్ట్రంలో గాని మరే ఇతర విద్యాసంస్థ లేదు అని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఐపియల్, సిపియల్, యమ్. పి.యల్., ఐకాన్, సిబ్యాచ్, యస్‌బ్యాచ్ మరియు టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్,అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వల్ల మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నా యని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు.

ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యా సంస్థల మరో డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలిపారు.

# రాజకీయనాయకుల క్రాస్ ఎగ్జామినేషన్ ఈ దఫా ఉండకపోవచ్చు?

**బుధవారం హైదరాబాద్ చేరుకున్న జస్టిస్ పిసిఘోష్**

**ఎన్‌డిఎస్ఎ, విజిలెన్స్ నివేదికలపై దృష్టి సారించనున్న జస్టిస్?**

**హైదరాబాద్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మేడిగడ్డ కుంగుబాటు, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగిగేషన్ వైఫల్యంపై విచారణ చేపడుతున్న జస్టిస్ పినాకిని చంద్రఘోష్ బుధవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇంజనీర్ అధికారులను, ఐఎఎస్ అధికారులను, అదే విధంగా కాంట్రాక్టు ఏజన్సీలు,పౌరసమాజం నుంచి వచ్చిన వ్యక్తుల నుంచి అఫిడవిట్‌లు తీసుకొని వారిని క్రాస్ ఎగ్జామినేషన్ అనేక దఫాలుగా జరిపారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రి ప్రశాంతరెడ్డిని కూడా విచారిస్తారని ఆయన వచ్చిన ప్రతిసారి ఊహాగానాలు వెలువడేవి. అయితే ఈ సారి మాత్రం అలాంటి సంకేతాలు ఏవీ కూడా విచారణ సంఘం నుంచి లేకపోవడంతో ఈ సారి కూడా రాజకీయనాయ కులను క్రాస్ ఎగ్జామినేషన్ ఉండదని భావిస్తున్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ నివేదిక అదే విధంగా ఎన్‌డిఎస్‌ఏ నివేదికలను అధ్యయనం చేయడంతోపాటు వాటి ఆధారంగా తుది నివేదిక అందించే అవకాశం ఉంటుదని ఇంజనీర్‌వర్గాలు అభిప్రాయ పడుతున్నారు.

కెసిఆర్, హరీష్‌రావు, ప్రశాంతరెడ్డి వంటి రాజకీయ నాయ కులను విచారణకు పిలిచి క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలను కుంటే కనీసం 15రోజుల ముందైనా వారికి నోటిసులు అందించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అలాంటివి ఏదీ విచారణ కమిటి నుంచి వెళ్ళకపోవడంతో ఈ దఫా కూడా రాజకీయ నాయకుల విచారణ ఉండకపోవచ్చని అంతా భావిస్తున్నారు. బుధవారం సాయంత్రం నీటిపా రుదలశాఖ అధికారులు జస్టిస్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రిసీవ్ చేసుకొన్నారు.

# భూధార్ కార్డుతో భూ సమస్యల పరిష్కారానికి కృషి: మంత్రి పొంగులేటి





బుధవారం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నూతనకల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రతి రైతుకు తనకున్న భూమి వివరాలతో పాటు సరిహద్దులు సర్వే హద్దులను ఏర్పాటు చేసి ప్రతి రైతుకు భూదార్ కార్డును ఏర్పాటు చేయడమే భూభారతి చట్టం ప్రత్యేక లక్షణం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ప్రజా పాలన,ప్రగతి బాట,భూభారతి చట్టం రైతుల చుట్టం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అధ్యక్షతన భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడారు.ధరణి పేరుతో భూదందాలకు,భూ అక్రమాలకు పాల్పడిన బారాస ప్రభుత్వ అవినీతిని అరికట్టేందుకు రైతుల ఆపదలను కాపాడటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన భూభారతి చట్టం ద్వారా అన్ని రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కొనుగోలు,దానం,తనక,బదిలీ బాగాల పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములతో పాటు సాదా బైనామాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ నూటివేషన్లలో, రికార్డులలో తప్పుల సవరణ భూభారతి ద్వారా సరిచేయబడతాయని పేర్కొన్నారు. మండలం లోని జెన్నారెడ్డి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్న సుమారు 1600 ఎకరాల సీలింగ్ భూములను సాగు చేస్తున్న రైతుల పేరు మీద పట్టాలందేలా ముఖ్యమంత్రితో సవరణ చట్టం చేసి పాసుపుస్తకాల అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో జూన్ 2 నుండి ఎమ్మా ర్వో స్థాయి అధికారుల అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ఆ గ్రామానికి సంబంధించిన అన్ని భూ సమస్యలను అక్కడే పరిష్కరిస్తామని దరఖాస్తు పత్రాలు సైతం ప్రభుత్వ అధికారులే అందజేస్తారని పైసా ఖర్చు లేకుండా రైతులు తమ భూమిని పట్టా చేసుకొని ఎన్నో తరాలుగా ఉన్న సమస్యలను పరిష్క రించుకోవచ్చు అని తెలిపారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై భరాసా నాయకులు చేస్తున్న కుట్రలను రైతులు తిప్పి కొట్టాలని సూచించారు.ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్ర మంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ రాంబాబు,జిల్లా ఎస్పీ నరసింహ,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ వెంకన్న, తుంగతుర్తి టి ఎస్ సి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఆర్డిఓ వేణుగోపాలరావు, డి.ఎస్.పి పార్థసారథి,తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవాలు

## లోగోను ఆవిష్కరించిన సిఎండి బలరామ్





**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సింగరేణికి సంబంధించిన మహిళా కళాశాల స్వర్ణోత్స వాలను ఘనంగా నిర్వహించాలని ఆ సంస్థ నిర్ణయించింది. కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి 50ఏళ్ల పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను ఆ సంస్థ సిఎండి ఎన్. బలరామ్ బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1975లో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాకుండా, సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివి, అనేకమంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారని వెల్లడించారు. నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాలగా, పీజీ కళాశాలగా కూడా ఎదిగిందని పేర్కొన్నారు. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారని, హాస్టల్ వసతి, క్రీడా మైదానాలు, మంచి ప్రయోగశాలలు, ఆడిటోరియం వంటి అత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయని వివరించారు. ఈ కళాశాల కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో చదువులోనూ, క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తూ వస్తోందని చెప్పారు. గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణలపై బిసి కమిషన్ సీరియస్

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో కుల బహిష్కరణలు చోటు చేసుకోవడం వివాదాస్పదమవుతోంది. రాష్ట్రంలోని నిజామాబాద్, కరీంనగర్, మెదక్ తదితర జిల్లాల్లో కుల బహిష్కరణ సంఘటనలను రాష్ట్ర బిసి కమిషన్ స్పందిస్తూ తీవ్రంగా పరిగణించింది. వీటిపై పది రోజుల్లో నివేదిక సమర్పించాలని డీజీపీకి బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆదేశాల మేరకు గౌడ కులానికి చెందిన మహిళలను ఆలయంలోకి అనుమతించక పోవడంపై సమగ్ర విచారణ జరిపించాలని సూచించారు. అలాగే మిగిలిన జిల్లాల్లో జరిగిన సంఘనలపై కూడా నివేదించాలని తెలిపింది.పోలీసుల నుంచి నివేదికరాకుంటే క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవాలు తెలుసుకుంటామని చెప్పారు.

## టిపిసిసి కార్యవర్గం, డిసిసి అధ్యక్షుల ప్రకటన జరగలేదు

### టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఏలాంటి రాష్ట్ర కార్యవర్గం, డిసిసి అధ్యక్షులను నియమించలేదని సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఆ లిస్ట్ లు నిజంకావు అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చుకున్నారు. టిపిసిసి కార్యవర్గం, డిసిసి అధ్యక్షుల ప్రతిపాదనల పేరుతో సామాజిక మాధ్యమంలో ప్రచారంలో ఉన్న లిస్టులు నిజం కావు.అలాంటి ప్రతిపాదనలు, లిస్టులు ఇంకా టిపిసిసి చేయలేదని ఆయన పేర్కొన్నారు.

# ఎసిబి వలలో ఇద్దరు ఇరిగేషన్ అవినీతి తిమింగలాలు

**20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న డిఎస్పీ**

**లీవ్ సాంక్షన్ చేసి జీతం కొరకు లంచం డిమాండ్**

**ఎసిబిని ఆశ్రయించిన బాధితుడు యజాజ్**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** ఇద్దరు ఎస్సారెస్పీ అధి కారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, బృందం ఇద్దరు అధికా రులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే బాధితుని కథనం మేరకు ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయము, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ 6 కార్యాలయంలో జూనియర్ రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న యాజాజ్ ఉల్లా ఖాన్ 5 ఆగస్టు 2024



నుండి 31 అక్టోబర్ 2024 వరకు 88 రోజుల హెచ్ పి ఎల్ సెలవులు పెట్టాడు. అప్పటినుండి నేటి వరకు మెడికల్ రియంబర్స్మెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ 20 వేలు ఇస్తేనే లీవ్ సాంక్షన్ చేసి జీతం చేస్తానని సీనియర్ అసిస్టెంట్ సురేష్ సూపరింటెండెంట్ శ్రీధర్ బాబు పెండింగ్ లోనే ఉంచారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత బ్రతిమిలాడిన చేయక పోవడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించానని బాధితుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బాధితుడు యాజాజ్ లంచం ఇస్తుండగా ఇద్దరు ఇరిగేషన్ అవినీతి అధికారులను డిఎస్పి వి.వి రమణమూర్తి , అధికారుల టీం 20 వేలు లంచం ఇస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో పంచనామ నిర్వహించి పట్టుబడినాధునిక అధికారులను ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు డి.ఎస్.పి రమణమూర్తి పేర్కొన్నారు.

## వచ్చే నెల 22 నుంచి 29వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్23:** మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన తెలంగాణ ఇంటర్ బోర్డు బుధవారం ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 22నుంచి 29వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో ఈ పరీక్షలు నిర్వహిం చనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ప్రథమ ఇంటర్,మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ద్వితీయ ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం ఇదే టైం టేబుల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే, జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని అన్నారు. జూన్ 9న ప్రథమ ఇంటర్, 10న ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు ఈ నెల 30 తుది గడువు అని పేర్కొన్నారు.

# ఎపి పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నారాయణ చారిత్రాత్మక విజయం

## 599/8000వంటి రికార్డ్ స్థాయి మార్కులతో నారాయణ సెన్సేషనల్ విక్టరీ

**హైదరాబాద్, ఏప్రిల్ 23 ,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షా ఫలితాలు(2025) నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. ఎస్.ఎస్.సి. చరిత్రలోనే అత్యధిక మార్కులతో నారాయణ విద్యార్థిని నారాయణశెట్టి సాయితన్వి (హెచ్.టి.నెం: 250411552) 500 మార్కులతో అల్ టైమ్ రికార్డు నెలకొల్పొంది. అదేవిధంగా 598, 508, 508, 507 ఆపైన మార్పులు 15 మంది 500 ఆపైన మార్కులు 33 మంది, 595 ఆపైన మార్కులు 85 మంది, 500 ఆపైన మార్పులు 552 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రాజపి. సింధూర నారాయణ, పి. శరణి నారాయణ, రమా నారాయణ తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో 100కి 100 మార్పులు సాధించిన విద్యార్థులు 1403, సైన్స్ సబ్జెక్టులో 100 కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు 1136, సోషల్ సబ్జెక్టులో 100కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు 1088, తెలుగు సబ్జెక్టులో 100 కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు 1149 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నారాయణ మొత్తం విద్యార్థుల సగటు మార్కు 511గా ఉందన్నారు. ఏపీలో 511 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ 13096 మంది విద్యార్థులలో 98 ఉత్తీర్ణతా శాతం సాధించిన ఘనత ఒక్క నారాయణకే దక్కించుకుందన్నారు. 88 బ్రాంచీలలో 100 పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమా నారాయణ మాట్లాడుతూ రికార్డ్ స్థాయి మార్యులను సాధించటం, ఏటేటా నారాయణ తన ఫలితాలను తానే అధిగమించటం ఓ అనవాయితీగా మారిందన్నారు. నారాయణ పటిష్ట ప్రణా ళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని, అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారి సిలబస్ లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సిఓ స్పార్క్, ఒలింపియాడ్, మెడిస్పార్క్ ప్రోగ్రామ్‌తో బోధన చేయటంతో ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యాబోధన, విశిష్టమైన ప్రోగ్రామ్ మైక్రోషెడ్యూల్, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు కారణంగానే నారాయణ నిరంతరాయంగా విజయాలు కొనసాగిస్తోండన్నారు. డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో ఎగ్జామ్స్ అన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుంచే ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించేందుకు ఎస్ బెర్న్ ప్లాట్‌ఫామ్ ప్రవేశపెట్టామన్నారు. ఈ ప్లాట్ ఫామ్‌లో ముఖ్యంగా అంశాల వారీగా అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి అంశంపై అవగాహన కోసం ప్రత్యేకంగా రూపొందించిన యానిమేటెడ్ వీడియో మాడ్యూల్స్ ఉంటాయని, సంక్లిష్టమైన అధ్యాయాల్లో అవగాహన కోసం లోతైన విశ్లేషణతో కూడిన మాడ్యూలు అందించనున్నట్లు వివరించారు. డా.పి సింధూర నారాయణ మాట్లాడుతూ స్కూల్ స్థాయిలోనే విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు ఇంటిగ్రేటెడ్ సిలబస్ తో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో అవగాహన స్థాయిని పెంపొందించేందుకు వివిధ ప్రోగ్రామ్లను అందిస్తున్నామన్నారు. పోటీపరీక్షల శిక్షణ కోసం ఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్‌తో శిక్షణ అందిస్తున్నానున్నారు. ఈ ప్రోగ్రామ్స్ ద్వారానే వేసే పునాది కారణంగానే జాతీయస్థాయి కడఈ మెయిన్స్/ నీటి వంటి పోటీపరీక్షల్లో అలండియా టాప్ ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. ఇంతటి అద్భుత విజయాలకు కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ డైరెక్టర్స్ అభినందనలు తెలిపారు.

# దక్షిణాదిన సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడి వ్యూహం

## ఉన్నతాధికారుల త్రైమాసిక సమావేశంలో డిజిపి జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** దేశంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల కట్టడికి దక్షిణాది రాష్ట్రాల పోలీసు విభాగాలు ఉమ్మడి వ్యూహం అమలు చేసేందుకు నిర్ణయించాయి. దీనికి సంబం ధించి బుధవారం తెలంగాణ, ఎపి, కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం అండమాన్ నికోబార్ దీవుల ఉన్నతాధికారులతో డిజిపి జితేందర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సైబర్ సెక్యూరిటీ బ్యూ రో డిజి శిఖా గోయల్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లో సైబర్ నేరాల కట్టడికి, నేరగాళ్ల కదలికలపై సమాచార మార్పిడి, నేరస్తుల పట్టివేతకు ఉమ్మడిగా కలిసి పనిచేయాలని కోరారు. సైబర్ నేరాల వల్ల అన్ని వర్గాల వారు తీవ్రంగా నష్ట పోతున్నందున ఈ విషయంలో అన్ని రాష్ట్రాల పో లీసు విభాగాలు కలిసికట్టుగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించే వీలుందని ఆయర తెలిపారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రకమైన నేరాలకు పాల్పడుతూ అన్ని వర్గాల ను టార్గెట్ చేస్తున్నారని, ఈ విషయంలో నేరగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో అయినా కట్టడి చేయాల్సిందేనని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలలో జ రిగే సైబర్ నేరాలపై నిరంతరం సమాచార మార్పిడి వుండాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారం తీసుకోవాలని ఆయన కోరారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు తెలంగాణలో ఏకంగా ఒక విభాగానే నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ వి భాగం దేశానికే తలమానికంగా వుందని, అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలకు సైబర్ నేరాల నివారణలో కీలక సూచనలు ఇస్తుందని ఆమె తెలిపారు. సైబర్ నేరాల నివారణకు, నేరగాళ్ల పట్టివేతకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల త్రై మాసిక సమావేశం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని ఆమె ఆశించారు. కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణకు ఏర్పాటైన ఐ ఫోర్ విభాగం సిఈఓగా వున్న ఐజి రాజేష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)ని రూపొందిస్తున్నామని తెలిపారు. ఇందుకుగానూ అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలకు అత్యాధునిక పరికరాలతో పాటు నైపుణ్య తను అందించనున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో సైబర్ నేరాల నివారణ, బాధితులకు చేయూతనందించడం, నేరగాళ్లను పట్టుకునేం దకు ఒక సమన్వయ విభాగాన్ని ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు తీర్మానించారు. ఈ సమావేశంలో తమిళనాడు సైబర్ క్రైం అదనపు డి జి సందీప్ మిట్టల్, కేరళ సైబర్ క్రైం అదనపు డిజి హెచ్ వెంకటేష్, ఎపి ఈగల్ విభాగం ఐజి ఆకె రవికృష్ణ, అండమాన్ నికోబార్ దీవుల సైబర్ క్రైం ఎస్పి మనోజ్ మీనా, కర్నాటక సైబర్ క్రైం ఎస్పి అనూప్ శెట్టి, పాండిచ్చేరి సైబర్ క్రైం ఎస్పి చైతన్య, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పి హర్షవర్ధన్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# రంగారెడ్డిలోని మాల్ గ్రామ పంచాయతీకి జాతీయ అవార్డు

## నేడు ప్రధాని మంత్రి మోడీచే అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్23:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ గ్రామ పంచాయతీ ఆత్మనిర్భర్ పంచాయతీ విభాగంలో జాతీయ అవార్డును కైవసం చేసుకోవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించుకుని, సాధికారతకు, స్వయం సమృద్ధికి నిర్వచనంగా మారిందని వెల్లడించారు. బీహార్‌లోని మధుబనీలో గురువారం జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డును జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డిలతో కూడిన అధికారుల బృందం స్వీకరించనుందని మంత్రి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కింద రూ. కోటి ప్రోత్సాహక బహుమతి లభించనుంది. రంగారెడ్డి, నల్గొండ జిల్లాల కూడలిలో ఉన్న మాల్ గ్రామం ఏడాదికి రూ.90 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తోందని మంత్రి ఆ ప్రకటనలో వివరించారు.

# మనస్థాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**భువనగిరి రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బస్వపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా..భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల అఖిలేష్ యాదవ్(16) భువనగిరిలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. మంగళవారం విడుదలైనఫలితాల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి సోదరుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## గుర్తుండి పోయేలా రజతోత్సవ సభ

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా రామగుండం కీలకంగా పనిచేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. జిల్లాలో ని గోదావరిఖని లో గురువారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. టి బి జీ కే ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మీడియాతో మాట్లాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చి పోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్ల లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు. గులాబీ జెండా 25 ఏండ్ల చరిత్రను యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. గ్రూప్1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు జై తెలంగాణ అనలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

# పుష్కర పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్




**కాళేశ్వరం(భూపాలపల్లి బ్యూరో), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్‌గా తీసుకోవద్దని, సీరియస్‌గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పనులను క్యాజువల్‌గా తీసుకోవద్దని సీరియస్‌గా తీసుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, దేవా దాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఇరిగే షన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులతో కలసి విఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు, 100 గదుల సత్రం పనులు పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా చేపట్టిన పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఉగ్రదాడితో ఆందోళనలో తెలంగాణ పర్యాటకులు

## శ్రీనగర్‌లోని హోటల్‌లో 80 మంది

## కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి: కేటీఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్23:** పహల్గాం ఉగ్రదాడితో ఆందోళనలో ఇప్పటికే కశ్మీర్‌లో ఉన్న పర్యాటకులు ఆందోళన చెందుతున్నారు. అక్కడున్న వారిలో తెలంగాణ పర్యాటకులు 80మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం శ్రీనగర్‌లోని ఓ హోటల్‌లో ఉన్నారు. వీరంతా జమ్మూకశ్మీర్ పర్యాటక ప్రాంతాల్లో విహరించేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మంగళవారం శ్రీనగర్ వెళ్లారు. ఉదయం 7 గంటలకు వీరంతా జమ్మూకు బయలుదేరారు. ఉదయం 10.30కు జమ్మూ చేరుకున్న వీరు మధ్యాహ్నం 3 గంటలకు శ్రీనగర్ చేరుకున్నారు. ఉగ్రదాడితో కర్ఫ్యూ విధించడంతో వీరంతా హోటల్‌లోనే ఉండిపోయారు. శ్రీనగర్‌లో చిక్కుకున్న వారిని రప్పించేందుకు చర్యలు చేపట్టాలని, స్వస్థలాలకు రప్పించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా కోరారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

కలెక్టర్, జనగాం గారి ప్రకటన
ఫారం - VII
రూఢీ ప్రకటన
(చూడుము సబ్ రూల్ 1, రూల్-25, సెక్షన్-19(1) చట్టం-30/2013)

జిల్లా కలెక్టర్, జనగాం గెజిట్ నెం. LA/JN/14/2025 తేది: 09.04.2025
జిల్లా కలెక్టర్, జనగాం ఫైల్ నెం.G1/418/2024 తేది: 24.03.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జనగాం ఫైల్ నెం. B/337/2024-1 తేది: 10.03.2025

జనగాం జిల్లా, ఘన్‌పూర్ స్టేషన్ మండలములోని, మీదికొండ గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.15-11 గుంటల భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా వ్యవసాయ భూములకు సాగునీరు అందించుటకుగాను జె.చొక్కారావ్ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద గండిరామారం ట్యాంక్ యొక్క హైలెవెల్ కుడి ప్రధాన కాలువకు డిస్ట్రిబ్యూటరీ 7L కాలువ కి.మీ.0.000 నుండి 3.000 T.E వరకు నిర్మాణం నిమిత్తం తెలంగాణ ప్రభుత్వము, జిల్లా కలెక్టర్, జనగాం వారి ద్వారా భూసేకరణ చట్టం-30/2013 ప్రకారము సేకరించుటకు నిర్ణయించినారు.

కావున పైన తెలిపిన ప్రాజెక్టులోని D-7L/HRMC కాలువ నిర్మాణము కొరకు, జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలములోని, అశ్వరావ్‌పల్లి గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.15-11 గుంటల భూమిని సేకరించుటకు రూఢీ (Declaration) ప్రకటన జారీ చేయనైనది.

అనుబంధం

కెనాల్ పేరు : D-7L/HRMC నుండి కి.మీ 0.000 నుండి 3.000 T.E. వరకు

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం తరి/మెట్ట | భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ-గుం. | పట్టాదారు/అనుభవదారు | వృక్షములు/నిర్మాణములు, ఇంకా ఏవైనా |
|---|---|---|---|---|---|---|
| 1 | 346 | అసైన్డ్ | మెట్ట | 0-13 | తుప్పరి యమున భర్త: స్వామి (0-03¼) | మామిడి |
| | | అసైన్డ్ | మెట్ట | | తుప్పరి రవి తండ్రి: ఎర్ర నరసయ్య (0-03¼) | చెట్లు (06) |
| | | అసైన్డ్ | మెట్ట | | తుప్పరి శ్రీను తండ్రి: ఎర్ర నరసయ్య (0-03¼) | |
| | | అసైన్డ్ | మెట్ట | | తుప్పరి రాజు తండ్రి: ఎర్ర నరసయ్య (0-03¼) | |
| 2 | 333 | పట్టా | మెట్ట | 1-30 | వనం మహేందర్ తండ్రి: బుచ్చయ్య | పైపులైను & ట్రీస్ మామిడి చెట్లు (13) |
| | | పట్టా | మెట్ట | | వనం మధు తండ్రి: బుచ్చయ్య | పామాయిల్‌చెట్లు (38) |
| 3 | 332 | రోడ్ | మెట్ట | 1-26 | రోడ్ (0-02) | |
| | | పట్టా | మెట్ట | | పొన్నం రజిత భర్త: రంజిత్ (0-19) | పామాయిల్‌చెట్లు (27) పైపులైను & ట్రీస్ |
| | | పట్టా | మెట్ట | | గార్లపాటి తిరుమలరెడ్డి తండ్రి:సుదర్శన్‌రెడ్డి (1-05) | పామాయిల్‌చెట్లు (45) పైపులైను & ట్రీస్ |
| 4 | 331 | పట్టా | మెట్ట | 1-12 | గార్లపాటి తిరుమలరెడ్డి తండ్రి: సుదర్శన్‌రెడ్డి (0-11) | |
| | | అసైన్డ్ | మెట్ట | | గుండవరం మేయర్‌బాబు తండ్రి:రమేశ్‌రావు (0-36) | మామిడిచెట్లు(10) కొబ్బరి చెట్లు(06) పైప్‌లైను |
| | | బాట | మెట్ట | | బాట (0-05) | |
| 5 | 224 | అసైన్డ్ | మెట్ట | 1-04 | గోవిందు పద్మ భర్త: వెంకటమల్లు (0-10) | |
| | | అసైన్డ్ | మెట్ట | | జోగు యాదమ్మ భర్త: చంద్రయ్య (0-09) | |
| | | అసైన్డ్ | మెట్ట | | కాసారపు యాదగిరి తండ్రి : (0-06) | |
| | | అసైన్డ్ | మెట్ట | | వీరెల్లి రాములు తండ్రి: యెల్లయ్య (0-19) | |
| 6 | 225 | పట్టా | మెట్ట | 0-39 | వెంకట్ రెడ్డి (0-07) | |
| | | పట్టా | మెట్ట | | చిలువేరు రజిత భర్త : రాజు (0-16) | పైపులైను |
| | | పట్టా | మెట్ట | | జూకంటి విజయలక్ష్మి భర్త: రఘునాథ్ (0-16) | |
| 7 | 228 | బాట | మెట్ట | 0-23 | బాట (0-02) | |
| | | పట్టా | మెట్ట | | చిటిగె రమేశ్ తండ్రి: కేదార్ (0-21) | మామిడి చెట్లు(53) టేకు చెట్లు (06) పైపులైను |
| 8 | 230 | పట్టా | మెట్ట | 1-27 | పొన్నం రాజు తండ్రి: యాదగిరి (0-23) | మామిడిచెట్లు(55) పైపులైను |
| | | పట్టా | మెట్ట | | కాపటి చిన్న వెంకటమ్మ భర్త: చంద్రయ్య (0-16) | |
| | | పట్టా | మెట్ట | | కాపటి రమ భర్త : రాజయ్య (0-06) | టేకు చెట్లు (03) |
| | | పట్టా | మెట్ట | | కాపటి కవిత భర్త: కుమార్ (0-06) | |
| | | పట్టా | మెట్ట | | కాపటి రవి తండ్రి : వెంకటయ్య (0-16) | |
| 9 | 183 | పట్టా | మెట్ట | 0-27 | చింగి శ్రవణ్ తండ్రి: కొండయ్య | పైపులైను |
| 10 | 186 | పట్టా | మెట్ట | 1-00 | చిలువేరు నరేశ్ తండ్రి: బాలరాజు (0-18) | పైపులైను |
| | | పట్టా | మెట్ట | | చిలువేరు రజిత భర్త: రాజు (0-22) | |
| 11 | 188 | పట్టా | మెట్ట | 1-38 | 1. బోడ గణేశ్ 2. బోడ లక్ష్మణ్ 3. బోడ భూపాల్ } 0-38 | |
| | | పట్టా | మెట్ట | | కాసాని జంపులు తండ్రి: బుచ్చయ్య (0-12) | కుంకుడుకాయచెట్లు(1) |
| | | పట్టా | మెట్ట | | కాసాని లింగయ్య తండ్రి: వెంకటయ్య (0-09) | |
| | | పట్టా | మెట్ట | | కాసాని బిక్షపతి తండ్రి: వెంకటయ్య (0-19) | |
| 12 | 164 | పట్టా | మెట్ట | 1-36 | కాసాని మల్లేశం తండ్రి: చంద్రయ్య (0-21) | పైపులైను |
| | | పట్టా | మెట్ట | | కాసాని యాదగిరి తండ్రి: చంద్రయ్య (0-09) | పైపులైను |
| | | పట్టా | మెట్ట | | కాసాని యెల్లేష్ తండ్రి: చంద్రయ్య (0-17) | పైపులైను |
| | | పట్టా | మెట్ట | | సీలారపు శ్రీను తండ్రి: బాలయ్య (0-16) | |
| | | రోడ్ | మెట్ట | | రోడ్డు (0-03) | |
| | | పట్టా | మెట్ట | | కాసాని మధు తండ్రి: కొమురయ్య (0-10) | |
| 13 | 163 | పట్టా | మెట్ట | 0-03 | కాసాని మధు తండ్రి: కొమురయ్య | |
| 14 | 157 | పట్టా | మెట్ట | 0-13 | కాసాని మధు తండ్రి: కొమురయ్య | |
| | | పూర్తి మొత్తం | | 15-11 | | |

భూసేకరణ చట్టం, 30/2013లోని సెక్షన్-15 క్రింద ఇచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా పై గ్రామములో నిర్వాసితులు కావడము లేదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇసుపరాయి, స్లేట్, ఖనిజములు మరియు ఇతరములు ఇట్టి భూములలో లేదా భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడదు.

భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, ఎల్.ఎ.-ఆర్ & ఆర్, యూనిట్-I, ఇరిగేషన్ ప్రాజెక్టులు, జనగాంవారి కార్యాలయములో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/-.ప్రత్యేక ఉప కలెక్టర్, ఎల్.ఎ.-ఆర్ & ఆర్, యూనిట్-I, నీటి పారుదల ప్రాజెక్టులు, జనగాం
సం/- అదనపు కలెక్టర్, జనగాం
సం/-. జిల్లా కలెక్టర్ జనగాం

DIPR RO.NO:47/LA/PP/Advt/Pub/2025-26

# ఆరెంజ్ ఆర్మీపై ముంబయి ఇండియన్స్ విజయం

## పదిపాయింట్లతో అగ్రస్థానానికి పాండ్యాసేన

## ఏడు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ సొంతగడ్డపై మళ్లీ ఓటమి



**హైదరాబాద్,ఏప్రిల్ 23:** ఐపిఎల్ 18వ సీజన్‌లో 41వ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ చెలరేగి ఆడింది. సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్‌మరోసారి ఓటమి మూటగట్టుకుంది. ముంబయి జట్టు వరుసగా నాలుగో విజయంతోప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకువచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను పాండ్యాసేన ఏడు వికెట్లతేడాతో ఓడించింది. కమిన్స్ బృందం తడబడినచోట ముంబయి ఓపెనర్ రోహిత్‌వర్మ 70 పరుగులుచేసి ఖతర్నాక్ బ్యాటింగ్ చేసాడు. 36 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ 40తో నాటౌట్‌గా నిలిచి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జీషన్ బౌలింగ్‌లోమిస్టర్ 360 రెండు బౌండరీలతో ముంబయికి ఐదో విజయం తెచ్చాడు. ఈ మ్యాచ్ గెలుపుతో ముంబయి మూడోస్థానానికి రాగా ఆరెంజ్ ఆర్మీ 9వ స్థానంలోనే ఉండిపోయింది. సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడిచేసిన ముంబయి ఇండియన్స్‌కు శుభారంభం రాలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్ 11ను జయాధ్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కిపంపించాడు. తర్వాత విల్ జాక్స్ 22 పరుగులుచేస్తే అండగా రోహిత్‌శర్మ 70 పరుగులతో ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేసాడు. ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబయి ఆరుఓవర్లలోనే 56 పరుగులుచేసింది. ముంబైని గెలుపుదిశగా నడిపిస్తున్న ఈజోడీని జీషన్ విడదీశాడు. ధాటిగా ఆడుతున్న జాక్స్‌ను పెవిలియన్ పంపించాడు. దాంతో 77 పరుగులవద్ద రెండో వికెట్ పడింది. ఆ తర్వాతసూర్యకుమార్ యాదవ్ 40 పరుగులుచేసాడు. అర్ధశతకం తర్వాతజోరుపెంచిన రోహిత్ విజయానికి 14 పరుగుల దూరంలో ఔట్ అయ్యాడు. జీషన్‌వేసిన 16వ ఓవర్‌లో రెండు ఫోర్లతో తిలక్‌వర్మతో కలిసి సూర్యకుమార్ విజయం తెచ్చిపెట్టాడు. 18వ వసీజన్‌లో అపజయాలకు కేరాఫ్‌గా మారిన సన్‌రైజర్స్ భారీ మూల్యం చెల్లించుకుంది. కీలకపోరులో ముంబయి ఇండియన్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మొదట ముంబై పేసర్ల ధాటికి టాపార్డర్ విఫలం కావడంతో 35 పరుగులకే సగం వికెట్లు పోయిన ఆరెంజ్ ఆర్మీని హెన్రిచ్ క్లాసెన్ 71 పరుగులతో ఆదుకున్నాడు. ఒత్తిడిలోనూ ఖతర్నాక్ అర్ధసెంచరీ బాదిన ఆతడు ఇంపాక్ట్ ప్లేయర్ అభినవ్ మనోహర్ (43)తో కలిసి కీలకభాగస్వామ్యం తెచ్చాడు. క్రీజులో పాతుకున్న ఈ ఇద్దరూ ముంబయి బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఐదో వికెట్‌కు 99 పరుగులు జోడించారు. దాంతో వందలోపే కుప్పకూలేలా కనిపించినసన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 143 పరుగులు స్కోరుమాత్రమే చేయగలిగింది.

# సైనిక బలాబలాలు..పాక్‌పై భారత్‌దే పైచేయి

## యుద్ధం జరిగితే పాక్ చాలా వరకు భూభాగాన్ని కోల్పోవలసి వుంటుందని నిపుణుల నిర్ధారణ

## బలూచిస్తాన్ ప్రజలు తిరుగుబాటు చేస్తే పాక్ మరోసారి ముక్కలవడం ఖాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** కాశ్మీర్‌లోని పెహల్గాంలో బైసరీన్‌లో పర్యాటకులపై పాక్ ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మందిని కాల్చి చంపిన తరువాత పాకిస్తాన్ తన సైన్యాన్ని భారత సరిహద్దుల్లోకి తరలించిందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో పాక్‌కు సరైన జవాబు చెబుతామని భారత్ చెబుతుండగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల సైనిక శక్తి బలాబలాలను పరిశీలిస్తే ఇండియాదే పైచేయిగా కనిపిస్తోంది. అవసరమైతే పాక్‌పై దాడికి సిద్ధంగా వున్నామని రక్షణ బలగాలు చెబుతుండగా తాము కూడా సిద్ధమని పాక్ తెగేసి చెప్పడంతో యుద్ధం అంటూ వస్తే భా రత్‌దే ఆధిపత్యమని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. యుద్ధం జరిగితే ఆర్థికంగా అంతంత మాత్రంగా వున్న పాక్ దివాళా తీయడంతో పాటు పాక్‌కు చెందిన చా లా వరకు భూభాగాన్ని భారత దళాలు ఆక్రయించే వీలుందని అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఈ భూభాగాన్ని పాక్ కోల్పోవలసి వుంటుందని, ఇదే సమయంలో బలో చీస్తాన్ ప్రజలు స్వాతంత్రం కోసం తిరుగుబాటు చేస్తే పాక్ మరోసారి ముక్కలు కావడం ఖాయని నిపుణులు అంటున్నారు.

భారత్, పాక్‌ల మధ్య మరోసారి యుద్ధ వాతావరణం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల రక్షణ బలగాలను నిపుణులు బేరీజు వేశారు. ఇరు దేశాలకు క్షిపణు లు, అణ్వాయుధాలు, అణ్వస్త్రాలను మోసుకెళ్లే వ్యవస్థలు వుండడం గమనార్హం. చైనా అండతో సైనికంగా పుంజుకుంటున్న పాక్ ఇదే సమయంలో ఆ దేశం ఉగ్రవాద స మస్యను చవిచూస్తుండడం విశేషం. భారత్, పాక్ దేశాల సైనిక పాటవంపై స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, గ్లోబల్ ఫైర్ పవర్ అంచనాల ప్రకారం ఏ దే శానికి ఏ మేరకు సామర్థ్యం వుందనేది పరిశీలిస్తే... ఇందులో మొదట అణ్వస్త్ర క్షిపణులను పరిశీలిస్తే భారత్ వద్ద ఇవి 150 నుంచి 170 వుండగా పాక్ వద్ద 140 నుంచి 150 వరకు వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 136 దేశాలను పోలుస్తూ జిఎఫ్‌పి కేటాయించిన ర్యాంకులో సైనిక శక్తి పరంగా భారత్ నాలుగవ స్థానంలో వుండగా పాక్ 17వ స్థానంలో వుంది. భారత జనాభా 140 కోట్లు కాగా పాక్ జనాభా 22 కోట్లు. ఇందులో సాయుధ బలగాలలో చేరే శక్తి సామర్థ్యాలు వున్న యువ త భారత్‌లో 48 కోట్లు వుండగా పాక్‌లో ఏడున్నర కోట్లు మాత్రమే వుంది. ఇక భారత సైన్యం 14.40 లక్షలు వుండగా పాక్ సైన్యం 6.3 లక్షలు మాత్రమే. రిజర్వ్ దళాలు భారత్‌కు 28 లక్షలు వుండగా పాక్‌కు కేవలం రెండు లక్షలు మాత్రమే వుంది. ఇది పాక్‌కు తీవ్రంగా నష్టపరిచే అంశంగా రక్షణ రంగ నిపుణులు తేల్చారు. యు ద్ధం అంటూ వస్తే మొదట పోరాడేది పదాతి దళం అన్న సంగతి తెలిసిందే. భూతలంపై పోరాడే సైనిక సామర్థ్యం వున్న వారిలో భారత్ వద్ద పాక్‌తో పోలిస్తే ఐదు రె ట్లు ఎక్కువగా వుంది. వైమానిక దళం విషయానికి వస్తే భారత్ వద్ద 2185 విమానాలువుండగా పాక్ వద్ద 1281 విమానాలు మాత్రమే వున్నాయి. ఫైటర్ జెట్లు భా రత్ వద్ద 590 వుండగా పాక్ వద్ద 320 వరకు వున్నాయి. దాడులకు పాల్పడే విమానాలు భారత్ వద్ద 804 వుండగా పాక్ వద్ద 410 వున్నాయి. రవాణా విమానా లు భారత్ వద్ద 708 వుండగా పాక్ వద్ద 290 వరకు వున్నాయి. శిక్షణ విమానాల విషయానికి వస్తే భారత్ వద్ద 251 వుండగా పాక్ వద్ద 486 వున్నాయి. హెలికా ప్టర్లు భారత్ వద్ద 720 వుండగా పాక్ వద్ద 328 వున్నాయి. దాడి చేసే హెలికాప్టర్లు భారత్ వద్ద 60 వుండగా పాక్ వద్ద 40 వున్నాయి. విమానాశ్రయాల విషయాని కి వస్తే భారత్‌లో 346 వుండగా పాక్‌లో 151 వున్నాయి. ట్యాంకుల బలగాన్ని పరిశీలిస్తే భారత్ వద్ద 4500 వుండగా పాక్ వద్ద 2182 వున్నాయి. సాయుధ పోరాట వాహనాలు భారత్‌లో 3147 వుండగా పాక్ వద్ద 2200వరకు వున్నాయి. సెల్ఫ్ ప్రొపైల్డ్ ఆర్టిలరీ విభాగాలు భారత్ వద్ద 190వుండగా పాక్ వద్ద 307 వున్నాయి. శతఘ్నులు భారత్ వద్ద 4158 వుండగా పాక్ వద్ద 1240 వున్నాయి. రాకెట్ ప్రొజెక్టర్లు భారత్ వద్ద 266 వుండగా పాక్ వద్ద 144 వున్నాయి. నావికా దళ బలాబలాలను పరిశీలిస్తే భారత్ వద్ద 300పైగా నౌకలు వుండగా పాక్‌వద్ద 190 వరకువున్నాయి. విమానవాహక నౌకలు భారత్ వద్ద రెండు వుండగా పాక్ వద్ద ఇ ది లేదు. జలాంతర్గాములు భారత్ వద్ద 16 వుండగా పాక్ వద్ద ఐదు వున్నాయి. ఫ్రిగెట్లు భారత్ వద్ద 20 వుండగా పాక్ వద్ద పది వున్నాయి. డె స్ట్రాయర్లు భారత్ వద్ద 20 వుండగా పాక్ వద్ద ఒక్కటి కూడా లేదు. పోర్టల్ క్రాఫ్ట్ భారత్ వద్ద 139 వుండగా పాక్ వద్ద ఏమీ లేవు. కొర్వెట్టీలు భారత్ వద్ద 30 వుండగా పాక్ వద్ద ఏమీలేవు. ప్రధాన యుద్ధ నౌకలుభారత్ వద్ద నాలుగు వుండగా ఇటీవల మరో రెండు చేరాయి. పాక్ వద్ద మూడు వున్నాయి. వాణిజ్య నౌకాబలం భారత్‌లో రెండు వేల వరకు వుండగా పాక్‌వద్ద 52 వున్నాయి. నౌకాశ్ర యాలు భారత్‌లో ఏడువుండగా పాక్‌లో రెండు మాత్రమే వున్నాయి. భారత్, పాక్ బలాబలాలను పరిశీలించిన రక్షణ రంగ నిపుణులు భారత్ పైచేయిగా చెబుతున్నారు. సైనిక బలగంతో పాటు ఆర్థికంగా భారత్ పాక్ కన్నా ఎన్నోరెట్లు ముందంజలో వుండడాన్ని వారు ఉదహరి స్తున్నారు. యుద్ధం అంటూ వస్తే ఆర్థికంగా పాక్ పూర్తిగా చితికిపోవడం ఖాయమని, ఇది ఆ దేశాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందనివారంటున్నారు. ఈసారి యుద్ధం జరిగితే గతంలో కాకుండా భారత్ కచ్చితంగా పాక్‌భూ భాగాని న్నచాలా వరకు ఆక్రమించే వీలుంటుందని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ప్రస్తుతం ఉక్రెయిన్‌కు చెందిన క్రిమియా, డాన్ బాస్కో నగరాలు రష్యా వశం అయినట్లు ఆ భూభాగాన్ని పాక్ కోల్పోవాల్సి వస్తుందని, ఇదే సమ యంలో ఆ దేశంలో స్వాతంత్రం కోసం పోరాడుతున్న బలూచీస్తాన్ ప్రజలు కూడా తిరుగుబాటు చేస్తే పాక్‌ము క్కలవడం ఖాయమనిరక్షణరంగ నిపుణులు చెబుతున్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

E-PROCUREMENT SHORT TENDER NOTICE

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 1 | NIT No. 18/PROC/MAU61-OPOM0COMM/16/2025-JDC, Dt. 23.04.2025 | APCRDA-"Request for Proposal (RfP) for Appointment of Agency for Branding, Communications, and Digital Outreach Strategy for Amaravati" |

The bid can be downloaded on AP e-procurement portal from **24.04.2025 to 01.05.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **01.05.2025 up to 15.00 Hrs,** Technical bid opening **01.05.2025 @ 16.00 Hrs**

E-PROCUREMENT TENDER NOTICE

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 2 | NIT No. MAU61-ADMN0SD(VI)/19/2025-HB, Dt. 23.04.2025. | Supply and fixing of split air conditioners of four numbers in APCRDA thullur unit office"- **Estimate Amount: Rs. 3.60 Lakhs.** |

The bid can be downloaded on AP e-procurement portal from **24.04.2025 to 08.05.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **08.05.2025 up to 15.00 Hrs,** Technical bid opening **08.05.2025 @16.00 Hrs.**

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 3 | NIT No. MAU61-ADMN0SD(VI)/16/2025-HB, Dt. 23.04.2025. | "Construction of Horticulture Nursery cum training centre (HNTC) at UD Palem in CRDA Region"- **Estimate Amount: Rs. 96.00 Lakhs.** |

The bid can be downloaded on AP e-procurement portal from **24.04.2025 to 09.05.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **09.05.2025 up to 15.00 Hrs,** Technical bid opening **09.05.2025 @16.00 Hrs.**

For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

# 'అర్జున్ S/O వైజయంతి' సక్సెస్: ప్రేక్షకులకు థాంక్స్

నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.




**అర్జున్ S/O వైజయంతి సక్సెస్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** అందరికీ నమస్కారం. మా చిత్ర బృందం తరపున ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జీవితంలో మంచి సినిమా చేశామనే తృప్తి వుంది. కాప్, మదర్‌గా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్. కాని నేను చేశాను. యాక్షన్ పెర్ఫార్మెన్స్‌ని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన రిజల్ట్ వచ్చింది.

**అఫ్ స్క్రీన్ లో కూడా కళ్యాణ్ రామ్, మీకు మధ్య మదర్ అండ్ సన్ ఎమోషన్ కనిపించింది?** కళ్యాణ్ బాబు చాలా మంచోడు. సినిమాలో మాకు మంచి బాండ్ ఏర్పడింది. ఇది చాలా అరుదుగా జరుగుతుంది. తనకి నాపై చాలా ఆప్యాయత. గత జన్మలో తను నాకు బిడ్డ ఏమో నాకు తెలీదు. ఈ సినిమాకి అన్నీ అద్భుతంగా కుదిరాయి.

**చాలామంది రీఎంట్రీ ఇస్తున్నారు? కానీ మీకోసమే రాసుకుంటున్న క్యారెక్టర్స్ రావడం ఎలా అనిపిస్తుంది?** బిగినింగ్ నుంచి నా ట్రాకే సపరేటు. ప్రతిఘటన, నేటి భారతం, కర్తవ్యం, ఒసేయ్ రాములమ్మ, మొండి మొగుడు పెంకి పెళ్ళాం.. ఇలా ఎన్నో వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఇన్ని రకాల పాత్రలు చేయడం నాకు కుదిరింది. ఇది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను.

**అప్పట్లో గ్లామర్ హీరోయిన్‌గా ఇటు యాక్షన్ హీరోయిన్‌గా.. ఈ రెండిటిని ఎలా బ్యాలెన్స్ చేసేవారు?** ఏమో నాకు తెలియదండి. చిరంజీవి గారు, బాలకృష్ణ, కృష్ణ, శోభన్ బాబు ఇలా హీరోలు అందరితో ఫుల్ గ్లామరస్ రూల్స్ చేశాను. ఇటు చంద్రమోహన్ లాంటి హీరోలతో పని చేశాను. దాదాపు 60 మంది హీరోలతో కలిసి పని చేశాను. చాలా ఎక్స్పరిమెంట్లు చేశాను. నా ప్రతి సినిమాకి వేరియేషన్ ఉంటుంది. ఒకదానికి ఒకటి పోలిక ఉండదు. ఇదంతా అదృష్టంగా భావిస్తున్నాను. దేవుడు నాకు అలా రాసిచ్చాడు.

**ఈ సినిమా క్లైమాక్స్ విన్నప్పుడు ఎలా అనిపించింది?** నేను చాలా షాక్ అయ్యాను. చాలా కొత్తగా ఉందనిపించింది. హీరో అలా చేయడం అనేది ఫస్ట్ టైం వింటున్నాను. అసలు ఫాన్స్ ఆడియన్స్ ఒప్పుకుంటారా అనిపించింది.

**నిర్మాతల గురించి?** చాలా మంచి ప్రొడ్యూసర్స్. ఏనాడు ఇది లేదు అని నేను వినలేదు. ఈ సినిమాకి కావలసిన ప్రతిదీ నిర్మాతలు సమకూర్చారు.

**ఇలాంటి ప్రేమ రావడం ఎలా అనిపిస్తుంది?** ఇది చాలా గొప్ప వరంగా భావిస్తున్నాను. బండ్లు కట్టుకుని వచ్చేవారు. అప్పుడు ప్రింట్స్ ఉండేవి. అక్కడే స్నానాలు చేసి వంట చేసుకుని కూడా తినే వారు. అది ఒక గ్రేట్ ఎక్స్పీరియన్స్.

# 'సారంగపాణి జాతకం' కామన్ మ్యాన్ కథ

వరుస విజయాలతో ప్రియదర్శి మంచి ఊపు మీద ఉన్నారు. ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఆయన సినిమా గురించి చెప్పిన సంగతులివే..

**కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ సారంగపాణి జాతకంతో రాబోతోన్నారు? ఈ చిత్రం ఎలా ఉండబోతోంది?** సారంగపాణి జాతకం కథ లాస్ట్ ఇయర్ విన్నాను. ఈ చిత్రం గత ఏడాది చివర్లో రావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ వెంటనే సారంగపాణి జాతకం అని వస్తుండటం ఆనందంగా ఉంది.

**సారంగపాణి జాతకంలో మాదిరిగా మీరు నిజ జీవితంలో జాతకాలు నమ్ముతారా?** సారంగపాణి జాతకం చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు.

**సారంగపాణి జాతకంలో మీరు ఏం చెప్పబోతోన్నారు?** జాతకాలు నమ్మాలి అని కానీ నమ్మకూడదు అని కానీ మేం చెప్పం. కానీ ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపిస్తాం. ఏ సైడ్ తీసుకుని మాత్రం కథను చెప్పలేదు.

**మీరు ఎక్కువగా ఎమోషనల్ స్టోరీలను ఎంచుకుంటున్నారు. అవే ఎక్కువగా విజయాన్ని సాధిస్తుండటం గురించి చెప్పండి?** కామన్ మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. మల్లేశం అయినా, సారంగపాణి అయినా మన చుట్టు పక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించాను.

**ప్రారంభంలో కామెడీ రోల్స్ చేసిన మీరు ఇప్పుడు ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్‌లు చేస్తుండటం గురించి చెప్పండి?** ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను.

**సారంగపాణి జాతకం చిత్రంలో మీ పాత్ర, యాస ఎలా ఉండబోతోంది?** ఇంత వరకు నేను ఎక్కువగా తెలంగాణ మాండలికంలోనే ఎక్కువగా మాట్లాడాను. కానీ ఈ సారి మాత్రం ఆంధ్ర యాసలో మాట్లాడతాను. ఇంద్రగంటి స్టైల్‌లోనే మాట్లాడేందుకు ప్రయత్నించాను. ఆయన నా కోసం ఇందులో సపరేట్ ట్రాక్, టైమింగ్‌ను సెట్ చేశారు. అది అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా.

**తణికెళ్ల భరణి, నరేష్, అవసరాల శ్రీనివాస్ వంటి వారితో పని చేసిన అనుభవం గురించి చెప్పండి?** తణికెళ్ల భరణి, నరేష్, అవసరాల శ్రీనివాస్ అద్భుతమైన నటులు. వాళ్లంతా లెజెండ్స్. వెన్నెల కిషోర్ అద్భుతమైన ఆర్టిస్ట్. వైవా హర్షకు మంచి టైమింగ్ ఉంది. అందరూ సీనియర్లే అయినా మాతో కలిసి పోయి సరదాగా షూటింగ్ చేశారు.

**సారంగపాణి జాతకం హీరోగా ఏమైనా ఒత్తిడి ఫీల్ అయ్యారా?** ఇంద్ర గంటి ఎక్కువగా కష్టపడ్డారు. ఈ చిత్రానికి నా కంటే ఆయనే ఎక్కువగా కష్టపడ్డారు. సెట్స్ మీదకు వచ్చి ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేసుకుంటూ పోయానంతే. నేను ఎప్పుడూ ఒత్తిడిగా ఫీల్ అవ్వలేదు.




# 'జింఖానా' ప్రిరిలీజ్

మలయాళ బ్లాక్‌బస్టర్ ప్రేమలుతో అలరించిన నస్లెన్ జింఖానాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పటికే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్ అయ్యింది. ఖలీద్ రెహమాన్, జోబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడీ స్పోర్ట్స్ ప్యాక్డ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25న తెలుగు థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం.



జింఖానా టీం అందరికీ కంగ్రాట్స్. ఈ సినిమా మలయాళంలో బ్లాక్ బస్టర్. ఈ సినిమాని సుబ్బారెడ్డి తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ ఖలీద్ రెహమాన్ బాక్సర్. కాబట్టే ఇలాంటి సినిమాని అద్భుతంగా తీయగలిగాడు. ట్రైలర్‌లో షాట్స్ చాలాబావున్నాయి. తన ఫస్ట్ సినిమా చాలా బావుంటుంది. అది నా ఆల్ టైం ఫేవరేట్. ఈ సినిమా కూడా పెద్ద హిట్. నైజాం శశి చేస్తున్నారు కాబట్టి ఇంక తిరుగువుండదు. ఈ సినిమాని పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. నాకు సినిమా కంటెంట్ నచ్చితే భాష, చిన్న, పెద్ద సినిమా అనే తేడా లేకుండాప్రమోట్ చేయడానికి ముందు ఉంటాను అన్నారు.

# 'తుడరుమ్' ట్రైలర్ లాంచ్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ తుడరుమ్. వెటరన్ హీరోయిన్ శోభన మోహన్ లాల్‌కి జోడిగా నటించారు. తరుణ్ మూర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎం. రంజిత్ నిర్మించారు. ఈ సినిమా తెలుగు వెర్షన్ థియేట్రికల్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఎమోషన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రోలర్ కోస్టర్ రైడ్‌గా ట్రైలర్ కట్టిపడేసింది. మోహన్ లాల్ ట్యాక్సీ డ్రైవర్‌గా ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించిన తీరు ఆకట్టుకుంది. ఓ కారు, ఫ్యామిలీ చుట్టూ ఆసక్తికరంగా నడిచిన ట్రైలర్ సినిమాపై కథపై చాలా క్యురియాసిటీని పెంచింది. మోహన్ లాల్ నేచురల్ అండ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ హైలెట్‌గా నిలిచింది. మోహన్ లాల్, శోభన అన్ స్క్రీన్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. దర్శకుడు తరుణ్ మూర్తి కథని చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేశాడు. జేక్స్ బిజోయ్ నేపథ్య సంగీతం ఎక్సయిటింగా వుంది. షాజీ కుమార్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో వుంది. ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో దీపా ఆర్ట్స్ పి శ్రీనివాస్ గౌడ్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. నటీనటులు: మోహన్ లాల్, శోభన, మణియంపిల్ల రాజు, బిను పప్పు, ఇర్షాద్ అలీ, ఫర్హాన్ ఫాజిల్, థామస్ మాథ్యూ, షైజో ఆదిమాలి

దర్శకత్వం: తరుణ్ మూర్తి
నిర్మాత: ఎం. రంజిత్
తెలుగు రిలీజ్: దీపాఆర్ట్స్ పి శ్రీనివాస్ గౌడ్,
స్క్రీన్ ప్లే, డైలాగ్స్: కె.ఆర్.సునీల్, తరుణ్ మూర్తి
సినిమాటోగ్రఫీ: షాజీ కుమార్ ఎడిటర్: షఫీక్ వి.బి, నిషాద్ యూసుఫ్
సంగీతం: జేక్స్ బిజోయ్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అవంతిక రెంజిత్
కథ: కేఆర్ సునీల్
ఆడియోగ్రాఫర్: విష్ణు గోవింద్, ప్రొడక్షన్ డిజైన్: గోకుల్దాస్
పీఆర్వో: వంశీ శేఖర్.

# 'మందాడి' ఫస్ట్ లుక్

మిస్టర్ ఎల్రెడ్ కుమార్ నేతృత్వంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్‌లో 16వ ప్రాజెక్ట్‌గా మందాడి చిత్రం రానుంది. ఈ ఉత్కంఠభరితమైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. తన తొలి చిత్రం సెల్ఫీతో బలమైన ముద్ర వేసిన మతి మారన్ పుగళేంది రచన, దర్శకత్వం వహించిన ఈ మందాడి ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో సూరి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రంతో తెలుగు నటుడు సుహాస్‌ను తమిళ పరిశ్రమకు గర్వంగా పరిచయం చేస్తున్నారు. మహిమా నంబియార్ ఈచిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్, సచ్చనా నమిదాస్ వంటి వారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గ్రాండ్ మీడియా కార్యక్రమంలో మందాడి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్‌తో సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. రామనాథపురం తీరప్రాంతాలలో టెస్ట్ షూట్ పూర్తయింది. ప్రీప్రొడక్షన్ పనులు ఆల్రెడీ మొదలయ్యాయి. ఈ చిత్రం ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుంది. మానవ సంబంధాలను చాటేలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బోట్ రేస్ అంటూ తీర ప్రాంతాల్ని కళ్లకు కట్టినట్టుగా చూపించబోతోన్నారు. మీడియా కార్యక్రమంలో చిత్ర యూనిట్ సెయిల్ బోట్ రేసింగ్‌పై ఒక డాక్యుమెంట్ వీడియోను కూడా ప్రదర్శించింది. ఇది మందాడి ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తుంది. తిరుగులేని నాయకుడిగా చేస్తాయి. రచయిత, దర్శకుడు మతిమారన్ పుగళేంది మాట్లాడుతూ, నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎల్రెడ్ సర్, వెట్రి సర్‌కి థాంక్స్. నటుడిగా సూరి సర్ ఎంచుకుంటున్న పాత్రలు ప్రశంసనీయం. ఈ పాత్రను అతనికోసం రాయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. స్క్రిప్ట్‌లను ఎంచుకోవడంలో సూరి సర్ దూరదృష్టి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. మందాడి ఖచ్చితంగా అతని కెరీర్‌లో ఒక ప్రత్యేక మైలురాయి చిత్రంగా నిలుస్తుంది. ఈ చిత్రంలో అతని నటన మాత్రమే కాకుండా ఆహార్యం, లుక్, మేకోవర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆశ్చర్యపరుస్తాయి.






# నా రియల్‌లైఫ్‌కు దగ్గరగా ఉండే పాత్ర 'సోదరా': ఆరతి గుప్తా

సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటిస్తున్న చిత్రం సోదరా. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా చిత్రానికి మన్ మోహన్ మేనంపల్లి దర్శకుడు. క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆరతి గుప్తా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆరతి గుప్తా విలేకరులతో ముచ్చటించారు ఆ విశేషాలివి.

**మీనేపథ్యం ఏమిటి?** చంఢీగఢ్ పుట్టి పెరిగిన నేను ముంబయ్‌లో స్థిరపడ్డాను. ఇంతకు ముందు బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించాను. కానీ తెలుగులో నా తొలచిత్రం సోదరా. బ్యూటీఫుల్‌గా ఉంది. ఇక్కడ స్థిరపడాలంటే తెలుగు నేర్చుకోవాలి. అప్పుడే నాకు కంఫర్ట్‌గా ఉంటుంది.

**హైదరాబాద్‌లో ఎలా వుంది?** హైదరాబాద్‌లో ఏదో తెలియని ఎనర్జీ ఉంది. కామ్‌గా ఉంది. వెరీ మచ్ హోప్ ఫుల్ ఇక్కడ నేను బిజీ అవుతుందని నమ్మకం ఉంది.

**దర్శకుడు మోహన్ గురించి?** దర్శకుడు మోహన్ ఎంతో కోఆపరేటివ్, ఎంతో సపోర్ట్ చేస్తారు. పర్‌ఫార్మ్ చేయడానికి స్కోప్ వున్ పాత్రను ఇచ్చారు. ఆయన వల్లే బాగా నటించగలిగాను.

**సంపూ ప్రీవియస్ సినిమాలు చూశారా?** సంపూ గురించి విన్నాను. అవుట్ ఆఫ్ ద బాక్స్ యాక్టర్ అని తెలుసు. సంపూకు ఉన్న ఫ్యాన్స్ బేస్ తెలుసు. ఆయన గత చిత్రం మార్టిన్ లూథర్ కింగ్ సినిమా చూశాను.

**ట్రెడిషినల్ పాత్రను చేయడం ఎలా అనిపించింది?** ఇంతకు ముందు ట్రెడిషినల్ పాత్రలు చేశాను. రియల్‌లైఫ్‌లో కూడా నేను సింపుల్ గర్ల్ నా వ్యక్తిత్వం అలానే ఉంటుంది. నా వ్యక్తిత్వానికి దగ్గర ఉండే పాత్రను ఈ సినిమాలో చేశాను. ఎలాంటి జోనర్‌లు అంటే ఇష్టం. అన్ని తరహా పాత్రలు, అన్నీ తరహా సినిమాలు చేయాలని వుంది. అవసరమైతే ఎలాంటి పాత్రనైనా చేస్తాను.

**మీకు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేయాలని ఉందా? లేక గ్లామర్ పాత్రలు చేయాలని ఉందా?** పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేయాలని ఉంది. బాగా యాక్ట్ చేయగలిగితే మనం అందంగా కనిపిస్తాం. ఒకవేళ అందంగా ఉండి యాక్ట్ చేయలేకపోయినా గ్లామర్‌గా కనిపించం.

**ఈ సినిమాలో పార్ట్ కావడానికి మిమ్ములను ఆకట్టుకున్న అంశం ఏమిటి?** కథ నచ్చి ఒప్పుకున్నాను. బ్యూటీ ఆఫ్ దస్క్రిప్ట్. లైట్ హార్టెడ్ ఫ్యామిలీ డ్రామా ఇది. ఈ సినిమా మీ స్నేహితులు, ఫ్రెండ్స్, ఫ్యామిలీ ఎవరితోనైనా చూడొచ్చు. ఈ సినిమాలో నా పాత్ర కూడా బాగా నచ్చింది. అమాయకమైన పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. సింపుల్ విలేజ్ గర్ల్. చదువున్న అమ్మాయి. ఇన్నోసెంట్, అండ్ డిగ్నిఫైడ్. పాత్ర అది.




**సంపూ, సంజోష్‌లతో కలిసి నటించడం మీకెలా వుంది?** ఇద్దరూ ఎంతో స్వీట్ పర్సన్. ఎంతో కో ఆపరేటివ్. ఇద్దరూ సెట్‌లో ఉంటే ఎంతో ఎనర్జీ ఉంటుంది.

**మీరు తెలుగు నేర్చుకుంటున్నానని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు ఎందుకని?** ఈ చిత్రం ట్రైలర్ లాంచ్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ చెప్పిన మాటలను ప్రేరణగా తీసుకుని తెలుగు నేర్చుకుంటున్నాను. తెలుగు ఎంతో పర్‌ఫార్మన్స్ ఓరియెంటెడ్ సినిమాలకే నా మొదటి ప్రాధాన్యత.

**మిమ్ములను ఇన్‌స్పైర్ చేసిన హీరోయిన్ ఎవరు?** అలియాభట్ అంటే నాకు చాలా ఇష్టం. ఆమె జర్నీ, ఆమె చేసిన పాత్రలు నాలో ప్రేరణను నింపాయి. ఆమె సినిమాల సెలక్షన్ కూడా బాగుంటుంది.

**టాలీవుడ్‌లో మీకు ఇష్టమైన హీరో ఎవరు?** అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టం, ఆయన సినిమాలు చాలా ఇష్టం.

**తెలుగు సినిమాలో మీకు నచ్చింది ఏమిటి?** తెలుగు సినిమాలో టైమ్ పంక్చువాలిటి చాలా ఇష్టం. ఇక్కడ ఆర్టిస్టుల ప్రొఫెషనలిజం కూడా చాలా ఇష్టం. ప్రతి ఆర్టిస్టును సమానంగా చూడటం నాకు చాలా నచ్చింది. తెలుగు సినిమా గురించి నేను ఇంకా తెలుసుకోవాల్సి చాలా ఉంది.

# 'ముత్తయ్య' నుంచి సాంగ్ రిలీజ్

కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ ముత్తయ్య. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్‌ఎల్‌పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్, సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో ముత్తయ్య సినిమా ఈటీవీ విన్‌లో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా ముత్తయ్య సినిమా నుంచి సీనిమాల యాక్ట్ జేశి.. పాటను రిలీజ్ చేశారు. ఈ పాట లాంచ్ చేయడం సంతోషంగా ఉందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా తమ కలల్ని సాకారం చేసుకోవాలని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా అన్నారు. ముత్తయ్య సినిమా టీమ్ కు విజయ్ దేవరకొండ తన బెస్ట్ విశెస్ అందించారు. సీనిమాల యాక్ట్ జేశి.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ బ్యూటిఫుల్ ట్యూన్‌తో కంపోజ్ చేశారు. దర్శకుడు భాస్కర్ మౌర్య ముత్తయ్య పాత్రను రిఫ్లెక్ట్ చేస్తూ లిరిక్స్ రాయగా, చిన్నా.కె. ఆకట్టుకునేలా పాడారు. సీనిమాల యాక్ట్ జేశి.. పాట ఎలా ఉందో చూస్తే సీనిమాల యాక్టు జేశి ఎలిగిపోతవా...బుట్టలల్లుకుంట ఊళ్ళె మిలిగిపోతవా..ముత్తయ్య... తిక్క తిక్క ఈడియోలు జేసుకుంటవా.. స్టెప్పులేసి ఎగిరి దుంకి సంపుతుంటవా..ముత్తయ్య.... పేమసైతవా పేళ్ల గోళ్ల గిల్తవా... దేశమంత లొల్లి జేస్తావా... డ్యాన్సు జేస్తవా డయ్యిలాగు జెబుతవా ఓపికంత కూడ వెడ్తావా... ముత్తయ్య.. అంటూ ముత్తయ్య వెండితెర కలను వర్ణిస్తూ సాగుతుందీ పాట. నటీనటులు: కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ, తదితరులు

టెక్నికల్ టీమ్: రచన, దర్శకత్వం భాస్కర్ మౌర్య, నిర్మాతలు: వంశీ కారుమంచి, వృందా ప్రసాద్, బ్యానర్స్: హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్‌ఎల్‌పి
సహ నిర్మాత: దివాకర్ మణి, అసోసియేట్ నిర్మాత: హేమంత్ కుమార్ సిఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్)
సినిమాటోగ్రాఫర్: దివాకర్ మణి
సంగీతం కార్తీక్ రోడ్రిగ్స్
ఎడిటర్: సాయి మురళి
సౌండ్ డిజైన్ మిక్సింగ్: వంశీప్రియ రసినేని
ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వెంకట్ కృష్ణ
ఆర్ట్: బాలు.



# సమన్వయంతో సర్దుకుపోవాలి

భార్యాభర్తల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుంది. ఈ నియమం పెత్తనం చెలాయించే భర్త విషయంలోనూ వర్తిస్తుంది. అయితే ఎదుటివ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదు. తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు.. తన ప్రవర్తన వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పండి. ఇద్దరి మధ్య జరిగే ఈ వాదనల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయండి. అలాగే వారు ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా నేరుగా అడగచ్చు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చనైనా ఇద్దరిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉంటుంది. అకారణంగా ఎదుటి వ్యక్తి మనపై పెత్తనం చెలాయిస్తున్నారంటే ఆత్మ



న్యూనతకు గురవడం సహజం. ఇలాంటప్పుడే ఇతరులతో పోల్చుకోవడం, ఆత్మవిశ్వాసం కోల్పోవడం.. జరుగుతుంటాయి. ఇలాంటి ప్రతికూల భావనలు శారీరకంగా, మానసికంగా కుంగదీయడంతో అనుబంధానికి అవరోధాలుగా మారుతుంటాయి. ఈ ఆఫర్‌పై నమ్మకం, గౌరవం డోల్పోకుండా ఉండేందుకు స్వీయ ప్రేమను పెంచుకోవడం ముఖ్యం, నచ్చిన పనులు చేయడం ఇష్టమైన వ్యాపకాలపై దృష్టి పెట్టడం వల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. ఆధారపడద్దు! ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే, వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలామంది భర్తలు పెత్తనం చెలాయించాలని చూస్తారు. కావాలని పూచిక పుల్లలా తీసిపడేస్తుంటారు. వాళ్ల నిర్ణయాలను, అభిప్రాయాలను ఏమాత్రం గౌరవించరు. భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధ ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలి పోతుంటారు ఇలాంటి చాలామంది భార్యలు. నిజంగా మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. చదువు, ట్యాలెంట్‌కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయండి. ఒకవేళ వాళ్లు అడ్డుపడకుండా.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయండి. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం రెట్టింపవుతాయి. ఇది పరోక్షంగా అనుబంధానికీ మేలు చేస్తుంది.

ఆఖరి ప్రయత్నంగా ఎదుటివారు తమని తక్కువ చేసి చూస్తున్నారంటేనే కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని ఎంత ప్రయత్నించినా వాళ్లు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవలు చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జటిలమవుతుంది. కాబట్టి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్‌కి వెళ్లడం మంచిది. ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం.. దీనివల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. ✱


## చెలి చిట్కా

★ కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.

★ గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

## సేవాఫలం

నానాసాహెబ్ నిమోంకరు కుమారుడు సోమనాథ్ శంకర దేశపాండే సెప్టెంబరు పుతతే 1936న కొన్ని ఆచరణీయ, ఆసక్తికర సంఘటనలను పేర్కొన్నారు. సాయిబాబా శ్యామాని విష్ణు సహస్ర నామ పారాయణం రోజుకొక నామమునైనా సరే చేయమన్నారు. శ్యామా మాతృభాష మరాఠీ. సంస్కృతం రాదు. సాయికి



ఆ విషయం తెలియదా? శ్యామాకు బాబా యందు పూర్తి విశ్వాసం. పారాయణ ప్రారంభించాడు. కొలది రోజులలోనే దానిలో అత్యంత ప్రావీణ్యాన్ని సంపాదించాడు. నార్కేకు కూడా బోధించగల స్థాయికి చేరాడు. నానా సాహెబ్ నిమోంకరుకు భాగవతము మొదలైన గ్రంథాలను పారాయణ చేయాలని కోర్కె ఉండేది. కానీ ఆయనకు సంస్కృతము రాదు. సాయియే ఆ విషయాన్ని ఎత్తారు. 'నువ్వు ఎందుకు పారాయణ చేయరాదు?' అని. నాకు సంస్కృతము రాదు అన్నాడు నిమోంకరు. అయినా ఫరవాలేదు. ప్రారంభించు. ఈ మసీదు మాయి తప్పక సంస్కృతం నేర్పుతుంది. క్రమంగా నీవే నేర్చుకుంటావు అన్నారు సాయి. అది సాయి దీవెన. సాయినాథుని మాటను సరస్వతీదేవి కాదనగలదా? అసలు సాయి, సరస్వతీ దేవి వేరయితే కదా! సాయి మాటలమీద నమ్మకం ఉంచాడు. పారాయణ ప్రారంభించారు. అర్థం కాకపోయినా చదవటం కొనసాగించాడు. అనతికాలంలోనే ప్రావీణ్యత సాధించాడు. భాగవతం, జ్ఞానేశ్వరి, భగవద్గీతలలో నిష్ణాతులైన కాకా సాహెబ్ దీక్షిత్, జోగ్ మొదలైన వారి సందేహాలను నివృత్తి చేసే స్థాయికి చేరాడు. ఒకనాడు సాయి మనమెందుకు ఇతరులకు విశదపరచటం మాత్రమే నిలిపి వేశాడు. పారాయణను ఆపలేదు. సాయి కంటికి రెప్పలాగా చూచుకుంటాడు తన భక్తులను. వారిలో అహం పెరగనివ్వడు. నిమోంకరు సాయి సమాధి చెందే ముందు మూడు సంవత్సరాలు సాయి అఖండ సేవలో ఉన్నాడు. స్నాన, సంధ్యాది నిత్య కర్మలు చేసుకొనుటకు మాత్రమే ఇంటికి వెళ్లేవాడు. సాయి ఆయనను కాకా అని పిలిచేవాడు. సాయి మహా సమాధి తరువాత ఆయన ఎక్కువ కాలం జీవించ లేదు. అవసానకాలంలో చివరి మూడు రోజులు ఆయనకు అంతటా, అందరిలో సాయియే దర్శనమిచ్చాడు. భార్యను సహితం సాయి బాబా అనేవాడు. అలా అఖండ స్మరణ లోనే సాయి సన్నిధిని చేరాడు ఆయన. ఇది సేవా ఫలమే కదా!

**- ఎంపి. సాయినాథ్**

# దండనకంటే కౌన్సిలింగ్ మేలు!

ప్రశ్న :

**నేను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచర్‌గా పనిచేస్తున్నాను. ఇప్పటి పిల్లల్లో కొందరు భయం, భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. హైస్కూలు దశలోనే కొందరు ప్రేమలో పడుతున్నారు. కొందరు గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. కొంతమంది స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వారిని సంస్కరించి దారిలో పెడదామని భావించి దండిస్తే తిరగబడుతున్నారు. దైవంతో సమానమైన తల్లిదండ్రులు, గురువులను లెక్క చేయడంలేదు. ఇటీవల మా పాఠశాలలో ఒక అబ్బాయిని డ్రిల్లు మాస్టర్ బెత్తంతో రెండు దెబ్బలు వేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మాస్టారిని పిలిచి విచారించి ఇక మీదట పిల్లల్ని కొట్టవద్దని చెప్పి పంపేశారు. రెండు రోజుల క్రితం విశాఖ జిల్లా భీమిలి సమీపంలోకి ఒక ప్రైవేట్ కాలేజీలో ఒక అమ్మాయి రెచ్చిపోయింది. కాలేజీలో మొబైల్ ఫోన్ వినియోగించడం తప్పని చెప్పిన మహిళా లెక్చరర్‌పై తిరగబడింది. మాటా మాటా పెరిగి మొబైల్ లాక్కొని ప్రిన్సిపల్ దగ్గరకు వెళుతుండగా విద్యార్థిని వెంటబడి బూతులు తిట్టింది. మొబైల్ ఇవ్వకపోతే చెప్పుతో కొడతానంటూ ఆమెపై దాడి చేసింది. అనంతరం కాలేజీ సిబ్బంది ఆమెపై దాడి చేశారు. ఈ వ్యవహారం అంతా ఒకరు వీడియోతీసి సోషల్‌మీడియాలో వైరల్ చేశారు. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు భయం వేస్తోంది. సమాజం ఏమైపోతోందో అన్న బాధ కలుగుతుంది. రానురాను యువతలో పెరిగిపోతున్న వ్యసనాలు హింసాప్రవృత్తిని అరికట్టడం ఎలాగో అర్థం కావడం లేదు. విద్యార్థుల్లో గుణసంపద, సంస్కారం, విలువలు పెంచాలంటే ఏమి చేయాలో వివరించగలరు.**

**- ఒక సోదరి, కాకినాడ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**జవాబు :** అమ్మా! మీ ఆవేదన అర్థ చేసుకున్నాను. కొందరు విద్యార్థులు విపరీతధోరణి ప్రదర్శించడానికి అనేక కారణాలు ఉంటాయి. విద్యార్థులే కాదు, పిల్లలు, యువత, పెద్దల్లో కూడా ప్రవర్తనాలోపాలు ఉండటం సహజం. రామాయణ, మహాభారతకాలంలో కూడా ఇలాంటి వారు ఉన్నారు. రామ, లక్ష్మణులు కూడ శూర్పణఖతో ఇబ్బంది పడ్డారు. బాల భారతం సినిమాలో చిన్న వయసులో పాండవులు, కౌరవుల మధ్య తలెత్తిన వైరం కళ్లకు కట్టినట్లు చూపాలు. అంటే మానవ సమాజం ఏర్పడినపటి నుండి విలువలతో పాటు ప్రవర్తనాలోపాలు సమాజంలో కనిపిస్తున్నాయి. మన సమాజంలో అయిదు శాతం మంది వివిధ రకాల మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు.




**వ్యధ**

వ్యసనాలు, ప్రవర్తనా లోపాలు, విపరీతధోరణి, హింసాప్రవృత్తిలాంటి పలు లక్షణాలకు కారణం రుగ్మతలుగా గుర్తించాలి. లక్షణాలను బట్టి రుగ్మతలను గుర్తించి కౌన్సిలింగ్, చికిత్స చేస్తుంటారు. విద్యార్థులు, యువతలో హార్మోన్ల ప్రభావం వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతుంటాయి. చెడు స్నేహాలు, ప్రతికూల పరిసరాలు, పెంపకం, మీడియాలాంటి అంశాలు వాటికి ప్రేరణ కలిగించే అవకాశం ఉంది. కాబట్టి తల్లిదండ్రులు, టీచర్లు, అధ్యాపకులు పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితి గమనించి సరిదిద్దే ప్రయత్నం చేయాలి. దారికి రానప్పుడు సైకాలజిస్టును సంప్రదించి కౌన్సిలింగ్ ఇవ్వాలి. తీవ్రంగా ఉంటే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అలా కాకుండా దండనతో దారికి వస్తారని భావించడం సరికాదు. అందుకే విద్యాసంస్థల్లో సైకాలజిస్టులను నియమించాలని చాలా సంవత్సరాల నుంచి కోర్టులు, మేధావులు సూచిస్తున్నారు. ✱

# పిల్లల కోసం సమయం కేటాయించాలి

పొద్దున్న లేచింది మొదలు.. ఎవరి హడావిడిలో వాళ్లుంటాం. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒకరితో మరొకరం మాట్లాడుకునే టైమే ఉండదు ఒక్కోసారి. ఈ హడావిడిలో పిల్లలతో గడిపే సమయం కూడా ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కు మధ్య దూరం పెరిగి పోతుందంటున్నారునిపుణులు. పిల్లల కోసం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. ఉదయం లేవగానే హడావిడిలో పడిపోకుండా పిల్లలు, తల్లిదండ్రులు, ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, ఈ క్రమంలోన పెద్దలు పిల్లలకు ఓ ముద్దూ ఓ హగ్గూ ఇవ్వడం,రాత్రి పడుకునే ముందు గుడ్‌నైట్ చెప్పుకోవడం.. వంటివిరోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలం టున్నారు నిపుణులు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా



వాకింగ్/జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు మీ పిల్లల్నీ మీతో పాటు కలుపుకోండి. తద్వారా వారి శరీరానికీ వ్యాయామం అందుతుంది.

వ ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం..వంటి పనుల్లో మీతో పాటు మీ పిల్లల్నీ భాగం చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపవచ్చు. మీరు వ్యాయా మం చేసేట ప్పుడు ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చు.


వ పేరెంట్స్-పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే పిల్లలతో ఆటలా? అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడంలో తప్పులేదు.

వ పిల్లలకెందుకు ఈ పనులు? అనుకోకుండా గార్డెనింగ్.. మొదలైన వాటిలో పిల్లలనూ భాగం చేయడం వల్ల వారికి మంచి అలవాట్లు అలవడడంతోపాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుంది. ఇలా ఆలోచిస్తే పేరెంట్స్ పిల్లలు కలిసి చేసే పనులు, అనుబంధాన్ని దగ్గర చేసుకునే మార్గాలు బోలెడుంటాయి. మరి పాటిస్తారు కదూ. ✱

---

# పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త ప్రతినిధి:**పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేసో_ందని ఏపీ డిప్యూటీ సిఎం జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు.జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలో తిరిగిన ఉగ్రదాడి తట్టుకోలేక పోతున్నానన్నారు.ఇలాంటి ఘోరాలు దారుణమని పవన్‌కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. 27 మంది పర్యాటకులు మృతి చెందడం, మరో 20 మంది గాయపడటం అత్యంత దారుణమని ఎక్స్ వేదికగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా.ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఎదుర్కోడానికి నిరంతరం కృషి చేస్తోంది. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళనలు కల్గిస్తున్నాయి. ఉగ్రవాద ముప్పును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా దేశ ప్రజలంతా మద్దతుగా నిలుస్తారు అని పవన్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి...తీవ్రంగా కలిచివేస్తోంది : పవన్‌కళ్యాణ్ ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు సంతాప దినాలను పాటించనున్నట్లు తెలిపారు. పహల్గాంలో జరిగిన దాడి దారుణమని దాడి తీవ్రంగా కలిచివేస్తోంది.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా.వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. పా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో ధృఢంగా ఉందా.మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరుగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకముంది. సమిష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం. కలిసికట్టుగా ఉందాం.అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరి లోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

# పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతులకు నివాళిగా జనసేన పార్టీ జెండా అవనతం

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించి 28 మందికి నివాళిగా.. జనసేన పతాకాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అవనతం చేశారు. బుధవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో పతాకాన్ని సగం వరకూ దించారు. ఈ సందర్భంగా శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ గారు మాట్లాడుతూ అమాయకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం. పహల్గాం దాడి ఘటన దేశానికి ఒక చీకటి రోజుగా మిగిలిపోతుంది. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము. ఈ దాడి సమాచారం తెలిసిన వెంటనే గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు చాలా కలత చెందారు. ఎక్స్ వేదికగా తన మనసులోని ఆవేదనను వ్యక్తం చేశారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యక్షుల వారు దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా ఈ రోజు రాష్ట్రంలోని అన్ని జనసేన పార్టీ కార్యాలయాలు, జనసేన నాయకుల ఇళ్లపై ఉన్న పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. సాయంత్రం ఉగ్రదాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని పార్టీ కేంద్ర కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పిస్తాం. శుక్రవారం మానవహారాలు జరుగుతాయి. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా మానవహారంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలే కాకుండా దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు పాల్గొని అమరులైన వారికి సంఘీభావం



**జనసేన కేంద్ర కార్యాలయం వద్ద జెండదా అవనతం**

తెలియజేయాల"ని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగమాధవి,మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు,మండలి రాజేష్,బేతపూడి విజయ్ శేఖర్, జె.రాజారెడ్డి, గంజి చిరంజీవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైల్వే టిటిఇలకు రక్షణ కల్పించాలి

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 23,ప్రభాతవార్త** విధినిర్వహణలో భాగంగా రైళ్లలో టిక్కెట్లు తనిఖీలు చేస్తున్న టిక్కెట్ చెకింగ్ సిబ్బందికి ప్రాణరక్షణ కల్పించాలని టిక్కెట్ చెకింగ్ సిబ్బంది రైల్వే యాజమాన్యానికి కోరారు. మైసూర్ నుంచి వారణాసి వెళ్లే నెంబర్ 22687బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ ఎస్-3 బోగీలో టిక్కెట్‌లు తనిఖీలు చేస్తున్న గోవింద నాయక్ అనే టిటిఇ యాద్గీర్-వాడి స్టేషన్ల మధ్య టిక్కెట్లు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టికెట్ లేని ప్రయాణికులకు, టిటిఇ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈలోపు రైలు వాడి స్టేషన్‌కు చేరుకుంది. అప్పటికే కాపుకాసి ఉన్న సదరు వ్యక్తులు (టిక్కెట్ లేని ప్రయాణికులు) టిటిఇపై దాడికి పాల్పడి తీవ్రంగా కొట్టినట్టు టిక్కెట్ చెకింగ్ సిబ్బంది డిఆర్ఎం సహా సంబంధిత ఉన్నతాధికారులకు వివరించారు. కావున రైల్వే యాజమాన్యం తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని,టిక్కెట్ చెకి ంగ్ సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు. రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్,లక్ష్మీనారాయణ,కె ప్రసాద్,మల్లికార్జున, హీర ప్రసాద్,మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు జీఎం బాషా,మునీర్, షాబుద్దీన్ ఖాన్,రైల్వే ఎస్‌సి,ఎస్‌టి డివిజనల్ సహాయ కార్యదర్శి జిఎస్ కిశోర్ కుమార్ ప్రభుతులు రైల్వే అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

# ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జెఎస్ చంద్రమోళి, మధుసూదన్‌లకు

## సిఎం చంద్రబాబు సంతాపం

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ తెలుగు సంఘం సభ్యులు జెఎస్ చంద్రమోళి, మధుసూదన్‌లకి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో తమ ఆలోచనలు, ప్రార్థనలు వారి కుటుంబాలకు అండగా ఉన్నాయని, ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని వారు పొందాలని తాను ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మచ్చ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉగ్రవాదం, హింస వారు ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ఏదీ సాధించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘీభావంగా నిలుస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రవాదంపై ధృఢమైన, నిర్ణయాత్మక చర్యతో ప్రతిస్పందించడానికి తమ నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అణచివేసేందుకు సమిష్టి కార్యచరణ అవసరమన్నారు. ఈ విషయంలో ఎన్డీఏ తీసుకునే నిర్ణయాలకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈరోజు రాత్రి 10 గంటలకు చంద్రమోళి మృతదేహం విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనుంది. ఈరోజు రాత్రికి విశాఖపట్నంలోనే సీఎం చంద్రబాబు ఉండనున్నారు. చంద్రమోళి మృతదేహం ఈ రాత్రికి విశాఖ చేరుకున్న తర్వాత సీఎం చంద్రబాబు నివాళులు అర్పించనున్నారు. రేపు ఉదయం చంద్రమోళి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపు సాయంత్రం విశాఖపట్నం నుంచి అమరావతికి సీఎం చంద్రబాబు తిరిగి రానున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఏపీ భవన్‌లో ఎమర్జెన్సీ డెస్క్ ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌కు వెళ్ళిన తెలుగు ప్రజల సహాయార్థం దీన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏపీ భవన్‌లో 9818395787 (వి,సురేష్‌బాబు)నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# గడువు ముగిసిన పోస్టల్ ఎటియంలతో ఖాతాదారుల ఇక్కట్లు!

**శ్రీశైలంప్రాజెకు,ఏప్రిల్23,ప్రబాతవార్త** నంద్యాలజిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలమండలం,సుండిపెంట గ్రామంలో గల తపాలశాఖ ఖాతాదారులకు ఇచ్చిన ఏటియంలు గడువు ముగిసి అవి పనిచేయకపోవడంతో ఖాతా దారులు ఇక్కట్లు పడుతున్నారు.తపాలశాఖలో ఖాతాదారులు తమ అకౌంటులో ఉన్న సోమ్మును ఏటియం ద్వారా నగదు తీసుకోవాలంటే అవస లు తప్పడంలేదని కొందరు ఖాతాధారులు తమ అవేదనను వెల్లబుచ్చుతునా ్నరు.

ఈక్రమంలోనే క్రొత _గా ఖాతాదారులు అకౌంటును ప్రారంబించుకున్నప్పటికి వారికి కూడా నెలల తరబడి గడచిన ఏటియంలు ఖాతాధారులకు ఇవ్వడంలేదని తపాలశాఖ అధికారులకు తెలిపిన పలితం సూన్యం అని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి.కేంద్ర సర్కారు అదీనంలో ఉండే తపాలశాఖ పరిస్థితి ఈ విధంగా దాపురించడం ఏమిటి అని ఖాతాధారులు పెదవి విరుస్తున్నారు.స్థానిక తపాలశాఖ అధికారులను ఖాతాధారులు ఏటియంలు గురించి అడిగితే మాపై కార్యలయం నుండి రావాలని నెలల తరబడి సాకులు చెప్తుకాలం వేల్లబుచ్చుతున్నారని వంండివడుతున్నారు.తపాలశాఖలో ఖాతాదారులకు అవసరమైన ఏటియంలను అందబాటులో ఉంచకపోతే ఖాతాదారుల సంఖ్యా కూడా క్రమేనా తగ్గిపోయే అవకాశం లేకపోలేదు.

తపాలశాఖ ఉన్నాతాధికారులు స్పదించి సుండిపెంట తపాళశాఖ ఖాతాదారులకు అవసరమైనన్ని ఏటియంలను అందుబాటులో ఉంచాలని పలువురు ఖాతాదారులు కొరుతున్నారు.

ఇన్‌చార్జ్‌పోసు ్టమాస్టర్ వివరణ:-ఏటియంల కొరతపై వివరణ కోరగా నెలకొని ఉన్న సమస్యను తమపై జిల్లా ఉన్నాతాధికారులకు తెలియపరచి ఏటియంలను ఖాతాదారులకు అందే విధంగా చేయడం జరుగుతుందని అనా ్నరు.

# తెలుగు రాష్ట్రాలలో రైల్వే యాంత్రిక విభాగం అధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో యాంత్రిక(మెకానికల్) విభాగానికి చెందిన పలువురు ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్(ఐఆర్ఎస్ ఎంఇ )క్యాడర్‌లో పనిచేస్తున్న పలువురు అధికారులకు స్థానచలనం కల్పిస్తూ దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్‌హెచ్‌ఎంగా పనిచేస్తున్న రామచంద్ర సాహూను తూర్పు తీర రైల్వే జోన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో జోనల్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ సిఎంఇ/డీజిల్/ఆర్ అండ్‌ఎల్‌గా పనిచేస్తున్న కుందన్ కుమార్‌ను నియమించారు.

అలాగే ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్‌హెచ్‌ఎంగా పనిచేస్తున్న పిఎస్ మణికుమార్‌ను గత కొన్ని మాసాలుగా ఖాళీగా ఉన్న సిఅండ్‌డబ్ల్యు సీని యర్ డిఎంఇగా నియమించారు. జోనల్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ సిఎంఇ/ఫ్రైట్‌గా పని చేస్తున్న జితేంద్రకుమార్‌ను ముత్తు స్వామిని పదోన్నతిపై జోనల్ ప్రధాన కార్యాలయంలో నియమించారు.



# మయామీ ఓపెన్‌లో ఒసాకా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** నాలుగుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ నవోమి ఒసాకా మాడ్రిడ్ ఓపెన్ తొలి రౌండ్‌లో లూసియా బ్రాంజెట్టి చేతిలో 4-6, 6-2, 4-6 తేడాతో ఓటమి పాలైంది. జపాన్ మాజీ ప్రపంచ నంబర్ 1, 55వ ర్యాంక్‌లో ఉన్న ఈ క్రీడాకారిణి, మొదటి సెట్‌ను కోల్పోయిన తర్వాత బలమైన రెండవ సెట్‌తో తిరిగి పోరాడింది, కానీ చివరికి తన దృఢనిశ్చయంతో ఉన్న ఇటాలియన్ ప్రత్యర్థిపై విజయం సాధించలేకపోయింది. కాగా టెన్నిస్ నుంచి 15 నెలల విరామం తర్వాత ఇంకా ఫామ్‌లో కొనసాగుతున్న ఒసాకా, చివరిసారిగా మార్చిలో మయామి ఓపెన్‌లో ఆడింది, మొదటి సెట్‌లోని నాల్గవ గేమ్‌లో రెండు బ్రేక్ పాయింట్లను సాధించింది, కానీ ఆమె దానిని తిరస్కరించింది. ఒసాకా తీవ్రంగా స్పందించే లోపు బ్రోంజెట్టి ఏడో సర్వ్‌ను బ్రేక్ చేసి దానిని అవుట్ చేసింది. 27 ఏళ్ల ఒసాకా తీవ్రంగా స్పందించేలోపు బ్రోంజెట్టి ఏడో సర్వ్‌ను బ్రేక్ చేసి దానిని అవుట్ చేసింది. ఒసాకా వెంటనే విరామం ఇచ్చింది మరియు ఆటలో తన ఐదవ బ్రేక్ పాయింట్ తీసుకున్నప్పుడు 33 వద్ద సర్వ్‌లో తిరిగి కుస్తీ పట్టినప్పటికీ, వెంటనే ఆమె మళ్ళీ బ్రేక్ అయింది. క్రాస్‌కోర్ట్ షాట్‌ను చేరుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఒసాకా జారిపడటంతో బ్రాంజెట్టి విజయం సాధించింది. ఈ ఇటాలియన్ క్రీడాకారిణి రెండవ రౌండ్‌లో అమెరికన్ ప్రపంచ నంబర్ 5 మాడిసన్ కీస్‌తో తలపడుతుంది.

# 'ఏసియన్'లో భారత్ బాక్సర్ల జోరు

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్-15, అండర్-17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లలో భారత బాక్సర్లు తమ బలమైన ప్రస్థానం కొనసాగించారు. జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన 2వ రోజు పోటీల్లో మూడు కమాండింగ్ విజయాలు సాధించారు. ఎస్‌జిఎఫ్ 2024 బంగారు పతక విజేత టికమ్ సింగ్ (52 కిలోలు) యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌కు చెందిన అలీ అల్మేస్మారిపై ఆధిపత్యం చెలాయించాడు. మూడవ రౌండ్‌లో రిఫరీ స్టాప్డ్ కాంటెస్ట్‌తో బౌట్‌ను ముగించాడు. ఇక ఉధమ్ సింగ్ (54 కిలోలు) ఇరాన్‌కు చెందిన మహ్మద్‌పర్సా మోటెవాలియా నస్తనెహ్‌సారిని అవుట్ బాక్సింగ్ చేసి 50 తేడాతో క్లీన్ విజయాన్ని నమోదు చేశాడు. ఇక ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో జరిగిన బాలుర అండర్ -17 63 కిలోల తొలి రౌండ్‌లో భారత యువ బాక్సర్ అమన్ సివాచ్ 41తో కిర్గిస్థాన్‌కు చెందిన అబుబకీర్ దుషీవ్‌పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన అమన్..ప్రత్యర్థి బాక్సర్‌పై పదునైన పంచ్‌లతో చెలరేగాడు.






# పసికూన జింబాబ్వే సంచలన విజయం

## 3 వికెట్ల తేడాతో స్వంత గడ్డపై బంగ్లాదేశ్ చిత్తు

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు వారి సొంతగడ్డపై పసి కూన జింబాబ్వే ఊహించని షాకిచ్చింది. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం బాంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న జింబాబ్వే క్రికెట్ జట్టు తొలి టెస్టులో సంచలన విజయం సాధించింది. సిల్హెట్ వేదికగా బుధవారం జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. దీంతో అరేళ్ల తర్వాత బంగ్లా గడ్డపై జింబాబ్వే విజయం సాధించినట్లయింది. ఈ మ్యాచ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 191 పరుగులు చేయగా, జింబాబ్వే 273 పరుగులు చేసింది. ఇక రెండో ఇన్నింగ్స్ బుధవారం ఓవర్ నైట్‌తో కలిపి బంగ్లాదేశ్ 255 పరుగులు చేసి ఆలౌట్ కాగా, జింబాబ్వే 7 వికెట్లు నష్టానికి 174 పరుగులు చేసింది. దీంతో బంగ్లాదేశ్ రెండు ఇన్నింగ్స్‌లోనూ కలిపి 446 పరుగులు చేయగా, జింబాబ్వే 447 పరుగులు చేసింది. జింబాబ్వే బ్యాటర్లలో బ్రియాన్ బెన్నెట్ (52) టాప్ స్కోరర్‌గా నిలవగా, బెన్ కుర్రాన్ (44) పరుగులతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ 5 వికెట్లు పడగొట్టగా, తైజుల్ ఇస్లాం 2 వికెట్లు సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్, జింబాబ్వే బౌలర్లు రెచ్చిపోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బౌలర్లలో ముజరబానీ, వెల్లింగ్టన్ మసకద్జ తలో 3 వికెట్లు, న్యాయుచి, మదెవెరె చెరో 2 వికెట్లు తీసి బంగ్లాదేశ్ దెబ్బకొట్టారు. అనంతరం జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో 273 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (57), సీన్ విలియమ్స్ (59) అర్థ సెంచరీలతో రాణించగా, వికెట్ కీపర్ న్యాషా మయవో (35), వెస్లీ మెదెవెరె (24), రిచర్డ్ నగరవ (28 నాటౌట్)గా పర్వాలేనిపించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహిది హసన్ మిరాజ్ 5 వికెట్లతో చెలరేగగా, నహిద్ రాణా 3, హసన్ మహమూద్, ఖలీద్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా బాంగ్లా బ్యాటర్లు తీరు ఏ మాత్రం మార లేదు. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ శాంటో (60), జాకిర్ (58), మోమినల్ (47) మినహా మిగిలిన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో జింబాబ్వే ముందు కేవలం 174 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగలిగింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి పర్యాటక జట్టు ఛేదించింది. కాగా బంగ్లాపై జింబాబ్వేకు ఇది రెండో టెస్టు విజయం. ఇక ఇరు జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ ఈ నెల 28 నుండి ఛటోగ్రామ్ వేదికగా జరగనుంది.

# ఆ రెండు టీమ్స్ ఇంటికే..

## ప్లే ఆఫ్ రేసులో ఉన్న జట్లు ఇవే
## మారుతున్న ఐపిఎల్ లెక్కలు



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 టోర్నమెంట్, 18వ సీజను కీలక దశకు చేరుకుంది. తాజాగా ఐపీఎల్ లీగ్‌లో మొదటి దశ ముగిసింది. ప్రతి మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ సీజన్ లో కూడా కేవలం రెండు జట్లు తప్ప, మిగిలిన టీమ్స్‌లో టాప్ 4 కోసం గట్టి పోటీ ఉండేలా కనిపిస్తోంది. రెండవ దశ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. దీంతో ప్లే ఆఫ్ రేసు ఉత్కంఠగా మారింది. కానీ ప్రస్తుతం ఈ రెండు జట్ల పరిస్థితిని బట్టి చూస్తే ప్లే ఆఫ్ కు అర్హత సాధించడం కష్టంగా కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ఈ సీజన్ చాలా కఠినంగా మారింది. ప్లే ఆఫ్స్‌లో చోటు దక్కించుకోవాలంటే ఈ జట్లు మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే 16 పాయింట్లు తప్పనిసరి. ఈ పరిస్థితుల్లో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తమ మిగిలిన అన్ని మ్యాచ్‌లను గెలవవలసి ఉంటుంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ ఏప్రిల్ 25న జరుగుతుంది. కాబట్టి ఈ మ్యాచ్ చెన్నై భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. ఇక ముంబై ఇండియన్స్ వరుసగా 3మ్యాచ్‌ల్లో గెలిచి ప్లేఆఫ్ రేసులో నిలిచింది. అయితే హార్దిక్‌సేన తమ మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లో కనీసం 4 గెలవాలి. ఎందుకంటే ముంబైఖాతాలో ఇప్పుడు 8 పాయింట్లు ఉన్నాయి. కాబట్టి నాలుగు మ్యాచ్‌లు గెలిస్తే ఆ జట్టుకు 16 పాయింట్లు ఉంటాయి. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కూడా ప్లే ఆఫ్ అవకాశం ఉంది. కానీ జట్టు మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిని ఎలాగైనా గెలవాలి. కోల్‌కతా ఖాతాలో ఇప్పుడు 6 పాయింట్లు ఉన్నాయి. ఐదు మ్యాచ్‌లు గెలిస్తే రహానే టీమ్ కు 16 పాయింట్లు వస్తాయి. ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తదుపరి 6 మ్యాచ్‌లు చాలా ముఖ్యమైనవి. ప్రస్తుతం ఆర్‌సిబి ఖాతాలో 10 పాయింట్లు ఉన్నాయి. మిగిలిన 6 మ్యాచ్‌ల్లో 3 గెలిస్తే వారి ఖాతాలో 16 పాయింట్లు ఉంటాయి. గుజరాత్ టైటాన్స్ జట్టు 8 మ్యాచ్‌ల్లో 6 గెలిచింది. ఆ జట్టు ఖాతాలో 12 పాయింట్లు ఉన్నాయి. అలాగే, గుజరాత్ నికర రన్ రేట్ +1.104. కాబట్టి, గుజరాత్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఇంకా 2 మ్యాచ్‌లు మాత్రమే గెలవాలి. కాబట్టి, గుజరాత్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఐపిఎల్ 2025లో ఇప్పటివరకు సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ రెండూ 7 మ్యాచ్‌లు ఆడాయి. మిగతా 8 జట్లు ఒక్కొక్కటి 8 మ్యాచ్‌లు ఆడాయి. పాయింట్ల పట్టికలో గుజరాత్ తర్వాత ఢిల్లీ, ఆర్‌సిబి పంజాబ్ మరియు లక్నో మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. నాలుగు జట్లు చెరో 5 మ్యాచ్‌ల్లో గెలిచాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్, హైదరాబాద్, చెన్నై జట్లు వరుసగా ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ స్థానాల్లో ఉన్నాయి.



# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో.. తెలంగాణ ఖాతాలో రెండో స్వర్ణం

## ఆంధ్రప్రదేశ్‌కు మరో స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఖాతాలో మరో స్వర్ణ పతకం చేరింది. దీంతో తెలంగాణ ఖాతాలో స్వర్ణ పతకాల సంఖ్య రెండుగా ఉంది. కొచ్చిలో జరుగుతున్న అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన అగసార నందిని పసిడి పతకాన్ని సొంతంచేసుకుంది. ఏడు క్రీడాంశాలైన 100 మీటర్ల హార్డిల్స, హై జంప్, షాట్‌పుట్, 200 మీటర్లు, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్లు సమాహారమైన హెప్టాథ్లాన్‌లో నందిని మొత్తం 5813 పాయింట్లు స్కోరు చేస అగ్రస్థానంలో నిలిచింది. హరియాణాకు చెందిన పూజ 5401 పాయింట్లు సంపాదించి రజత పతకాన్ని దక్కించుకోగా, రిలయన్స్‌కు చెందిన మౌమిత మండల్ 5373 పాయింట్లతో కాంస్యం గెలిచింది. మరోవైపు మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యర్రాజి జ్యోతి బంగారు పతకాన్ని దక్కించుకుంది. రిలయెన్స్ జట్టు తరపున బరిలోకి దిగిన జ్యోతి 100 మీటర్ల హార్డిల్స్ ఫైనల్ రేసును 13.23 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. విజేతగా నిలిచే క్రమంలో జ్యోతి ఆసియా ఛాంపియన్‌షిప్ అర్హత ప్రమాణ సమయాన్ని 13.26 సెకన్లతో అధిగమించింది.

# వాణిజ్యం


# సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి, బ్యాంకింగ్ మద్దతు

**ముంబై, ఏప్రిల్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా, మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటి మెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఆరంభం లోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగింది.




# 'ఇంటెల్'లో లేఆఫ్స్

**ముంబై, ఏప్రిల్ 23:** టెక్ పరిశ్రమలో అనిశ్చితులు ఇప్పట్లో కుదటపడేలా కనిపించడం లేదు. టాప్‌కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా టెక్ దిగ్గజం ఇంటెల్ కార్పొరేషన్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. తమ వర్క్‌ఫోర్స్‌లో 20 శాతానికిపైగా తొలగించాలని యోచిస్తోన్న ఇంటెల్ ఈ వారంలోనే లేఆఫ్‌లను ప్రకటించబోతున్నట్లు తెలిసింది. గత మార్చిలో సిఇఒగా బాధ్యతగా స్వీకరించిన లిప్-బు తాన్ నాయకత్వంలో ఇంటెల్ కంపెనీ ఈ వారం 20వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికను ప్రకటించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. 2024లో 19 బిలియన్ డాలర్ల నష్టంతో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇంటెల్, ఈ కోతలతో అధికారిక వ్యవస్థను తగ్గించి, నిర్వహణను




సరళీకరించి, ఇంజినీరింగ్-ఆధారిత సంస్కృతిని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంటెల్ తన పరిస్థితిని మెరుగుపరచుకునేందుకు ఉద్యోగాల కోతలను చేపట్టడం ఇదే మొదటిసారి కాదు. 2024 ఆగస్టులో 15వేల మంది ఉద్యోగులను తొలగించింది. దీంతో కంపెనీ మొత్తం సంఖ్య 1,08,900కు చేరింది. అంతకుముందు సంవత్సరం 2023లో ఇంటెల్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,24,800 ఉండేది. 2025లో 257 టెక్ కంపెనీలు రోజుకు సగటున 450 మంది చొప్పున 50,372 మంది ఉద్యోగులను తొలగించాయని లేఆఫ్స్-ఎఫ్‌వైఐ తెలిపింది. 2024లో 1,115 కంపెనీల్లో 2,38,461 మంది ఉద్యోగులు తొలగింపునకు గురయ్యారు.

# ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లాభాలు పైపైకి

**ముంబై, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ సంస్థ ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (ఎస్‌ఎఫ్‌బి) గతేడాది 2024-25 చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో నికర లాభం 18శాతం పెరిగి రూ.504 కోట్లకు చేరింది. ఇందుకు ఇతర ఆదాయం దోహదపడింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.428 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.3,385 కోట్ల నుంచి రూ.5,031 కోట్లకు జంప్ చేసింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 57శాతం పెరిగి రూ.2,094 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 0.7శాతం మెరుగుపడి 5.8శాతానికి చేరాయి. పూర్తి యేడాదికి బ్యాంకు నికర లాభం 32శాతం పెరిగి రూ.2,106 కోట్లయింది. 2023-24లో రూ.1,591 కోట్లు మాత్రమే ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ.ఒకటి చొప్పున డివిడెండ్ ప్రకటించింది. కాగా స్థూల మొండిబకాయిలు (ఎన్‌పిఎలు) 1.67శాతం నుంచి 2.28 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.55 శాతం నుంచి 0.74 శాతానికి పెరిగాయి. వెరసి ప్రొవిజన్లు, కంటింజెన్సీలు రూ.118 కోట్ల నుంచి రూ.635 కోట్లకు భారీగా పెరిగాయి.

ప్రైవేట్ రంగ కంపెనీ మహీంద్రా లాజిస్టిక్స్ గతేడాది చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో స్టాండెలోన్ నికర లాభం 67శాతం పెరిగి రూ.13 కోట్లకు చేరింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో దాదాపు రూ.8 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.1,183 కోట్ల నుంచి రూ.1,293 కోట్లకు చేరింది. అయితే మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి నికర లాభం 30శాతం క్షీణించి దాదాపు రూ.44 కోట్లకు పరిమితమైంది. 2023-24లో రూ.62 కోట్లు ఆర్జించింది. కాగా టర్నోవర్ 10శాతం వృద్ధితో రూ.5,013 కోట్లకు చేరింది. 2023-24లో రూ.4,530 కోట్ల ఆదాయం అందుకుంది.




# లగ్జరీ బ్యాగులు, వాచీలపై ఒకశాతం టిసిఎస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** లగ్జరీ వస్తువుల విక్రయాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.10 లక్షలు అంతకంటే ఎక్కువ విలువ చేసే బ్యాగులు, చేతి గడియారాల వంటి వాటిపై 1 శాతం టీసీఎస్ (మూలం వద్ద వసూలుచేసే పన్ను) ప్రకటించింది. ఏప్రిల్ 22 నుంచే ఈ టీసీఎస్ అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ మేరకు ఆదాయపు పన్ను విభాగం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. పెయింటింగ్స్, శిల్పాలు, సన్‌గ్లాసెస్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పాదరక్షలు, హోం థియేటర్ సిస్టమ్స్, రేసింగ్ గుర్రాలు, చేతి గడియారాలు, హై ఎండ్ స్పోర్ట్స్‌వేర్, క్రీడా పరికరాలు వంటి వాటిపై ఈ టీసీఎస్ వర్తిస్తుందని ఐటీ శాఖ తమ నోటిఫికేషన్‌లో పేర్కొంది. అధిక విలువకలిగిన వస్తువుల విక్రయాల్లో పారదర్శకతను పెంచేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజా నిర్ణయంతో విక్రయదారులు టీసీఎస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.



అలాగే లగ్జరీ వస్తువులను కొనుగోలు చేసే సమయంలో కస్టమర్లు కేవీసీ, ఇతర డాక్యుమెంట్లను పూర్తిచేయాలి. ఈ నిర్ణయంతో లగ్జరీ వస్తువుల అమ్మకాలపై నియంత్రణ ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఏథర్ ఎనర్జీ ఐపిఒ

**ముంబై, ఏప్రిల్ 23:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.2,981 కోట్ల ఐపీఓకు సంబంధించి ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.304-321గా పేర్కొంది. ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 25న విండో తెరుచుకోనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వస్తున్న తొలి ఐపీఓ ఇదే కావడం గమనార్హం. ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించనుంది. దీంతో పాటు 1.1 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రమోటర్లు, వాటాదారులు తమ వాటాలను ఆ మేర తగ్గించుకోనున్నారు. రూ.11,956 కోట్ల విలువ వద్ద మొత్తం రూ.2,981 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించేందుకు కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మహారాష్ట్రలోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించ బోతోంది. ఐపిఒలో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10 శాతం షేర్లను రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. యాక్సిస్ కేపిటల్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్, నొమురా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మరో విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్, గతేడాది రూ.రూ.6,415 కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించింది. విద్యుత్ వాహన విభాగంలో ఐపీఓకు వస్తున్న రెండో సంస్థగా ఏథర్ ఎనర్జీ నిలవనుంది.




# టాటా కమ్యూనికేషన్స్ లాభాలు జూమ్

**ముంబై, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ సంస్థ టాటా కమ్యూనికేషన్స్ గతేడాది చివరి త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రెట్టింపుపైనా వృద్ధితో రూ.761 కోట్లను అధిగమించింది. సహచర కంపెనీకి చెన్నైలోని భూమిని విక్రయించడం ఇందుకు ప్రధానంగా సహకరించింది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో కేవలం రూ.346 కోట్లు ఆర్జించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 30 కోట్ల డాలర్ల పెట్టుబడులు వెచ్చించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. గతేడాది 27 కోట్ల డాలర్లు కేటాయించినట్లు తెలియచేసింది. కాగా మొత్తం ఆదాయం కూడా 6శాతానికిపైగా పెరిగి రూ.6,059 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 6శాతం పెరిగి రూ.5,723 కోట్లకు చేరాయి. చెన్నైలోని భూమి అమ్మడంతో రూ.577 కోట్ల మేర అదనపు లాభం ఆర్జించినట్లు కంపెనీ పేర్కొంది. అంతేకాకుండా టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్స్ సొల్యూషన్స్‌లో వాటా విక్రయం ద్వారా రూ.311 కోట్లు అందుకున్నట్లు తెలియచేసింది. మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి రూ.23,238 కోట్ల ఆదాయం సాధించింది. మార్చికల్లా రూ.9,377 కోట్ల రుణభారం నమోదైంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.